




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily follows..
హైదరాబాద్ | 04 శుక్రవారం | జులై 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 289
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## భారత్-అమెరికా మధ్య
# ట్రేడ్ డీల్..!

- తుది దశకు చేరిన భారత్-అమెరికా వాణిజ్య చర్చలు
- ఇందులోనే తిరుగుబాటు - ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ఒత్తిడి
- జులై 9 గడువుతో ఒప్పందంపై శాసన పోరాటం
- భారత ఉత్పత్తులకు మినహాయింపు కోరిన భారత్
- వ్యవసాయం, ఆటో, టెక్స్‌టైల్ రంగాలపై ప్రధాన దృష్టి
- పాదరక్షలు, తోలుబట్టలపై సుంకాల్లో తగ్గింపును కోరిన భారత్

2



**వాషింగ్టన్-నవభూమి ప్రతినిధి**
ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ) ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ ఉత్కంఠకు మరో 48 గంటల్లో తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. వాషింగ్టన్‌లో జరుగుతున్న ఉన్నతస్థాయి చర్చలు తుది దశకు చేరుకున్నట్లు తెలిసింది. మరో రెండు రోజుల్లో ఇరు దేశాల మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదరనున్నట్లు తెలుస్తోంది. చర్చలు చివరి దశలో ఉన్నాయని, రానున్న 48 గంటల్లో ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉందని సమాచారం. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస
భారత ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 10 శాతం టారిఫ్ విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ భారత్ సహా పలు దేశాలపై అదనపు సుంకాలను ప్రకటించారు. ఏప్రిల్ 2న మన దేశంపై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అదనపు సుంకాలను జులై 9 వరకూ నిలిపివేస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం గతంలోనే ప్రకటించింది.
అంతలోపు ఆయా దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుంది. లేదంటే, జులై 9 నుంచి అదనపు సుంకాలు వడ్డిస్తారు. అంతలోపే వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరు దేశాలూ భావిస్తున్నాయి. ఈ అదనపు 26 శాతం సుంకం నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని భారత్ కోరుతోంది. వాణిజ్య ఒప్పందంలో ఇరు దేశాలూ వ్యవసాయం,

## ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా
# హైదరాబాద్

- మహేశ్వరం పార్క్‌లో మలబార్ యూనిట్ ప్రారంభించిన సీఎం రేవంత్
- తెలంగాణ రైజింగ్ 2047 ద్వారా శతాబ్ద లక్ష్యాల వైపు దూసుకెళ్తున్న రాష్ట్రం
- పెట్టుబడులకు విశ్వసనీయ కేంద్రంగా అవతరిస్తున్న హైదరాబాద్
- మలబార్ గ్రూప్‌పై సీఎం అభినందనలు
- ఉపాధికి కొత్తదారులు..లక్షల ఉద్యోగాలు

2



**హైదరాబాద్-నవభూమి బ్యూరో**
హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ఇండస్ట్రియల్ పార్క్‌లో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్ ను సీఎం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ పారిశ్రామిక విస్తరణలో మరో మైలురాయిగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పారిశ్రామిక రంగానికి పెట్టుబడులను ప్రోత్సహిస్తూ చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047' అనే విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9న విడుదల చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇది @ 100 దృష్టిలో ఉన్న వ్యూహాత్మక ప్రణాళికగా పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్ తరాల కోసం నిర్మితమవుతున్న గ్లోబల్ వేదిక అని కితాబిచ్చారు. మలబార్ గ్రూప్‌పై అభినందనల వెల్లువ.. తెలంగాణపై నమ్మకంతో భారీ పెట్టుబడులు పెట్టిన మలబార్ గ్రూప్‌కి సీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు. "మహేశ్వరంలో జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ప్రారంభించడమే కాకుండా, స్థానిక అభివృద్ధి, ఉపాధికి ఇది కొత్త దారి చూపుతోందని అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రంలో విశ్వసనీయ పెట్టుబడి వాతావరణానికి నిదర్శనం అని కొనియాడారు. భారత్ ఫ్యూచర్ సిటీ.. మహేశ్వరం

## మోడీకి 24 దేశాల అత్యున్నత పురస్కారాలు



2 మోదీకి ప్రపంచ దేశాల నుంచి గౌరవాల జల్లు

## ముందు మీ ఆవిడను బహిష్కరించండి



5 ట్రంప్‌కు నిరసన సెగ

## ఘోర రోడ్డు ప్రమాదం..

- స్పాట్‌లోనే ఎస్ఐ దుర్మరణం
- లారీ-కారు ఢీ



2

## కొండా వారసురాలిగా
# సుష్మితా ఎంట్రీ

- వరంగల్ కాంగ్రెస్‌లో ప్రకంపనలు!
- పరకాలపై ఆశలు..
- సోషల్ మీడియా బాయోతో రాజకీయ కలకలం కలిగించిన సుష్మిత
- సుష్మిత రాజకీయ అరంగేట్రంపై స్పందించిన కొండా దంపతులు!

2



**వరంగల్ -నవభూమి ప్రతినిధి**
కొండా దంపతుల ఎపిసోడ్‌తో వరంగల్ కాంగ్రెస్ రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి. సురేఖ, మురళి దంపతుల కుమార్తె కొండా సుష్మితా పటేల్ పొలిటి కల్ ఎంట్రీ కూడా చర్చకు దారి తీసింది. గత కొంతకాలంగా రాజకీయా లపై ఆసక్తి చూపుతున్న సుష్మితా ఇటీవల తన సోషల్ మీడియాలో 'పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి' అని పేర్కొనడం చర్చకు దారితీ సింది. ఇది వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రకంపనలు సృష్టిస్తోంది. కొండా దంపతుల రాజక ీయ వారసురాలిగా సుష్మితను రంగంలోకి దిగుతోందని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో కూడా ఆమె పేరు వినిపించింది, పరకాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రచారం కూడా జరిగింది. అయితే చివరి నిమిషంలో ఆ సీటును రేవూరికి కేటాయించడంతో ఆమె వెనక్కి తగ్గింది.వరంగల్ కాంగ్రెస్

## జూబ్లీహిల్స్ బైపోల్ బరిలో టీడీపీ, అభ్యర్థి ఫిక్స్

2 సీన్ ఛేంజ్..!!



**హైదరాబాద్-నవభూమి బ్యూరో**
తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. తెలంగాణలో టీడీపీ తిరిగి బలం పెంచుకోవటం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఏపీలో కొనసాగుతున్న 3 పార్టీల కూటమి తెలంగాణలోనూ విస్తరించాలనే ఆలోచన ఉంది. అయితే, స్థానిక బీజేపీ నేతల నుంచి భిన్నాభి ప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రేటర్ ఎన్నికల వేళ కూటమి జత కట్టే అవకాశం ఉంది. కాగా, త్వరలో జరిగే జూబ్లీహిల్స్ బై పోల్‌లో పోటీ ద్వారా గ్రేటర్ ఎన్నికలు.. భవిష్యత్ రాజకీయాలకు రూట్ క్లియర్

## బనకచర్లపై చంద్రబాబు
# కీలక ప్రకటన

- బనకచర్ల ప్రాజెక్టుపై తన వైఖరిని స్పష్టంగా చెప్పిన సీఎం
- తెలంగాణ ప్రాజెక్టులకు తాను వ్యతిరేకం కాదని క్లారిటీ
- కేంద్రం పిలుపుతో సీఎంల భేటీపై ఆసక్తికర సంకేతాలు
- జగన్‌పై ఆగ్రహావేశంతో కీలక వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు
- కారు కింద పడిన వ్యక్తిని పక్కన పెట్టే రాజకీయాలపై మండిపాటు

2




**అమరావతి-నవభూమి ప్రతినిధి**
ముఖ్యమంత్రి చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు పై మరోసారి స్పష్టత ఇచ్చారు. తన విధానం ఏంటో వివరించారు. ఈ ప్రాజెక్టు వలన ఎవరికీ నష్టం లేదని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానెప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు. భవిష్యత్ లోనూ అడ్డుకోనని తేల్చి చెప్పారు. తాజాగా కేంద్రం బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనల పైన కొర్రీలు విధించింది. ఇద్దరు సీఎంల భేటీ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. కేంద్రం వద్దే తమ వాదనలు వినిపించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధం అయింది. దీంతో, చంద్రబాబు మరోసారి తన వైఖరి పైన ప్రకటన చేసారు. జగన్ పై ఫైర్ ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పంలో పర్యటిస్తున్నారు. మాజీ సీఎం జగన్ లక్ష్యంగా కీలక వ్యాఖ్య లు చేసారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ఆరోపించారు. తప్పుడు పనులు తాత్కాలికమని చెప్పారు. చేసిన పనులే శాశ్వతమని వ్యాఖ్యానించారు. తానెప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు

## రాయచోటిలో ఉగ్రవాదుల అరెస్ట్..



2 అన్నమయ్య జిల్లా ఎస్పీ కీలక వ్యాఖ్యలు

## కొవిడ్ టీకాలు సురక్షితమైనవి: సీరమ్ ఇన్‌స్టిట్యూట్



3 టీకా, గుండె సంబంధిత మరణాల మధ్య ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ


## మేక్ ఇన్ ఇండియాకు బ్రేక్



7 300 ఇంజనీర్లను వెనక్కి పిలిచిన ఫాక్స్‌కాన్..

## తెలంగాణ అంగన్వాడీ హెల్పర్లకు శుభవార్త

- తెలంగాణ అంగన్వాడీ హెల్పర్లకు శుభవార్త
- టీచర్లుగా పదోన్నతికి వయోపరిమితి పెంపు
- 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా 4,322 మందికి ప్రయోజనం
- కీలక ఫైలుపై మంత్రి సీతక్క ఆమోద ముద్ర



**హైదరాబాద్-నవభూమి బ్యూరో**
తెలంగా ణలో అంగన్వాడీ హెల్పర్లకు రాష్ట్ర సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ కోసం గరిష్ట వయోపరిమితిని పెంచింది. అంగన్వాడీ హెల్పర్లకు పదోన్నతి వయస్సును 45 నుంచి 50 ఏళ్లకు పెంచుతూ మహిళా సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంబంధిత దస్త్రంపై గురువారం సంతకం చేశారు. దీనిపై త్వరలోనే ఉత్తర్వులు జారీ కానున్నాయి. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 45 ఏళ్ల నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు గల సుమారు 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లకు అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ పొందే అవకాశం ఏర్పడనుంది. గతంలో 45 ఏళ్లు దాటిన తర్వాత పదోన్నతి కోసం అవకాశాలు లేకపోయినా.. వారికి కూడా మళ్లీ ఇప్పుడు అవకాశం లభించనుంది. అంగన్వాడీ హెల్పర్ల పదోన్నతి కోసం గరిష్ట వయోపరిమితిని పెంచాలని యూనియన్ల నుంచి ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు రావడంతో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సంబంధిత అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ క్రమంలో అర్హతలు ఉన్న 50 ఏళ్ల లోపు అంగన్వాడీ హెల్పర్లకు టీచర్ ప్రమోషన్ ఇవ్వడంలో ఎలాంటి అడ్డంకులు లేవని అధికారులు నివేదిక సమర్పించారు. ఈ క్రమంలవో మంత్రి సీతక్క సంబంధిత ఫైల్ పై సంతకం చేయగా.. త్వరలోనే ఉత్తర్వులు వెలువడనున్నాయి.

## అనిల్ అంబానీ 31వేల కోట్ల
# కుంభకోణం!

- 31,580 కోట్ల భారీ రుణాల మళ్లింపు - తీవ్ర ఆరోపణలు
- అనిల్ అంబానీపై ఆర్బీఐకి నివేదిక - ప్రమోటర్ పాత్రపై దృష్టి
- ఐదేళ్ల రుణ నిషేధం? - భవిష్యత్‌లో గట్టి పరిణామాల సూచన

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
అనిల్ అంబానీ కంపెనీ 31వేల కోట్ల కుంభకోణం వెలుగుచూసింది. నష్టాల్లో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన టెలికాం దిగ్గజం రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) మరో వివాదంలో చిక్కుకుంది. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఆర్‌కామ్‌కు ఇచ్చిన రుణాన్ని 'మోసపూరితం' (ఫ్రాడ్)గా ప్రకటించడంతో ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఆర్‌కామ్ డైరెక్టర్ అనిల్ అంబానీ పేరును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)కి అధికారికంగా నివేదించేందుకు ఎస్‌బీఐ సిద్ధమవుతోంది. ! రుణ మోసం వివరాలు ఏమిటి? ఎస్‌బీఐతో సహా అనేక బ్యాంకులు ఆర్‌కామ్‌కు, దాని అనుబంధ సంస్థలకు కలిపి మొత్తం ?31,580 కోట్లు రుణంగా ఇచ్చాయి. అయితే ఈ నిధులను చట్టవిరుద్ధంగా ఇతర అనుబంధ కంపెనీలకు మళ్లించారని, సంక్లిష్టమైన లావాదేవీలు నిర్వహించారని ఎస్‌బీఐ ఆరోపించింది. బ్యాంక్ ఫ్రాడ్ ఐడెంటిఫికేషన్ కమిటీ ఈ వ్యవహారంపై లోతైన విచారణ జరిపిన అనంతరం, ఈ రుణ ఖాతాను అధికారికంగా మోసపూరితంగా గుర్తించింది. బ్యాంకుల తదుపరి చర్యలు ఎలా ఉండబోతున్నాయి?ఒక రుణ ఖాతాను 'మోసపూరితం'గా గుర్తించిన తర్వాత, ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం ప్రమోటర్లు , పూర్తికాల డైరెక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా, అనిల్ అంబానీకి సంబంధించి కొన్ని ముఖ్యమైన పరిణామాలు చోటుచేసుకునే

## జగన్‌తో
# వంశీ భేటీ

- భార్య పంకజశ్రీతో కలిసి కృతజ్ఞతలు తెలిపిన వంశీ
- వైసీపీ ఆశీర్వాదంతో గన్నవరం నుంచి పోటీ చేసిన వంశీ
- కూటమి ప్రభుత్వంలో టార్గెట్ అయిన వంశీపై వరుస కేసులు
- ఆరోగ్యం క్షీణించడంతో మధ్యలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స
- 140 రోజుల నిర్బంధం తర్వాత అన్ని కేసుల్లో బెయిల్

2



**అమరావతి-నవభూమి ప్రతినిధి**
ఏపీలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నిన్న ఐదు నెలల తర్వాత విజయవాడ జైలు నుంచి విడుదలయ్యారు. వరుస కేసులతో ఉక్కిరిబిక్కిరవుతూ తాజాగా వీటి నుంచి తాత్కాలిక ఊరట పొందిన వంశీ ఇవాళ వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను ఆయన నివాసంలో భేటీ అయ్యారు. భార్య పంకజ శ్రీతో కలిసి వంశీ .. ఇవాళ తాడేపల్లిలోని జగన్ నివాసానికి వచ్చి కలిశారు. ఈ సందర్భంగా జైలు జీవితం, తాజా పరిణామాలపై ఆయనతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో గన్నవరం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న వల్లభనేని వంశీ.. వైఎస్ జగన్ పై నమ్మకంతో వైసీపీకి సన్నిహితంగా వ్యవహరించారు. దీంతో గత ఎన్నికల్లో ఆయన్ను గన్నవరం నుంచి వైసీపీ టికెట్ లభించింది. అయితే కూటమి గాలిలో వంశీ ఓడిపోయారు. అయితే వైసీపీ ప్రభుత్వం అండతో గతంలో చంద్రబాబును, ఆయన కుమారుడు లోకేష్, ఆయన తల్లి భువనేశ్వరిపై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారాన్ని కూటమి ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఈ నేపథ్యంలో

నవ వార్త

## హ్యామ్ రోడ్లు.. త్వరలోనే టెండర్లకు పిలుపు: మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్-నవభూమి:** హ్యామ్ రోడ్లను ఫైనల్ చేశామని.. త్వరలోనే టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈరోజు (గురువారం) ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో హ్యామ్ రోడ్ల ప్యాకేజీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఆగస్టు నెలాఖరు వరకు అగ్రిమెంట్ పూర్తి చేస్తామన్నారు. సెప్టెంబర్‌లో పనులు మొదలు పెడతామని వెల్లడించారు. హ్యామ్ రోడ్లతో రాష్ట్ర రూపు రేఖలే మారిపోతాయని తెలిపారు. ఎనిమిది రాష్ట్రాల్లో హ్యామ్ మోడల్లో రోడ్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం 42 బ్రిడ్జిలను అప్రూవల్ లేక వదిలేసిందన్నారు. ఆర్ అండ్ బీలో ఎలాంటి వివాదాలు లేకుండా పోస్టింగ్స్, ప్రమోషన్స్ ఇచ్చామని.. గత ప్రభుత్వం కనీసం ఏఈలను కూడా రిక్రూట్ చేయలేదని విమర్శించారు. రోడ్లు వేసేది ప్రజల కోసమని.. తమకు పేరు కోసం కాదన్నారు. మూడున్నరేళ్లలో ఆర్‌అండ్‌బీ ద్వారా 12 వేల కిలోమీటర్ల రోడ్లు పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాల మృతుల సంఖ్య తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ ఉందన్నారు. కేంద్ర మంత్రి గడ్కరీ ఆన్ గోయింగ్ పనులకు రూ. 300 కోట్లు విడుదల చేశారన్నారు. ఈ నెలలో గడ్కరీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుస్తామని.. ఆర్ఆర్ఆర్‌కు అనుమతులు తెచ్చుకుంటామన్నారు. ఆర్ఆర్ఆర్ మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కేసీఆర్ ఆర్ అండ్ బీని వదిలేశారని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## మోడీకి 24 దేశాల అత్యున్నత పురస్కారాలు



**న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి:** భారత ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ దేశాల నుంచి గౌరవాల జల్లు కురుస్తోంది. ఇటీవల ఘనా దేశం ఆయనకు తన అత్యున్నత పౌర పురస్కారాన్ని అందించింది. ఇది మోదీకి విదేశాల నుంచి లభించిన 24వ అత్యున్నత గౌరవం కావడం విశేషం. భారత ప్రధానిగా సేవలు అందిస్తున్న ఒక నేతకు ఇది ఒక అరుదైన గుర్తింపుగా నిలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు విదేశాంగ రాజకీయాల్లో భారత ప్రభావాన్ని పెంచడంలోనూ, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలోనూ ప్రధాని మోదీ పాత్ర కీలకమైంది. అనేక దేశాలు ఆయనకు గౌరవాన్ని ఇస్తున్నాయంటే, ఈ దేశాలు మోదీ నాయకత్వంలోని భారతదేశాన్ని ఒక శక్తిమంతమైన, బాధ్యతాయుత దేశంగా చూస్తున్నాయని స్పష్టమవుతోంది. %యాశ్రీంశీ =ఋం% - వల్లభనేని వంశీ సైలెంటా..? వైలెంటా..? వాట్ నెక్ట్స్! - గౌరవం ఇచ్చిన 24 దేశాలు ప్రధాని మోదీకి గౌరవం తెలిపిన దేశాల జాబితాలో ప్రముఖ దేశాలు ఉన్నాయి. వాటిలో కొన్ని: అమెరికా (%ఖూూ%),యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూజు%),సౌదీ అరేబియా, కువైట్,రష్యా,ఫ్రాన్స్,ఈజిప్ట్,పాలస్తీనా,అఫ్గానిస్థాన్, మాల్దీవ్స్ ,భూటాన్ ,ఫిజీ, నైజీరియా,మారిషస్,శ్రీలంక, గయానా, డొమెనికా, బార్బడోస్, సైప్రస్, గ్రీస్, రిపబ్లిక్ ఆఫ్ పాలవ్, పపువా న్యూగినియా, బహ్రెయిన్, ఘనా ఈ దేశాలు తమ అత్యున్నత పౌర పురస్కారాలను ప్రధాని మోదీకి అందజేయడం వల్ల, భారతదేశానికి ప్రపంచంలో గల ప్రాధాన్యం ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. - రష్యాకు మద్దతుగా కిమ్ సంచలన నిర్ణయం... తెరపైకి షాకింగ్ విషయం! నాయకత్వాన్ని మెచ్చుకుంటున్న ప్రపంచం ప్రపంచ దేశాలు ప్రధాని మోదీని మెచ్చుకోవడానికి ప్రధాన కారణాలు.. అతని నాయకత్వ లక్షణాలు, అభివృద్ధిపై దృష్టి, అంతర్జాతీయ సంబంధాల్లో నిబద్ధత. ముఖ్యంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించిన అంశం వసుధైక కుటుంబం వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే ధ్యేయాన్ని ఆయన నిశ్శబ్దంగా కార్యరూపంలో దించడమే. ప్రపంచ దేశాల నుంచి ఇలా వరుసగా గౌరవాలు అందుకోవడం భారతదేశ ప్రజలకే గర్వకారణం. ఇది వ్యక్తిగతంగా మోదీకి కాదు, భారతదేశ విశ్వసనీయతకు, సామర్థ్యానికి లభించిన గుర్తింపు. భవిష్యత్తులో మరిన్ని దేశాల నుంచి ప్రధాని మోదీకి ఇటువంటి గౌరవాలు అందే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

## ఇంట్లో పేలిన రిఫ్రిజిరేటర్.. సనత్‌నగర్‌లో తప్పిన పెను ప్రమాదం



**హైదరాబాద్-నవభూమి:** సనత్‌నగర్‌లోని రాజరాజేశ్వరి నగర్‌లో పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో ఎవరూ లేనిస మయంలో రిఫ్రిజిరేటర్ పేలిపోయింది. గురువారం ఉదయం రాజరాజేశ్వరి నగర్‌కు చెందిన సత్యనారాయణ నివాసంలో భారీ శబ్దంతో ఫ్రిజ్ పేలింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి సామాను పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న హైడ్రా, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. స్పాట్‌లోనే ఎస్ఐ దుర్మరణం

**సంగారెడ్డి -నవభూమి:** సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకోగా.. ఈ ఘటనలో ఒక ఎస్ఐ ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాజేశ్వర్ గౌడ్ చేరియాల్ వద్ద జరిగిన కారు-లారీ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.

సంగారెడ్డి జిల్లా చేరియాల్‌గుట్ట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ ఎస్ఐ రాజేశ్వర్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందారు. బుధవారం రాత్రి అతివేగంగా లారీ ఎస్ఐ ప్రయాణిస్తున్న కారును ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఘటన వివరాల్లోకి వెళితే.. ఎస్ఐ రాజేశ్వర్ గౌడ్ ఫిల్మ్ నగర్ పీఎస్‌లో పని చేస్తున్నారు. ఆయన బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు విధులు నిర్వహించి తిరిగి స్వగ్రామం వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాజేశ్వర్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ దుర్ఘటనతో పోలీస్ శాఖలో విషాదఛాయలు అలుముకున్నాయి. అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. 1990 బ్యాచ్ పోలీస్ అధికారి అయిన రాజేశ్వర్ గౌడ్.. వారం రోజుల క్రితమే ఫిల్మ్ నగర్ పీఎస్‌లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. కొత్త పోస్టింగ్‌లో చేరిన కొద్ది రోజులకే ఆయన యాక్సిడెంట్‌లో మరణించడం తోటి సిబ్బందిని తీవ్రంగా కలచివేసింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇక ఇటీవల హైదరాబాద్ బాలానగర్ ఫ్లైఓవర్ వద్ద తెల్లవారుజామున రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనల్లో ఒక వ్యక్తి మృతి చెందగా, ఒక ఎస్ఐ తీవ్రంగా గాయపడ్డారు. జులై 1న తెల్లవారుజామున 3:10 గంటల ప్రాంతంలో బాలానగర్ ఫ్లైఓవర్‌పై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని ఒక పాదచారుడిని వేగంగా వస్తున్న ఒక కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాద స్థలంలో పంచనామా నిర్వహిస్తున్న సమయంలో ప్రొబేషనరీ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) ఎస్ వెంకటేశంను అదే మార్గంలో వేగంగా వచ్చిన ఒక డీసీఎం వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎస్సై వెంకటేశంకు తీవ్ర గాయాలయ్యాయి, ఆయన రెండు కాళ్లు విరగ్గా.. వెంటనే తోటి సిబ్బంది ఆయన్ను సమీపంలోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎస్సై వెంకటేశంకు జూన్ 30తో ఆరు నెలల ప్రొబేషనరీ కాలం ముగిసింది, జూలై నెలలో పోస్టింగ్ రానున్న నేపథ్యంలో ఈ ప్రమాదం జరగడం విషాదాన్ని నింపింది.

## లులు మాల్‌లో భారీ డిస్కౌంట్ సేల్స్.. ఈ వస్తువులపై 50 శాతం ఆఫర్..



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో ఉన్న లులు మాల్ జూలై 3 నుంచి 6 వరకు ప్రత్యేక షాపింగ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తోంది. అంటే నేటి నుంచి ఆఫర్ సేల్ ప్రారంభం అయింది. ఈ సందర్భంగా హైపర్ మార్కెట్, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో 50 శాతం వరకు డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. ఫ్యాషన్ దుస్తులు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, గృహోపకర ణాలపై భారీ తగ్గింపులు ఉన్నాయి. షాపింగ్ ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాల్ నిర్వాహకులు కోరుతున్నారు. హైదరాబాద్ నగరవాసులకు మరో గొప్ప షాపింగ్ ఫెస్టివల్ అందుబాటులోకి వచ్చింది. కేపీహెచ్‌బీ కాలనీలోని ప్రఖ్యాత లులు మాల్ ఈ నెల జూలై 3వ తేదీ అంటే నేటి నుంచి 6వ తేదీ వరకు ఆకర్షణీయమైన ఆఫర్లతో వినియోగదారులను ఆకట్టుకునేందుకు సిద్ధమైంది. వివిధ వస్తువులపై ఏకంగా 50 శాతం వరకు డిస్కౌంట్లు అందిస్తున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు. డిస్కౌంట్ల వివరాలు.. ఈ ప్రత్యేక డిస్కౌంట్లు ముఖ్యంగా హైపర్ మార్కెట్, ఫ్యాషన్ స్టోర్, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో ప్రధాన ఆకర్షణీయంగా నిలవనున్నాయి. ఫ్యాషన్ విభాగంలో.. ట్రెండీ దుస్తులు, ఫుట్ వేర్, స్పోర్ట్స్ వేర్, బ్యాగులు, యాక్సెసరీస్‌లపై భారీ తగ్గింపులు ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ విభాగంలో.. టీవీలు, మొబైల్స్, ల్యాప్‌టాప్స్, కిచెన్ అప్లయన్సెస్, స్పీకర్లు వంటి పలు గాడ్జెట్లపై ప్రత్యేక డీల్స్ అందుబాటులో ఉంటాయి. వీటితో పాటు, గృహోపయోగ వస్తువులు, రోజువారీ అవసరాల సామాన్లు, ఫుడ్ ఐటమ్స్‌పై కూడా ప్రత్యేక తగ్గింపులు అందిస్తున్నారు. ఈ ఆఫర్ల నేపథ్యంలో, లులు మాల్‌కి వచ్చే సందర్శకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో ఈ డిస్కౌంట్ వార్తలు వైరల్ అవుతున్నాయి. యువత, గృహిణులు, షాపింగ్ ప్రియులు ఈ తగ్గింపులను సద్వినియోగం చేసుకోవడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఈ భారీ డిస్కౌంట్లు కేవలం జూలై 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. కాబట్టి షాపింగ్ చేయాలనుకునే వారు ఆలస్యం చేయకుండా, ముందుగానే మాల్‌ను సందర్శించడం మంచిది. దాదాపు 50 శాతం వరకు డిస్కౌంట్ సేల్ నడుస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. లూలూ మాల్‌లో ఫుడ్ కోర్ట్, కిడ్స్‌ప్లే జోన్, సినిమా థియేటర్ వంటి ఎంటర్‌టైన్‌మెంట్ సౌకర్యాలు కూడా ఉన్నాయి. కాబట్టి.. కుటుంబంతో కలిసి షాపింగ్, వినోదం, భోజనం వంటి అన్ని కార్యకలాపాలను ఒకే చోట పూర్తి చేసుకునే చక్కని అవకాశం ఇది. మాల్ రోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటుంది. కేపీహెచ్‌బీ లులు మాల్ తీసుకొచ్చిన ఈ ఆఫర్ మీ పర్సుపై భారం తగ్గించడమే కాకుండా, మంచి బ్రాండ్లను అతి తక్కువ ధరకు పొందే అద్భుత అవకాశాన్ని కలిగిస్తోంది. ఈ ప్రత్యేక ఆఫర్లను వదులుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు చెబుతున్నారు. ఇప్పటికే తన సోషల్ మీడియాలో ఖాతాల్లో ఈ ఆఫర్స్‌కు సంబంధించి వివరాలను నిర్వాహకులు పోస్టులు చేశారు.

## ప్రేమ పేరుతో క్లాస్‌మేట్ వేధింపులు.. కఠిన నిర్ణయం తీసుకున్న వివాహిత




**మహబూబాబాద్-నవభూమి:** ఒకవైపు కట్టుకున్న భర్త అనుమానం, మరోవైపు ప్రేమిస్తున్నానంటూ యువకుడి వేధింపులు. ఓ వివాహిత జీవితాన్ని ఛిద్రం చేశాయి. ఇద్దరి మధ్య నలిగిపోయి.. మనోవేదనకు గురై కఠిన నిర్ణయం తీసుకుంది. వారి టార్చర్ తట్టుకోలేకఆత్మహత్య చేసుకుంది. ఈ హృదయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూరులో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలుకు చెందిన శైలజకు ఎనిమిదేళ్ల క్రితం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూరుకు చెందిన ఏదుల సతీశ్‌కుమార్‌తో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్నాళ్ల కిందట, శైలజతోపాటు చదువుకున్న ఆర్మీ ఉద్యోగి కె.శ్రీరామ్ పిండిప్రోలులో ఆమెకు తారసపడ్డాడు. అప్పటి నుంచి శ్రీరామ్ ఆమెను ప్రేమిస్తున్నాను అంటూ వేధించడం మొదలుపెట్టాడు. పిల్లలను వదిలి తన వద్దకు రావాలని ఒత్తిడి చేశాడు. ఈ విషయంపై గతంలో పిండిప్రోలులో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి శ్రీరామ్‌ను హెచ్చరించారు. అయినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. శ్రీరామ్ వేధింపుల కారణంగా భర్త సతీశ్‌కుమార్ శైలజపై అనుమానం పెంచుకున్నాడు. శారీరకంగా, మానసికంగా ఆమెను వేధించడం మొదలు పెట్టాడు. రెండువైపుల నుంచి ఎదురైన ఈ వేధింపులతో శైలజ తీవ్ర మనోవేదనకు గురైంది. జూన్ 26న (బుధవారం) ఆమె ఎలుకల మందు తిని తీవ్ర అస్వస్థతకు గురైంది. తొలుత ఆమెను హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో మహబూబాబాద్‌లోని మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి (జూలై 1) ఆమె మరణించింది. తన కుమార్తె మరణానికి ఆమె భర్త ఏదుల సతీశ్‌కుమార్, పిండిప్రోలుకు చెందిన శ్రీరామ్ కారణమంటూ శైలజ తల్లి బుధవారం గార్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రియాజ్‌పాషా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనతో శైలజ జీవితం అర్థాంతరంగా ముగియగా.. ఇద్దరు పిల్లలు తల్లిలేనివారయ్యారు. కాగా, శైలజ మృతితో ఆమె తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ కుమార్తె చావుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాలో నకిలీ మందుల దందా



**సిద్దిపేట-నవభూమి:** ఉమ్మడి మెదక్ జిల్లాలో నకిలీ మందుల( దందా జోరుగా కొనసాగుతున్నది. ఆయా మందుల దుకాణాల్లో దొరుకుతున్న మందులలో ఏవి నకిలీవో..ఏవి అసలివో తెలియని పరిస్థితి నెలకొంది. మెడికల్ షాపు యజమానులు నకిలీ మందులు అమ్మి అందినకాడికి ప్రజల నుండి దోచుకుంటున్నారు. అధికారుల అండదండలతో ఇష్టారీతిగా వ్యవహ రిస్తున్నారు. అసలు జిల్లాలో డ్రగ్స్ అధికారులు ఉన్నారా ? లేరా? ఉంటే వారి కార్యాలయాలు ఎక్కడ ఉన్నవో తెలియని పరిస్థితి జిల్లాలో ఉంది. వారికి నెల నెల మాముళ్లు అందితే చాలు. ఇక ఆమెడికల్ షాపుల వైపు సైతం కన్నెత్తి చూడరు. చాలా వరకు మందుల షాపుల్లో సర్టిఫికెట్ ఒకరిది నిర్వాహణ మరోకరిది.. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుంది. అనుమతులు లేకుండా ఇష్టారీతిగా మందుల దుకాణాలు వెలుస్తున్నాయి. ఐనప్పటికి ఏమాత్రం చర్యలు ఉండవు. వర్షాకాలం ప్రారంభమైంది. ఓ వైపు జిల్లాలో వైరల్ జ్వరాలు వస్తున్నాయి. దీనిని ఆసరాగా చేసుకున్న కొంత మంది ఆర్ఎంపీలు, ఇతర ప్రైవేట్ హాస్పిటల్స్ యజమానులు కుమ్మక్కై వారి కనుసన్నల్లోనే మెడికల్ షాపులు పెట్టి నకిలీ మందులను తీసుకవచ్చి అమ్ముతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జ్వరం, దగ్గు, నొప్పులు, బీపీ, షుగర్ తదితర వాటికి వివిధ మెడికల్ షాపుల్లో నకిలీ మందులు రాజ్య మేలుతున్నాయి. నిత్య జీవితంలో విరివిరగా వాడుతున్న మందులను టార్గెట్ చేసుకొని ఆ మందులనే నకిలీవి తెచ్చి అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ మందుల్లో నకిలివి, అసలివో గుర్తుపట్టరాకుండా ఉంటున్నాయి. వీటికి తోడు కాలం చెల్లిన మందులను సైతం నిరక్ష్యరాస్యులకు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా జిల్లాలోనే ఈ పరిస్థితులు ఇలా ఉంటే మిగితా ప్రాంతాల్లో ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనుముతులు లేకుండా ఇబ్బడి ముబ్బడిగా మందుల షాపులు వెలుస్తున్నా అడిగే వారే లేరు. ఉమ్మడి జిల్లాలో సరాసరిగా సిద్దిపేట జిల్లాలో 750, మెదక్ జిల్లాలో 550, సంగారెడ్డి జిల్లాలో1300 వరకు మెడికల్ షాపులు ఉన్నట్లు సమాచారం. ఇవి కాకుండా ఇతర చిన్న చిన్న షాపులు కుడా ఉన్నాయి. ఇతర ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో నకిలీ మందులు వస్తున్నాయి. అరికట్టాల్సిన అధికారులు పూర్తిగా చేతులేత్తేశారు. మాకేంది లే%శొ%మాకు నెల నెల మామూళ్లు వస్తే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఒక వైద్యారోగ్య శాఖనే కాదు ప్రధానమైన అన్ని శాఖల తీరే ఇలానే ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాలన పూర్తిగా గాడి తప్పి పోయింది. అధికారులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. శాఖా పరమైన పనులు పక్కన పెట్టి పూర్తిగా సొంత పనులు, వ్యాపారాలపై దృష్టి సారించారు. అయా మెడికల్ షాపులపై నియంత్రణ కరువైంది. అడిగే వారు లేక పోడంతో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం సరిగా అందడం లేదు. దీంతో ప్రైవేట్ దవాఖానలోకి ప్రజలు వెళ్లుతున్నారు. అక్కడికి వెళ్లితే అక్కడ ఇష్టం వచ్చిన రితీలో ఫీజులు గుంజుతున్నారు. అందినకాడికి మందులలో వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో అంతంతనే వైద్యం అందుతుంది. క్షేత్ర స్థాయిలోపర్యవేక్షణ కరువైంది. మందుల కొరత, వైద్యులు సకాలంలో వైద్యం అందించడం లేదు.

## రాయచోటిలో ఉగ్రవాదుల అరెస్ట్..



**కడప-నవభూమి:** రాయచోటిలో అరెస్టయిన ఇద్దరు ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ జరుపుతున్నామని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. గురువారం రాయచోటిలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. అబుబకర్ సిద్దిక్ అలియాస్ సిద్దిక్ ఐదేళ్ల క్రితం రాయచోటిలోనే వివాహం చేసుకున్నాడని తెలిపారు. ఇక మరో ఉగ్రవాది మన్సూర్ 10 ఏళ్ల కిందట ఈ ప్రాంతంలోనే వివాహం చేసుకున్నాడని వివరించారు. అయితే వీరిద్దరి భార్యలను అనుమానాస్పద రీతిలో అరెస్టు చేశామని తెలిపారు. అదీకాక.. ఈ ఇద్దరు ఉగ్రవాదులు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ అని చెప్పారు. ఆ క్రమంలోనే వీరి నివాసాల్లో మందు గుండు సామగ్రి దొరికిందన్నారు. స్థానికంగా దొరికే వస్తువులతోనే వీరు బాంబులు తయారు చేస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. వీరు రాయచోటిలో స్థిరపడిన అనంతరం 2013లో కర్ణాటకలోని మల్లేశ్వరంలో బాంబు పేలుళ్ల ఘటనలో ఈ ఉగ్రవాదుల హస్తం ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా.. ఈ ఉగ్రవాదుల వద్ద దేశంలోని మూడు ప్రధాన నగరాలకు చెందిన మ్యాప్ ఉందని చెప్పారు. ఇక రైల్వే నెట్ వర్క్ సైతం ఈ ఉగ్రవాదుల వద్ద లభ్యమైందన్నారు. దక్షిణ భారతదేశంలో ఆలూమా అనే ఉగ్రవాద సంస్థలో వీరిద్దరు కీలక వ్యక్తులుగా ఉన్నారన్నారు. వీరిద్దరిపై లోతుగా విచారణ జరుపుతామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు.

## అనిల్ అంబానీ 31వేల కోట్ల కుంభకోణం!

(1వపేజీ తరువాయి)ముఖ్యమైన పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఐదేళ్ల పాటు బ్యాంకు రుణాలపై నిషేధం విధించింది. మోసపూరితంగా గుర్తించిన కంపెనీల ప్రమోటర్లకు భవిష్యత్తులో ఏ బ్యాంకు కూడా రుణాలు ఇవ్వడానికి వీలుండదు. ఇప్పటికే ఉన్న రుణాల పునర్వ్యవస్థీకరణకు లేదా కొత్త రుణాల మంజూరుకు ఆర్‌బీఐ లేదా ఇతర నియంత్రణ సంస్థల ముందుస్తు అనుమతులు తప్పనిసరి అవుతాయి. బ్యాంకు మోసాలపై విచారణ చేపట్టేందుకు సీబీఐ లేదా స్థానిక పోలీసులకు ఈ కేసును నివేదించడం తప్పనిసరి అవుతుంది. న్యాయపరమైన ప్రతిస్పందన ఈ పరిణామాల నేపథ్యంలో అనిల్ అంబానీ న్యాయవాదులు జూలై 2న ఎస్‌బీఐకి ఒక లేఖ రాశారు. ఎస్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం ఆర్‌బీఐ మార్గదర్శకాలను, అలాగే వివిధ కోర్టులు జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించేదిగా ఉందని వారు తీవ్రంగా ఆక్షేపించారు. ముఖ్యంగా అనిల్ అంబానీకి వ్యక్తిగతంగా తన వాదనలు వినిపించే అవకాశం కల్పించకుండానే 'షోకాజ్ నోటీసులు' అనేది కేవలం ఒక తూతూ మంత్రపు ప్రక్రియగా మిగిలిపోయిందని వారు వాదించారు. ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుతమైన కార్పొరేట్ పాలనకు ఈ కేసు ఒక పెద్ద పరీక్షగా నిలుస్తోంది. ఒకప్పుడు భారతదేశ టెలికాం రంగంలో కీలక పాత్ర పోషించిన ఆర్‌కామ్ వంటి సంస్థపై మోసం ఆరోపణలు రావడం తీవ్రమైన విషయమే. భవిష్యత్తులో ఈ వ్యవహారంపై కోర్టులు, ఆర్‌బీఐ, అలాగే విచారణ సంస్థలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి. ఇది భారతీయ కార్పొరేట్ పరిపాలన, రుణ రికవరీ విధానాలపై ఎటువంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

## భారత్-అమెరికా మధ్యట్రేడ్ డీల్..!

(1వపేజీ తరువాయి)ఆటోమొబైల్స్, ఇండస్ట్రియల్ గూడ్స్, లేబర్ ఇంటెన్సివ్ ప్రొడక్ట్‌లపైనే ఎక్కువగా దృష్టి పెట్టాయి. దేశంలో అధిక ఉపాధి కల్పించే తమ ఎగుమతులపై సుంకాలను గణనీయంగా తగ్గించాలని భారత్ ప్రతిపాదిస్తోంది. ముఖ్యంగా వస్త్రాలు, పాదరక్షలు, తోలు ఉత్పత్తుల ఎగుమతులపై అర్థవంతమైన రాయితీల కోసం భారత్ ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. వ్యవసాయం, డెయిరీ రంగాల్లోనూ తమ ఉత్పత్తులకు పూర్తిస్థాయి మార్కెట్ ప్రవేశం కల్పించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. కానీ, దేశంలోని గ్రామీణ జీవనోపాధి, ఆహార భద్రత దృష్ట్యా ఈ రెండు కీలక రంగాలను ఒప్పందం పరిధి నుంచి దూరంగా ఉంచాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా హైదరాబాద్

(1వపేజీ తరువాయి)నిర్మాణాన్ని కూడా ప్రకటించారు సీఎం. దీనిద్వారా ప్రాంతీయ అభివృద్ధితో పాటు లక్షలాది ఉద్యోగావకాశాలు కలుగుతాయని చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా.. వాటి ద్వారా ఆ పెట్టుబడిదారులకు లాభదాయకత కూడా కలగాలి అనే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు, పారదర్శకత అందిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

## బనకచర్లపై చంద్రబాబుకీలక ప్రకటన

(1వపేజీ తరువాయి)చేయలేదని స్పష్టం చేశారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అంటూ చంద్రబాబు మండిపడ్డారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీ యం చేస్తారా అని ప్రశ్నించారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజక ీయాల్లో ఉన్నారని ఫైర్ అయ్యారు. వాళ్లతో రాజకీయాలు దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తుందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. పని చేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్టులని తానెప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని చెప్పుకొచ్చారు. ఆధునిక పద్ధతులతో వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల ద్వారా లాభాలు వస్తాయని చంద్రబాబు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవా ట్లకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## కొండా వారసురాలిగా సుష్మితా ఎంట్రీ

(1వపేజీ తరువాయి)చెలరేగుతున్న సమయంలో కొండా సుష్మితా పటేల్ తన ఇన్‌స్టాగ్రామ్ బయోను 'పరకాల ఆస్పిరెంట్' (పరకాల టికెట్ ఆశిస్తున్నాను) అని అప్‌డేట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే కొండా దంపతులపై కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఇది వరకే వివరణ ఇచ్చిన కొండా మురళీ తాజాగా.. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ లిఖితపూర్వకంగా వివరణ అందజేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ కూతురి రాజకీయ ఎంట్రీపై కొండా దంపతులు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తమ కూతురు ఆలోచనను తాము కాదనలేమని అన్నారు. తనలో ప్రవహించేది తమ రక్తం కాబట్టి.. వారసత్వం కొనసాగుతుందని అన్నారు. తన రాజకీయ భవిష్యత్తును ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. అయితే, పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో దానికి కట్టుబడి ఉంటామని ఆమె తెలిపారు. మరోవైపు కొండా మురళి మాత్రం కొంత భిన్నంగా స్పందించారు. తన కూతురు ఎక్కడి నుంచి పోటీ చేయడం లేదని చెప్పారు. ఒక్కొక్కరి ఆలోచన ఒక్కోలా ఉంటుందని.. తన కూతురు తొందరపడి అన్నదో.. ఆలోచించి అన్నదో తనకైతే తెలియదని అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం వరంగల్ పాలిటిక్స్‌లో హాట్ టాఫిక్‌గా మారాయి. ఆమె పొలిటికల్ ఎంట్రీపై పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## జూబ్లీహిల్స్ బైపోల్ బరిలో టీడీపీ, అభ్యర్థి ఫిక్స్

(1వపేజీ తరువాయి)చేసుకొనేలా టీడీపీ సిద్దం అవుతోంది. అభ్యర్థిపైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. టీడీపీ బరిలోకి దిగితే ఎవరికి కలిసి వస్తుంది.. ఎవరికి నష్టం చేస్తుంది.. కీలక పరిణామాలు తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ద్వారా రాజకీయం మొదలు పెట్టాలని టీడీపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సర్వేలు చేయిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం తో జూబ్లీ హిల్స్ బైపోల్ పైన ప్రధాన పార్టీలు చర్చలు.. లెక్కలు మొదలు పెట్టాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అక్టోబర్ నెలాఖరులో జరిగే అవకాశం ఉంది. దీనికి సంబం ధించి సెప్టెంబర్ లో షెడ్యూల్ విడుదల అవుతుందని అంచనా. కంటో న్మెంట్ సీటు తరహాలోనే జూబ్లీహిల్స్ స్థానం దక్కించుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇప్పటికే ఈ స్థానంలో పరిస్థితుల అధ్యయనం.. నిర్ణయాల కోసం పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, వివేక్ తో సీఎం రేవంత్ ఒక కమిటీ ఏర్పాటు చేసారు. 2009 లో ఏర్పాటు అయిన ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ మూడు సార్లు గెలిచారు. గతంలో గెలిచిన టీడీపీ 2014 లో టీడీపీ నుంచి గెలవగా, ఆ తరువాత బీఆర్ఎస్ లోకి వెళ్లారు. 2018,2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. ఖైరతాబాద్ నుంచి విడిపోయి 2009 లో జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఏర్పాటు అయింది. 2009 లో పీ విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక, ఇప్పుడు బైపోల్ లో కాంగ్రెస్ నుంచి అజారుద్దీన్, పీజేఆర్ కుమార్తె విజయా రెడ్డి, నవీన్ యాదవ్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఇక్కడ ముస్లిం మైనార్టీ ఓటింగ్ కీలకం. కాంగ్రెస్ - ఎంఐఎం మధ్య పోటీ పైన అంగీకారం కుదిరితే మొత్తం లెక్కే మారిపోవటం ఖాయంగా కనిపిస్తోంది. అయితే, మాగంటి గోపీనాథ్ కుటుంబం నుంచే తమ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలపాలని బీఆర్ఎస్ భావిస్తోంది. సాధ్యం కాకుంటే మాజీ ఎమ్మెల్యే విష్ణుకు సీటు కేటాయించే ఛాన్స్ ఉంది. ఈ సారి అనూహ్యంగా టీడీపీ సైతం ఈ నియోజకవర్గంలో పోటీకి సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది.

# కేరళలోనే బ్రిటన్ ఎఫ్-35 ఫైటర్ జెట్.. మిలిటరీ ప్లేన్‌లో తరలించేందుకు ప్లాన్



**తిరువనంతపురం-నవభూమి:**కేరళలోని తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌లో జూన్ 14న అత్యవసరంగా ల్యాండ్ అయిన బ్రిటీష్ రాయల్ నేవీకి చెందిన ఎఫ్-35 ఫైటర్ జెట్ నాటి నుంచి అక్కడే ఉన్నది. ఐదోతరం స్టెల్త్ జెట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు చేసిన అన్ని ప్రయత్నాలు విఫలయ్యాయి. ఆ ఫైటర్ జెట్‌కు మరమ్మతులు చేపట్టేందుకు బ్రిటన్ నుంచి ముప్పై మంది ఇంజినీర్ల బృందం తిరువనంతపురం చేరుకుంటుందని భావించారు. అయితే వారు రాకపోవచ్చని తెలుస్తున్నది.కాగా, సుమారు 20 రోజులుగా తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌లో నిలిచిపోయిన ఎఫ్-35 ఫైటర్ జెట్‌ను బ్రిటన్‌కు తరలించేందుకు ఆ దేశ అధికారులు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నారు. నాటి నుంచి సీఐఎస్ఎఫ్ గస్తీలో ఉన్న యుద్ధ విమానాన్ని పాక్షికంగా విడదీసి మిలిటరీ కార్గో విమానం ద్వారా బ్రిటన్‌కు తరలించాలని యోచిస్తున్నారు. ఎఫ్-35 ఫైటర్ జెట్ పునరుద్ధరణ కోసం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
శుక్రవారం
04 । జులై । 2025

## పతంజలిపై కోర్టుకెక్కిన డాబర్ చ్యవన్‌ప్రాశ్..

### ప్రకటనలు నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశం..



**న్యూఢిల్లీ-నవభూమి:**డాబర్ చ్యవన్‌ప్రాశ్‌కు వ్యతిరేకంగా పతంజలి ఆయుర్వేద్ జారీ చేసిన ప్రకటలన్నింటినీ నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కంపెనీ యాడ్స్‌ను ప్రసారం చేయకుండా జస్టిస్ మిని పుష్కర్ణ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తమ కంపెనీ ఉత్పత్తులను పతంజలి కంపెనీ అవమానిస్తోందంటూ డాబర్ కంపెనీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు విచారణ జరిపిన జడ్జి ప్రకటనలు జారీ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ సందర్భంగా ఆయుర్వేద గ్రంథాల్లో పేర్కొన్నట్లుగా తాము మాత్రమే చ్యవన్‌ప్రాశ్ తయారు చేస్తున్నట్లుగా పతంజలి సంస్థ ప్రకటనల్లో పేర్కొంటుందని.. ఇతర సంస్థలు మాత్రం సరైన ఉత్పత్తులు తయారు చేసే పరిజ్ఞానం లేదని ప్రకటనలో పేర్కొంది.

అయితే, దీనిపై డాబర్ కంపెనీ హైకోర్టును ఆశ్రయించింది. కంపెనీ యాడ్స్‌ను నిలిపివేయడంతో పాటు తమ పరువుకు భంగం కలిగించినందుకు రూ.2కోట్ల పరిహారాన్ని సైతం ఇప్పించాలని కోరింది. కేవలం తమ ఉత్పత్తులే సరైనవని పతంజలి కంపెనీ ప్రకటనల్లో క్లెయిమ్ చేరసుకుంటోందని డాబర్ ఆరోపించింది. డాబర్ కంపెనీ తరఫున న్యాయవాదులు జవహర్ లాలా, మేఘనా కుమార్ విచారణకు హాజరయ్యారు. కోర్టు కేసును జులై 14న మరోసారి విచారించనున్నది. ఇదిలా ఉండగా.. తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో ఇప్పటికే బాబా రామ్‌దేవ్ కోర్టుకు క్షమాపణలు చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. కొవిడ్, ఇతర వ్యాధులను నయం చేయడంలో పతంజలి తప్పుడు ప్రచారం చేరస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.తప్పుదారి పట్టించే ప్రకటనలను ఆపేయాలని సుప్రీంకోర్టు పతంజలిని ఆదేశించింది. అయినా, కంపెనీ ప్రమోషన్స్‌ను ఆపకపోవడంతో పంజతలి కంపెనీపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణను వ్యక్తిగతంగా కోర్టుకు రావాలని ఆదేశించింది. ఆదేశాలు పాటించకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు తప్పవని హెచ్చరించింది. ఆ తర్వాత బాబా రాందేవ్, బాలకృష్ణ క్షమాపణలు చెప్పారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు కేసు విచారణను ముగించింది. ఇదిలా ఉండగా.. హమ్‌దార్ద్ కంపెనీ 'షర్బత్ జిహాద్'పై బాబా రాందేవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయగా.. కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. కంపెనీ ఉత్పత్తులపై ఎలాంటి ప్రకటనలు చేయొద్దని మే ఒకటిన ఢిల్లీ హైకోర్టు యోగా గురువును ఆదేశించింది.

## జిమ్‌లో వర్కౌట్స్ చేస్తూ.. గుండెపోటుతో వ్యక్తి మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో ఇటీవలే గుండెపోటు మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా 37 ఏళ్ల వ్యక్తి జిమ్ లో వర్కౌట్స్ చేస్తూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన హర్యాణాలో చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళితే.. ఫరీదాబాద్ )కు చెందిన 37 ఏళ్ల పంకజ్ 170 కిలోల బరువు ఉంటాడు. బరువు తగ్గాలని ఇటీవలే ఫరీదాబాద్‌లోని సెక్టార్-8లో గల ఓ జిమ్‌లో చేరాడు. రోజూలాగే మంగళవారం ఉదయం కూడా తన స్నేహితులతో కలిసి జిమ్‌కు వెళ్లాడు. రోజూ వర్కౌట్స్‌కు ముందు బ్లాక్ కాఫీ తాగడం అతడికి అలవాటు. అలా మంగళవారం ఉదయం 10:20 గంటల సమయంలో బ్లాక్ కాఫీ తాగి వ్యాయామం ప్రారంభించాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు. గమనించిన అతని స్నేహితులు సీపీఆర్ చేయగా.. ఎలాంటి స్పందనా లేదు. దీంతో పంకజ్‌ను సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు పంకజ్ అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు ధ్రువీకరించారు.

## కొవిడ్ టీకాలు సురక్షితమైనవి సీరమ్ ఇన్‌స్టిట్యూట్



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో పలు చోట్ల చోటుచేసుకున్న గుండెపోటు, ఇతర హృద్రోగ సంబంధ మరణాలకు కొవిడ్ వ్యాక్సినే కారణమంటూ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే ఈ విషయంపై కొవిషీల్డ్ తయారీ సంస్థ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తాజాగా స్పందించింది. టీకా, గుండె సంబంధిత మరణాల మధ్య ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత వైద్య పరిశోధనా మండలి ఎయిమ్స్ సంయుక్తంగా చేపట్టిన అధ్యయనాన్ని ఊటంకిస్తూ.. 'టీకాలు సురక్షితమైనవి, శాస్త్రీయంగా ధృవీకరించబడ్డాయి' అని స్పష్టం చేసింది.దేశంలో పలు చోట్ల చోటుచేసుకున్న గుండెపోటు, ఇతర హృద్రోగ సంబంధ మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్‌కు ఎలాంటి సంబంధం లేదని కేంద్రం బుధవారం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. కర్ణాటకలోని హసన్ జిల్లాలో నెల రోజుల వ్యవధిలో 20 మంది గుండె సంబంధ సమస్యలతో మరణించడానికి కొవిడ్ వ్యాక్సినే కారణమంటూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించిన క్రమంలో కేంద్రం వివరణ ఇచ్చింది. ఇటీవల కర్ణాటకలోని హాసన్ జిల్లాలో పలువురు యువకులు హార్ట్ ఎటాక్‌తో మరణించారు. దీనిపై సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ.. కొవిడ్ టీకాను వేగంగా పంపిణీ చేయడం వల్లే అది జరుగుతుండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. చెస్ట్‌లో నొప్పి, ఊపిరాడకపోవడం వంటి లక్షణాలుంటే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ఆసుపత్రిలో వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సీఎం ఆరోపణలతో ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), ఢిల్లీ ఎయిమ్స్ సంయుక్తంగా లోతైన అధ్యయనాన్ని చేపట్టాయి. ఈ పరిశోధనలో భాగంగా కొవిడ్ నుంచి కోలుకున్న తర్వాత మరణించిన పలు కేసులను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా విశ్లేషించారు. వారి ఆరోగ్య నేపథ్యం, వ్యాక్సినేషన్ వివరాలు, ఇతర వైద్య సంబంధిత అంశాలను పరిశీలించారు. ఈ అధ్యయనంలో ఆకస్మిక మరణాలకు ప్రధాన కారణం బాధితులకు ముందు నుంచే ఉన్న అనారోగ్య సమస్యలే అని తేలింది. దాదాపు నెలరోజులపాటూ జరిపిన ఈ అధ్యయనంలో జన్యుపరమైన లోపాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలే కారణమని నిర్ధరణ అయ్యింది. వ్యాక్సిన్ల వల్ల కలిగే దుష్ప్రభావాల కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయనడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లభించలేదని నివేదిక పేర్కొంది.

# అమెరికా ఎన్ని రకాల వీసాలు జారీ చేస్తుంది?



**న్యూఢిల్లీ-నవభూమి:**డాలర్ డ్రీమ్స్ కనేవారు చాలా మంది ఉంటారు. కానీ, అందులో కొందరే వాటిని నిజం చేసుకుంటారు. అమెరికాకు వెళ్లి చదువుకోవాలి, ఉద్యోగం చేయాలి, బిజినెస్ చేసి డబ్బులు సంపాదించాలి, అక్కడే సెటిల్ కావాలి.. ఇలా ఎంతో మంది ఎన్నో కలలు కంటారు. ఏటా లక్షల మంది భారతీయులు అమెరికాకు వెళ్తుంటారు. అమెరికా కూడా విదేశీయులకు ఏటా వివిధ రకాల వీసాలు జారీ చేస్తూ ఉంటుంది. అసలు అమెరికా వెళ్లడానికి ఎన్ని రకాల వీసాలు ఉంటాయి? ఏ పని మీద వెళ్తే.. ఎలాంటి వీసాలు పొందాలి? ఎలాంటి అర్హతల ఆధారంగా ఆ వీసాలను మంజూరు చేస్తారు? వీసా కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తర్వాత వచ్చిన మార్పులు ఏంటి? పూర్తి వివరాలు..హెచ్ 1బీ వీసాదారులకు అలర్ట్.. ఇలా కూడా వీసా రద్దు చేస్తారా?చదువు, ఉద్యోగం, వ్యాపారం, వైద్యం, పిల్లలను లేదా బంధువులను చూడటానికి.. ఇలా కారణం ఏదైనా అమెరికా వెళ్లే భారతీయుల సంఖ్య ఎక్కువే. అందులోనూ తెలుగు వారి సంఖ్య చాలా ఎక్కువ. అందువల్ల మన దగ్గర నుంచి అమెరికాకు రాకపోకలు ఎక్కువే. అమెరికా వెళ్లడానికి వీసా తప్పనిసరి అని మనందరికీ తెలుసు. కానీ, మనం వెళ్ళే కారణాల్ని, ఉద్దేశాన్ని బట్టి వీసా రకం మారుతుంది. అవేంటో చాలా మందికి తెలీదు. అంతేకాదు, మనం ఏ పని మీద వెళ్తున్నాం అనేదాన్ని బట్టే.. అమెరికా వీసాలు మంజూరు చేస్తుంది. కాబట్టి అమెరికా వీసాల్లో ఎన్ని రకాలు ఉన్నాయి? ఎవరు ఏ రకం వీసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చు? ఆ వీసాలపై వెళ్తే.. అక్కడ ఎంతకాలం ఉండొచ్చు? వివిధ వీసాలకు అర్హతలు ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..అమెరికా ప్రధానంగా రెండు రకాల వీసాలను జారీ చేస్తుంది. అవేంటంటే ఒకటి వలసేతర వీసాలు, ఇంకోటి వలస వీసాలు. అమెరికాకు వెళ్లాలి అనుకునేవారి ఉద్దేశం, అక్కడ ఉండే నివాసం బట్టి వీసా రకం మారుతూ ఉంటుంది. కొంతకాలం అమెరికాలో ఉండి.. మళ్లీ స్వదేశానికి తిరిగి రావాలి అనుకునేవారు తాత్కాలిక ప్రయాణాల కోసం వలసేతర వీసాలను తీసుకుంటారు. కానీ, కొందరు అమెరికా వెళ్లి అక్కడ స్థిరపడిన తర్వాత.. తమ కుటుంబ సభ్యులను కూడా తీసుకెళ్లి.. పూర్తిగా అక్కడే సెటిల్ కావాలనుకునే వారు వలస వీసాలు తీసుకుంటూ ఉంటారు.

**వలసేతర వీసాలు** ..ఈ వలసేతర వీసాలు నిర్దిష్ట సమయానికి, తాత్కాలిక ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లాలి అనుకునే వారికి జారీ చేస్తారు. అంటే ఇలాంటి వాళ్లు తమ పని అయిపోయిన తర్వాత తిరిగి స్వదేశానికి వెళ్లాలనే ఉద్దేశాన్ని కలిగి ఉండాలి. ముఖ్యంగా భారతీయులు ఎక్కువగా పొందే కొన్ని కీలక వలసేతర వీసాలు బీ 1 వీసా వ్యాపారం లేదా బీ 2 పర్యాటక వీసాలు. ఏవైనా బిజినెస్ సమావేశాలు, సాధారణ సమావేశాలకు హాజరు కావడం కోసం బీ 1 వీసాలు జారీ చేస్తారు. టూరిస్ట్‌లుగా, ఫ్రెండ్స్ లేదా కుటుంబ సభ్యులను కలిసేందుకు, మెడికల్ ట్రీట్‌మెంట్ లేదా సోషల్ ఈవెంట్లలో పాల్గొనేవారికి బీ 2 వీసాలను ఇస్తారు. సాధారణంగా ఈ వ్యాపారం, పర్యాటక పరమైన వీసాలను కలిపి బీ 1, బీ 2 వీసాలు జారీ చేస్తారు.

**బీ 1, బీ 2 వీసా పొందేందుకు అర్హతలు:**

అమెరికాలో తాత్కాలికంగానే నివసిస్తామని నిరూపించుకోవాలి.అమెరికా వెళ్లి రావడానికి అయ్యే ప్రయాణ ఖర్చులను భరించగలగాలి.కుటుంబం, ఉద్యోగం, ఆస్తి పరంగా స్వదేశంతో బలమైన సంబంధాలు ఉండాలి. అలా ఉంటేనే అమెరికా నుంచి తిరిగి స్వదేశానికి వస్తారని భావిస్తారు.

బీ 1, బీ 2 వీసాలతో ఎంతకాలం అమెరికాలో ఉండొచ్చు?బీ 1, బీ 2 వీసాలు సాధారణంగా 10 సంవత్సరాల వరకు చెల్లుబాటయ్యేలా జారీ చేస్తారు. అయితే.. ఈ వీసా ద్వారా ఒకసారి అమెరికాలో ప్రవేశించిన తర్వాత.. గరిష్టంగా 6 నెలల వరకు ఉండటానికి మాత్రమే అనుమతి ఉంటుంది. అయితే ఎంతకాలం ఉండాలి అనేది మాత్రం ఇమ్మిగ్రేషన్ అధికారులు నిర్ణయిస్తారు. ఇక ఈ బీ 1, బీ 2 వీసాలు రెన్యువల్ విధానం.. మళ్లీ అప్లై చేసుకున్నట్లుగానే ఉంటుంది. డీఎస్-160 ఫారమ్‌ను నింపి, ఫీజు చెల్లించి ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

**ఎఫ్-1 వీసా**

అమెరికాలో గుర్తింపు పొందిన యూనివర్సిటీలు, కాలేజీలు లేదా ఇతర విద్యా సంస్థల్లో పూర్తిస్థాయి కోర్సులను అభ్యసించే విదేశీ విద్యార్థులకు ఈ ఎఫ్ 1 వీసాలు జారీ చేస్తారు. ఇందుకోసం అమెరికాలోని స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిట్ ప్రోగ్రామ్ (ఎస్ఈవీపీ) ఆమోదిత పాఠశాల నుంచి ప్రవేశం కల్పించే ఐ-20 ఫారమ్ కలిగి ఉండాలి. అమెరికాకు వెళ్లి అక్కడ చదువుకోవడం, ఉండటానికి అయ్యే ఖర్చులు భరించే ఆర్థిక స్థోమత ఉండాలి. చదువు పూర్తి అయిన తర్వాత స్వదేశానికి తిరిగి వెళ్లే ఉద్దేశం ఉండాలి. ఐ-20 ఫారమ్‌లో పేర్కొన్న కోర్సు పూర్తయ్యే వరకు మాత్రమే అమెరికాలో ఉండటానికి అనుమతిస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) కోసం కూడా ఉండవచ్చు. ఈ కోర్సు పూర్తయిన తర్వాత వీసా గడువు ముగిస్తే.. స్వదేశానికి తిరిగి వెళ్లి కొత్త వీసా కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే.. చదువు కొనసాగుతున్నప్పుడు మాత్రం ఐ-20 ఫారమ్ వ్యవధిని పెంచుకోవచ్చు.

**హెచ్-1బీ వీసా**

అమెరికాలోని ఐటీ, ఇంజనీరింగ్, మెడికల్ వంటి రంగాల్లో తాత్కాలికంగా పనిచేసేందుకు విదేశాల నుంచి అర్హతలు, నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను తీసుకునేందుకు అమెరికా ఈ హెచ్ 1బీ వీసాలను జారీ చేస్తుంది. ఇందుకోసం బ్యాచిలర్ డిగ్రీ లేదా దానికి సమానమైన పని అనుభవం అవసరం అవుతుంది. అమెరికాలోని ఒక కంపెనీ నుంచి ఉద్యోగ ఆఫర్ ఉండాలి. ఇక చేయబోయే ఉద్యోగానికి కావాల్సిన విద్యార్హతలు, అనుభవం ఉండాలి. అయితే, ప్రతి సంవత్సరం కేవలం 85 వేల హెచ్ 1బీ వీసాలు మాత్రమే లక్కీ డ్రా ద్వారా జారీ చేస్తారు. ఈ హెచ్ 1బీ వీసాలను మొదట్లో 3 సంవత్సరాల వరకు అందిస్తారు. వాటిని గరిష్టంగా 6 ఏళ్ల వరకు పొడిగించుకోవచ్చు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో అంటే గ్రీన్ కార్డ్ ప్రక్రియ పెండింగ్‌లో ఉంటే 6 సంవత్సరాల తర్వాత కూడా ఈ హెచ్ 1బీ వీసాను పొడిగించుకోవచ్చు. ఇక హెచ్ 1బీ వీసా పొడిగింపు కోసం యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) వద్ద దరఖాస్తు చేసుకోవాలి. అనుమతి వచ్చిన తర్వాత.. పాస్‌పోర్ట్‌పై కొత్త వీసా స్టాంప్ కోసం స్వదేశంలోని యూఎస్ కాన్సులేట్‌కు వెళ్లాల్సి ఉంటుంది.

**ఎల్-1 వీసా**

ఒక ఇంటర్నేషనల్ కంపెనీ.. వేర్వేరు దేశాల్లో పనిచేసే తమ ఉద్యోగులను అమెరికాలోని తన అనుబంధ సంస్థకు తాత్కాలికంగా బదిలీ చేసినప్పుడు వారికి ఎల్ 1 వీసాలు జారీ చేస్తూ ఉంటారు. అయితే, ఇందులో రెండు రకాల వీసాలు ఉంటాయి. ఒకటి ఎల్-1ఏ (ఎగ్జిక్యూటివ్‌లు లేదా మేనేజర్‌లు), ఎల్-1బీ (ప్రత్యేక జ్ఞానం ఉన్నవారు). అయితే అమెరికాకు ట్రాన్స్‌ఫర్ అయ్యే వ్యక్తి.. ఆ కంపెనీలో కనీసం ఒక ఏడాది పనిచేసి ఉండాలి. అంతేకాకుండా ఆ వ్యక్తి మేనేజర్ లేదా ఎగ్జిక్యూటివ్ లేదా ప్రత్యేక జ్ఞానం ఉన్న ఉద్యోగి అయి ఉండాలి. ఎల్ 1ఏ వీసాకు గరిష్టంగా 7 ఏళ్లు, ఎల్-1బీ వీసాకు గరిష్టంగా 5 సంవత్సరాలు మాత్రమే అమెరికాలో ఉండవచ్చు. వీసా గడువు ముగిసేలోపు పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ట వ్యవధి పూర్తి అయిన తర్వాత కొత్త ఎల్-1 వీసాపై తిరిగి రాలేరు.

**జే-1 వీసా**

చదువు, ట్రైనింగ్, రీసెర్చ్ లేదా టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ కార్యక్రమాల్లో పాల్గొనడానికి అమెరికా వెళ్లేవారికి ఈ జే 1 వీసాలు జారీ చేస్తారు. స్టూడెంట్స్, రీసెర్చర్స్, ప్రొఫెసర్‌లు వంటి వారికి ఈ వీసా ఇస్తారు. యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆమోదించిన ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్‌లో నమోదు చేసుకున్నవారికి మాత్రమే ఈ వీసాలు జారీ చేస్తారు. జే 1 వీసా గడువు అనేది.. ఆ ప్రోగ్రామ్ వ్యవధిపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 18 నెలలు లేదా అంతకంటే ఎక్కువ ఉండవచ్చు. ఆ ప్రోగ్రామ్ పొడిగింపు లేదా కొత్త ప్రోగ్రామ్ ఆధారంగా ఈ జే 1 వీసాలను పునరుద్ధరిస్తారు.

**2. వలస వీసాలు**

వలస వీసాలు అమెరికాలో శాశ్వతంగా నివసించడాని కి (గ్రీన్ కార్డ్) అనుమతి ఇస్తాయి. వీటిని సాధారణం గా గ్రీన్ కార్డ్‌లుఅని పిలుస్తారు. ఇవి ప్రధానంగా కుటుంబ బంధాలు లేదా ఉద్యోగ సంబంధిత కారణాలపై ఆధారపడి ఉంటాయి. అయితే, ఈ ఏడాది మొదట్లో అధికారంలోకి వచ్చిన డొనాల్డ్ ట్రంప్.. ఈ గ్రీన్ కార్డు జారీలో సంచలన మార్పులు తీసుకువచ్చారు. గోల్డ్ కార్డ్ పేరుతో ప్రత్యేక అమెరికా శాశ్వత నివాసాన్ని తీసుకువచ్చిన ట్రంప్ సర్కార్.. 5 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 45 కోట్లుగా నిర్ణయించారు.


**కుటుంబ ఆధారిత వలస వీసాలు**

ఇంతకుముందు గ్రీన్ కార్డుదారులు తమ కుటుంబ సభ్యులను అమెరికా తీసుకువెళ్లేందుకు ఆ దేశం పలు వీసాలను జారీ చేసేది. అమెరికా పౌరులు లేదా గ్రీన్ కార్డ్ కలిగి ఉన్నవారు తమ కుటుంబ సభ్యులను అమెరికాకు తీసుకురావడానికి కొన్ని రకాల వీసాలు స్పాన్సర్ చేస్తారు. అయితే, గ్రీన్ కార్డ్ హోల్డర్‌కు జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రులు, సోదరసోద రీమణులకు మాత్రమే అవకాశం ఉంటుంది.

**ఉద్యోగ ఆధారిత వలస వీసాలు**

నిర్దిష్ట నైపుణ్యాలు, విద్యార్హతలు లేదా పెట్టుబడుల ఆధారంగా అమెరికాలో శాశ్వత ఉద్యోగం పొందడానికి ఈ వీసాలను జారీ చేస్తారు.

## విమానం గాల్లో ఉండగానే ఊడిన కిటికీ ఫ్రేమ్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఈమధ్యకాలంలో తరచుగా ఏదో ఒక చోట విమాన ప్రమాదాలకు సంబంధించిన వార్తలు వెలుగు చూస్తున్నాయి. ఒక రోజు క్రితం అనగా బుధవారం నాడు జపాన్ వెళ్లాల్సిన విమానం.. అకస్మాత్తుగా 36 వేల అడుగుల ఎత్తు నుంచి కిందకు దిగింది. ఇదిలా ఉంటే సాంకేతిక సమస్యల కారణంగా నిత్యం ఏదో ఒక చోట విమానాలు రద్దు అవుతున్నాయి. ఇక గత నెలలో అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం వందల మందిని బలి తీసుకుంది. ఇక తాజాగా మరో సంఘటన వెలుగులోకి వచ్చింది. విమానం గాల్లో ఉండగానే కిటికీ ఫ్రేమ్ ఊడిపోయింది. దీంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయపడ్డారు. ఈ సంఘటన స్పైస్‌జెట్ విమానంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు..మంగళవారం పుణె నుంచి గోవా వెళ్తున్న ఫ్లైట్ ఎస్‌జీ1080 విమానం గాల్లో ఉండగానే కిటికీ ఫ్రేమ్ ఊడిపోయే స్థితికి చేరుకుంది. ఓ ప్రయాణికుడు తీసిన వీడియోలో ఈ సంఘటన రికార్డయ్యింది. విమానం గాల్లో ఉండగానే.. విండో ఫ్రేమ్ లూజ్ అయ్యింది. అయిన ఈ సంఘటనపై స్పైస్‌జెట్ స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. విమానం గాల్లో ఉంగానే కిటికీ ఫ్రేమ్ ఉడిపోయిందని.. కానీ దీని వల్ల ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని వెల్లడించింది. విమానం పుణెలో క్షేమంగా ల్యాండ్ అయిన తర్వాత ఊడిపోయిన కిటికీ ఫ్రేమ్‌ను బిగించినట్లు స్పైస్‌జెట్ యాజమాన్యం తెలిపింది.'స్పైస్‌జెట్ క్యూ400 విమానంలోని లోపలి కిటికీ ఫ్రేమ్ లూజై ఊడిపోయినట్లు మా దృష్టికి వచ్చింది. అప్పుడు విమానంలో ప్రెజర్ సాధారణంగానే ఉంది. ఈ ఫ్రేమ్‌ని కిటికీ వద్ద నీడ కోసం అమర్చాము. ఇది ప్రత్యేక నిర్మాణం కాదు. క్యూ400 విమానం బహుళ పొరల కిటికీ పలకలను కలిగి ఉంటుంది. వీటిలో బయటి భాగంలో అమర్చే కిటికీ బలమైన ఒత్తిడికి తట్టుకునే విధంగా ఉంటుంది. ఇది ప్రయాణికుల భద్రతను పర్యవేక్షిస్తూ.. ప్రమాదంలో పడకుండా చూసుకుంటుంది' అని స్పైస్‌జెట్ ఓ ప్రకటనలో పేర్కొంది.ఈ క్రమంలో ఓ ప్రయాణికుడు.. విమాన ప్రయాణ భద్రతను ప్రశ్నిస్తూ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. దానికి విమానంలో ఊడిన కిటికీ ఫ్రేమ్ వీడియోను షేర్ చేశారు. ఈ రోజు (మంగళవారం) గోవా నుండి పుణెకు వెళ్తున్న స్పైస్‌జెట్ విమానం ఇది. విమానం గాల్లో ఉన్న సమయంలోనే లోపలి కిటికీ ఫ్రేమ్ ఊడిపోయింది. దీని వల్ల ప్రయాణికులకు ప్రమాదం వాటిల్లదా.. ఇదేనా మీరు కల్పించే భద్రత" అని విమర్శిస్తూ పోస్ట్ చేశాడు. ఏవియేషన్ సేఫ్టీ రెగ్యులేటర్ డీజీసీఏను కూడా ట్యాగ్ చేశాడు.

## మారుతున్న ఐఎస్ఐ వ్యూహాలు

**న్యూఢిల్లీ-నవభూమి:**ఇప్పటి వరకూ గూఢచర్యం విషయంలో సరిహద్దుల్లోకి చొరబడే వ్యక్తులను వినియోగించిన పాకిస్థాన్ తన వ్యూహం మార్చింది. ఈ ఏడాది ఆరంభంలో నేపాలీకి చెందిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేయడంతో పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) నెట్‌వర్క్ వెనుకున్న కుట్ర బహిర్గతమైంది. ఐఎస్ఐ ఆధ్వర్యంలో నడిచే ఈ నెట్‌వర్క్... సంప్రదాయేతర మార్గాలు, వ్యక్తులను వినియోగిస్తూ భారత సైనిక సమాచారాన్ని సేకరిస్తోంది. నేపాల్‌లోని రౌటహాట్ జిల్లాకు చెందిన అన్సారుల్ మియా అన్సారిని ఫిబ్రవరి 14 రాత్రి ఢిల్లీలో అరెస్టయ్యాయి. విశ్వాస్‌నగర్ వద్ద ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ అదుపులోకి తీసుకోగా.. ఈ అరెస్ట్ ఐఎస్ఐ గూఢచార చర్యపై కీలక ఆధారాలు వెలుగులోకి తీసుకొచ్చింది.ఫిబ్రవరి 14 రాత్రి 10 గంటల సమయంలో అన్సారీ ఓ ప్యాకేజ్‌ను డెలివరీ చేయబోతున్న సమయంలో పోలీసులు అతడ్ని పట్టుకున్నారు. అతడి దగ్గర నుంచి ల్యాప్‌టాప్, ప్రింటర్, భారత సైన్యానికి సంబంధించిన కీలక పత్రాలు, ఆర్మీ ట్రెయినింగ్ కరదీపిక "ఫైటింగ్ ఇన్ బిల్టప్ ఏరియాస్-1982'లో 'సీక్రెట్', 'కాన్ఫిడెన్షియల్' అని మార్క్ చేసిన మాన్యువల్స్ స్వాధీనం చేసుకున్నారు. అత్యంత సున్నితమైన అంశం కలిగిన ఓ సీడీ కూడా గుర్తించారు. అందులో భద్రతా సంబంధిత సమాచారం ఉన్నట్లు అనుమానం. అరెస్టు సమయంలో సీడీని ధ్వంసంచేసి, టాయిలెట్‌లో వదిలేశాడని పోలీసులు భావిస్తున్నారు.ప్రాథమిక విచారణలో అన్సారీ 2008 నుంచి కోసం పనిచేస్తున్నట్లు అంగీకరించాడు. వాట్సాప్‌లో 'యాసిర్' అనే పేరుతో ఉన్న పాకిస్థానీ హ్యాండ్లర్‌కు మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ పంపుతూ సంప్రదింపులు జరిపినట్టు తేలింది. అన్సారి తప్పుడు లేదా ద్వంద్వ గుర్తింపు పత్రాలతో నేపాల్ నుంచి భారత్‌లోకి మధ్యవర్తుల సహకారంతో భద్రతా సమాచారం సేకరించి, వాటిని హార్డ్ కాపీలు లేదా డిజిటల్ ఫార్మాట్‌లో పంపించేవాడని విచారణలో వెల్లడైంది. పహల్గామ్ ఉగ్రదాడి వెనుక పాక్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ కుట్రలు బహిర్గతమైన విషయం తెలిసిందే. ఈ నెట్‌వర్క్‌లో మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు నిఘా సంస్థలు అనుమానిస్తున్నాయి. ఢిల్లీకి చెందిన 'పింటూ' అనే వ్యక్తి %×ూదీ% వద్ద సున్నితమైన సమాచారం ఉన్న సీడీని అన్సారికి ఇచ్చినట్లు గుర్తించారు. అరెస్టు భయంతో సీడీని తానే ధ్వంసం చేసేశానని అన్సారీ వెల్లడించాడు. ఝూర?ండ్‌లోని రాంచీకి చెందిన అఖ్లాక్ అజామ్ అనే మరో వ్యక్తిపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అతడు అన్సారీ భారత్‌లో ఉన్న సమయంలో ఆశ్రయం, లాజిస్టికల్ సహాయం చేసినట్లు అనుమానిస్తున్నారు. అతడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.అన్సారీ మొబైల్ ఫోన్ నుంచి పాకిస్థాన్ నంబర్లతో వాట్సాప్ చాట్లు.. పశ్చిమ ఆసియా, నేపాల్, ఉత్తర భారత్‌తో ఉన్న కాల్ రికార్డులు, సైనిక మోహరింపు డేటా, వ్యూహాత్మక మ్యాపింగ్ వంటి వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సమాచారాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఇంటలిజెన్స్ కి అప్పగించారు. లీక్ అయిన ఖచ్చితమైన సమాచారాన్ని అధికార వర్గాలు బయటపెట్టలేదు కానీ, కొన్ని పత్రాలు సైనిక తరలింపులు, అర్బన్ వార్ స్ట్రాటజీకి సంబంధించినవేనని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశంలోని పలువురు ఐఎస్ఐ ఏజెంట్లను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

ఇప్పటి వరకు సరిహద్దుల్లోకి చొరబడే గూఢచారులతో పనిచేసిన %×ూ×%... ఇప్పుడు నేపాల్, పశ్చిమాసియాకు చెందిన పౌరులను నియమిస్తూ అనుమానం రాకుండా సరిహద్దులను దాటిచ్చే వ్యూహానికి మారిందని నిఘా వర్గాలు చెబుతున్నాయి.

అన్సారీ ఒక్కడే కాదు.. గత కొన్నివారాల్లో దేశవ్యాప్తంగా సుమారు 15 మందిని భారత నిఘా వర్గాలు అదుపులోకి తీసుకున్నాయి.

వీరంతా సైనిక. పౌర మౌలిక సదుపాయాలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు చేరవేస్తున్నట్లు అనుమానిస్తున్నారు.

## భారీ వర్షాలకు విరిగిపడ్డ కొండచరియలు..

### చిక్కుకుపోయిన 40 మంది యాత్రికులను రక్షించిన రెస్క్యూ టీమ్



**ఉత్తరాఖండ్ -నవభూమి:** ఉత్తరాఖండ్ జిల్లాలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు (కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ వర్షాల కారణంగా ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నా యి . సోన్‌ప్రయాగ్ మార్గంలో కొండచరియలు విరిగిపడటంతో దాదాపు 40 మంది కేదార్‌నాథ్ యాత్రికులు చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం అక్కడికి చేరుకొని వారిని రక్షించింది.బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు తెలిపారు. కేదార్‌నాథ్ యాత్ర మార్గంలో కీలకమైన సోన్‌ప్రయాగ్ సమీపంలో కొండచరియలు విరిగిపడ్డట్లు చెప్పారు. అదే సమయంలో కేదార్‌నాథ్ దామ్ నుంచి తిరిగి వస్తున్న దాదాపు 40 మంది యాత్రికులు అక్కడ చిక్కుకుపోయినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అక్కడ చిక్కుకుపోయిన యాత్రికులను రక్షించినట్లు వివరించారు.బద్రినాథ్, యమునోత్రికి వెళ్లే రహదారులు తీవ్రంగా ప్రభావితమైనట్లు అధికారులు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సిలైబ్యాండ్ ఓజ్రి మధ్య రహదారిలో కొంత భాగం కొట్టుకుపోయినట్లు చెప్పారు. దీంతో రవాణా పూర్తిగా నిలిచిపోయినట్లు చెప్పారు. అత్యవసర సేవలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. అగ్రఖాల్, చంబా, జఖింధర్, దుఘమందర్‌తో సహా వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

## కూలిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం.. ఇద్దరు మృతి



**కేరళ-నవభూమి:** కేరళ రాష్ట్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కొట్టాయంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలోని ఒక భాగం కుప్పకూలిపోయింది . ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రి లోని ఒక భాగం గురువారం మధ్యాహ్నం కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. ఐదుగురు గాయపడ్డారు. అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది ముందు జాగ్రత్తగా దాదాపు వంద మంది రోగులను అక్కడి నుంచి తరలించారు. సమాచారం అందుకున్న అధికారులు ఆసుపత్రి వద్దకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుపోయారేమోనని అనుమానిస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ ఘటనాస్థలాన్ని సందర్శించారు. మరోవైపు ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు.



## తిట్టినందుకు తల్లీకొడుకుల గొంతు కోసి చంపిన పనిమనిషి

**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీలోని లాజ్‌పత్ నగర్‌లో దారుణమైన మర్డర్‌జరిగింది. ఇంట్లో పనిచేసే వ్యక్తి.. యజమానురాలితో పాటు ఆమె కుమారుడిని హత్య చేశాడు. ఈ ఘటన బుధవారం సాయంత్రం జరిగింది. 42 ఏళ్ల రుచికా సివాని, ఆమె కుమారుడు 14 ఏళ్ల క్రిష్‌ను గొంతు కోసి చంపాడు. పని మనిషిపై అరిచినందుకు అతను ఇద్దర్నీ హత్య చేసినట్లు తెలుస్తోంది. రుచిక భర్త కుల్దీప్ సవానీ రాత్రి 9.30కు ఇంటికి వెళ్లాడు. ఇంటి తలుపు మూసి ఉండడంతో భార్యను పిలిచాడు. కానీ ఎంత సేపటికి రెస్పాన్స్ రాకపోవడంతో అతనికి అనుమానం వచ్చింది. గేటుతో పాటు మెట్ల వద్ద రక్తపు చుక్కలు కనిపించాయి. దీంతో అలర్ట్ అయిన కుల్దీప్.. పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు.భార్య, కుమారుడు మిస్సైనట్లు పేర్కొన్నాడు. ఇంటికి వచ్చిన పోలీసులు తలుపును పగలగొట్టారు. తన మంచం పక్కన రుచిక శవంలా పడి ఉన్నది. షర్ట్‌తో పాటు ఆమె తల వద్ద రకప్తు మరకలు ఉన్నాయి. పదో తరగతి చదువుతున్న క్రిష్.. బాత్రూమ్ ఫ్లోర్‌లో రక్తపు మడుగులో ఉన్నాడు. లాజ్‌పత్ నగర్‌లోని రుచికకు గార్మెంట్ షాపు ఉన్నది. ఈ కేసులో డ్రైవర్‌గా, హెల్పర్‌గా పని చేస్తున్న ముకేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.సిటీ నుంచి తప్పించుకుంటున్న సమయంలో అతన్ని పట్టుకున్నారు. తనను తిట్టడం వల్లే రుచిక, ఆమె కొడుకును చంపినట్లు ముకేశ్ అంగీకరించాడు. అసలు కారణం ఏంటో తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుడు 24 ఏళ్ల ముకేశ్ స్వంత రాష్ట్రం బీహార్. ఢిల్లీలోని అమర్ కాలనీలో అతను ఉంటున్నాడు. మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం పంపారు.



# బంగారు భవిష్యత్తు

'పాపం, పుణ్యం, ప్రపంచమార్గం, కష్టం, సౌఖ్యం, శ్లేషార్థాలూ ఏమీ ఎరుగని పూవుల్లారా అయిదా రేడుల పాపల్లారా! మెరుపు మెరిస్తే, వాన కురిస్తే, ఆకసమున హరివిల్లు విరిస్తే అవి మీకే అని ఆనందించే కూనల్లారా! మీదే, మీదే సమస్త విశ్వం! మీరే లోకపు భాగ్యవిధాతలు! ఉడుతల్లారా! బుడుతల్లారా! ఇది నా గీతం వింటారా?' అంటూ కల్మషమెరుగని బాల్యానికి అక్షరాల ఆకారం ఇచ్చాడు మహాకవి శ్రీశ్రీ. ప్రతీ మనిషి జీవితంలో రంగుల కలబోత బాల్యమే. మలినం లేని చలనం వారి సొంతం. బుడి బుడి అడుగులు, బోసి నవ్వులు ఎంతటి పాషాణ హృదయులనైనా ఇట్టే కరిగిస్తాయి.ఈ మధ్య వచ్చిన రెండు పాన్ ఇండియా సినిమాలను (యానిమల్, సలార్) కూడా బాల్యం నేపథ్యంలోనే చిత్రీకరించారు. తండ్రిని అమితంగా ఇష్టపడే కుర్రాడిని.. వ్యాపార పనుల్లో పడి ఆ తండ్రి అశ్రద్ధ చేస్తాడు. కాలక్రమంలో తండ్రి పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మిస్తాడు, బాలుడూ (హీరో) పెద్దవాడవుతాడు. తండ్రి ఎదుగుదలను తట్టుకోలేని వారి బంధువులు అతడిని చంపాలని చూస్తారు. ఈ విషయాలన్నీ హీరోకి తెలుస్తాయి. తండ్రిని కాపాడేందుకు శత్రువులను ఒక్కొక్కరినీ చంపుతూ చివరికి హీరో ఉన్మాదిలా మారతాడు. కుమారుడు తన కోసమే జంతువు (యానిమల్)లా మారాడని ఆ తండ్రి గ్రహిస్తాడు. ఇక మరో సినిమా సలార్ కూడా ఈ కోవకు చెందినదే.ప్రపంచవ్యాప్తంగా చిన్నపిల్లలపై ప్రస్తుతం జరుగుతున్న కొన్ని దారుణాలు చూద్దాం. 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసింది. ఫలితంగా ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైంది.

ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ ఆ దేశానికి అండగా ఉంటున్నట్టు అగ్రరాజ్యం అమెరికా కపట నాటకం ప్రదర్శిస్తూ వస్తున్నది. ఒకవైపు శాంతిమంత్రం జపిస్తూనే మరోవైపు యుద్ధాన్ని ప్రోత్సహించడంతో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. వేలాదిమంది మరణించిన విషయం మనకు తెలిసిందే. ఇక ఉక్రెయిన్‌లోని ప్రధాన నగరాలు ధ్వంసమైపోయాయి. లక్షల మంది చిన్నారులు పొరుగు దేశాల్లో వలసపక్షుల్లా జీవించాల్సిన దుస్థితి. ఈ క్రమంలో యుద్ధం చేస్తున్న రెండు దేశాలు, యుద్ధాన్ని పరోక్షంగా ప్రోత్సహిస్తున్న అమెరికా, యూరోపియన్ దేశాలు చిన్నారుల భవిష్యత్తు గురించి ఆలోచించకపోవటం బాధాకరం. మరోపక్క ఇజ్రాయెల్-గాజా మధ్య జరుగుతున్న యుద్ధం చిలికి చిలికి గాలివానలా మారింది. అక్కడ జరుగుతున్న నరమేధం అంతాఇంతా కాదు. పది నెలల్లోనే 40 వేలమందికి పైగా మరణించారు. వారిలో మూడొంతులకు పైగా చిన్నారులే ఉండటం గమనార్హం. యుద్ధాల వల్ల ఎక్కువగా నష్టపోయేది ఎవరనేది దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. ఆహారం దొరక్క గాజాలోని పిల్లలు గడ్డి, మన్ను తింటుండటం మానవజాతికే సిగ్గుచేటు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు ఆపకపోవడం, ఐరాస కూడా చేష్టలుడిగి చేతులెత్తేయడంతో గాజా మనుగడే ప్రశ్నార్థకంగా మారింది.కక్షతో సాధించలేనిదాన్ని క్షమాభిక్షతో సాధించాలని, కత్తితో ఛేదించలేనిదాన్ని కరుణతో ఛేదించాలని పెద్దలు అంటారు.

రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయెల్, పాలస్తీనా, నైజీరియా, జర్మనీ, లిబియా.. ఇలా ఏ దేశమైనా సరే పిల్లలే ఉంటారు. పిల్లలు లేని ప్రపంచాన్ని ఊహించగలమా?పిల్లల రంగురంగుల ప్రపంచాన్ని, స్వేచ్ఛగా ఎగరాల్సిన వారి బాల్యాన్ని మనమే చిదిమేస్తున్నాం. రెక్కలు తెంచేస్తే వారు ఎలా ఎగరగలుగుతారు? యుద్ధాలు, హింసాత్మక ఘటనల ద్వారా బాల్యాన్ని అణచివేస్తే, చిదిమివేస్తే వారి బాల్యం తాలూకు జ్ఞాపకాలు వారిని ఎటువైపు నడిపిస్తాయి? పెరిగి పెద్దయ్యాక వారు ప్రతీకారం కోరుకోరా? ఒకవేళ అదే కనుక జరిగితే ప్రపంచంలో శాంతి, సామరస్యాలు ఎలా వెల్లివిరుస్తాయి? భవిష్యత్తులో శాంతియుత సమాజాన్ని ఎలా ఆశించగలం? నేటి పిల్లలే రేపటి పౌరులు. మనం ప్రస్తుతం తప్పులు చేసి, వారికి బాల్యంలో శాంతియుత సమాజాన్ని అందించకుండా.. భవిష్యత్తులో వారి నుంచి శాంతియుత సమాజాన్ని ఆశించగలమా? ఓ హిట్లర్ సృష్టించిన నరమేధం చరిత్ర గతినే మార్చేసింది. మరో హిట్లర్‌లా ప్రవర్తిస్తున్న ప్రస్తుత పాలకుల ఏలుబడిలో యుద్ధ వాతావరణంలో పెరుగుతున్న పిల్లలు భవిష్యత్తులో మరో హిట్లర్‌లా మారితే ఈ ప్రపంచం మనుగడ సాగిస్తుందా? నిత్యం బాంబు పేలుళ్ల మధ్య గడిపిన బాల్యం హింస వైపు మళ్లదని ఎవరైనా హామీ ఇవ్వగలరా?ఎవరు ఎటుపోతేనేం మనం సురక్షితంగా ఉన్నామని అనుకోవడం సరికాదు. యుద్ధాల్లో చనిపోయిన, గాయపడిన పిల్లల్ని తల్చుకుంటూ వారి తల్లిదండ్రులు పడే ఆవేదనను అర్థం చేసుకోకపోతే సాటి మనుషులుగా మనం ఎందుకున్నట్టు? ఒంటికి తగిలిన గాయం మానుతుంది కానీ, మనసుకు తగిలిన గాయం అంత త్వరగా మానదు.

నేడు మనసు విరిగిన బాలల వల్ల భవిష్యత్తులో మరిన్ని యుద్ధాలు జరిగితే అందుకు బాధ్యత వహించాల్సింది మనమే. మనం వారికి ఎలాంటి భవిష్యత్తును ఇస్తున్నామనేది ఇప్పటికైనా ఆలోచించాలి.'చిన్నారులు సామూహికంగా కలుసుకుంటారు అనంత విశ్వసాగర తీరంలో పైన గగనం దిగువ అలల అలజడిలో కడలి పిల్లలెప్పుడూ ఆడుతూ, పాడుతూ నవ్వుతూ, నర్తిస్తూ పోగవుతారు తీరంలోని ఇసుకతో గూళ్లుకట్టి ఆటలాడుతారు గవ్వలతో సాగరంలో ఎండుటాకులనే పడవలుగా వదిలి నవ్వుతుంటారు చిన్నారులు ఆడుకుంటారు అనంత విశ్వసాగర తీరంలో'అంటూ రంగుల బాల్యాన్ని వర్ణించాడు విశ్వకవి రవీంద్రుడు.

పిల్లల ముఖంలో ఎప్పుడూ ఆనందాన్నే కోరుకుందాం. ఎలాంటి అలజడి లేని సమాజాన్ని వారికి కానుకగా ఇవ్వడానికి మనవంతుగా ప్రయత్నం చేద్దాం. ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో, ఎక్కడ జ్ఞానం స్వేచ్ఛాయుతంగా ఉంటుందో అలాంటి సమాజాన్ని నిర్మించి పిల్లలకు అందిద్దాం.

# తెలంగాణ తొలి విప్లవ ఉద్యమ జ్వాల..దొడ్డి కొమరయ్య






తరతరాల పోరాట చరిత్రలో ఎంతోమంది సమిధులయ్యారు ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి గొప్ప చరిత్ర ఉంది . భూమికోసం భుక్తి కోసం పేదవాడి విముక్తి కోసం భూ పోరాటాలు జరిగాయి . ఒకవైపు భూ పోరాటం మరోవైపు ఆధిపత్యం వివక్షత వెట్టి చాకిరి పైన ఆత్మగౌరవం కోసం తిరుగుబాట్లు జరిగాయి. తెలంగాణ సాయుధ పోరాటం కూడా వివక్షత తిరుగుబాటు తోటే ప్రారంభమైంది ఉద్యమాలన్నీ బహుజనుల తిరుగుబాటు తోటే ప్రారంభమైనవి. తెలంగాణ తిరుగుబాటు పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ది ఒక చరిత్ర . ఆధిపత్యానికి, అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన 'తెలంగాణ సాయుధ పోరాటం' మిగతా ప్రపంచ పోరాటాల కంటే భిన్నమైనది. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. ఈ స్ఫూర్తే నియంత పోకడలను నిలువరించడానికి అవసరమైన భావజాలాన్ని అందించింది. అన్యాయం శృతి మించితే ఆయుధాలను ఎత్తించి, ధిక్కార స్వరాలై నిలదీసేలా చేసింది. నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంతో ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలనుకున్న మిలిటరీ పాలనకు ఎదురొడ్డి 4 వేల మంది కార్యకర్తలు అమరులైనారు. ఆ కోవలో అమరుడై, తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చినవారే దొడ్డి కొమురయ్య. భూ సమస్యలపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగే విధంగా చేసింది. తెలంగాణ ప్రజలను చైతన్య పరిచింది. బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా అన్న బడుగు జీవుల చేత ఆయుధాలు పట్టించింది. అప్పటి నల్లగొండ జిల్లా జనగామ తాలూకాలోని విస్నూరు గ్రామంలో రాక్షతత్వానికి నిలువెత్తు నిదర్శనం అయినా విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి, అతని కొడుకు బాబుదొర వీరి ఆగడాలు అంతాఇంతా కాదు. 60 గ్రామాలకు అధిపతి ఈ నరరూప రాక్షసుడు నిజాంకు తొత్తులుగా ఉన్న దొరలు, పటేళ్లు, పట్వారీలు గ్రామాల్లో ప్రజలపై చేయని అఘాయిత్యం లేదు. విస్నూరు దగ్గరలో ఉన్న కడవెండి గ్రామాల రామచంద్రారెడ్డి తల్లి జానమ్మ జాగీర్దార్ కడవెండి ఊరులో దొరసాని చేసిన ఆగడాలు తక్కువ ఏమి కాదు. 20 ఎకరాలు కూడా లేని జానమ్మ దొరసాని అనతికాలంలో ఊరును అంత తన గుప్పిట్లో పెట్టుకుంది. జానమ్మ దొరసాని ప్రజల చేత దొర అని పిలిపించుకునేది. ఈ అణచివేత నుండి 1944 ఆంధ్ర మహాసభ ఏర్పాటు, తెలంగాణ ప్రాంతం అంతా ఆంధ్ర మహాసభ నాయకత్వంలో గుండెలు మండి గ్రామాల్లో ప్రజలు ఒడిసెల, గుప్తలు, మహిళలు, కారంపొడి సంఘాన్ని ఏర్పరుచుకున్నారు. సంఘం అండతో గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం ఉద్యమబాట పట్టారు. పన్నులు కట్టేది లేదని తిరుగుబాటు చేశారు. ఇది చూసిన దొరలు ఉద్యమాన్ని అణచడం కోసం అనేక ప్రయత్నాలు చేసే వారు. కడవెండి గ్రామస్థులు అయినా దొడ్డి కొమురయ్య, అన్న దొడ్డి మల్లయ్య గ్రామంలో గొల్ల, కురుమల నాయకుడు. దొరసాని వెట్టికి గొర్రెలను ఇవ్వద్దని గొర్ల కాపర్లను చైతన్యపరిచాడు. దొడ్డి మల్లయ్యతో పాటు అదే గ్రామానికి చెందిన మంగలి కొండయ్య, నరసయ్య ఎర్రం రెడ్డి మోహన్ రెడ్డి, నల్ల నరసింహులు అప్పుడున్న సంఘంలో చేరి గ్రామ నాయకులు అయినారు. ఇది మింగుడుపడని జానమ్మ దొరసాని వీళ్లను హతమార్చాలని పన్నాగం పన్నింది. ఈ కార్యక్రమంలో దొరసాని ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు అంతా నిరసన ప్రదర్శన చేయాలని సంఘం నిర్ణయించింది.

1946 జులై 4 సంఘం పిలుపు అందుకొని కడవెండి గ్రామంలో ప్రజలు అంతా వీధుల గుండా ప్రదర్శన చేశారు. అప్పటికి దొరసానికి అండగా వచ్చిన విస్నూరు రామచంద్రారెడ్డి రౌడీలతో 40 మంది వచ్చారు. ప్రజలంతా ఏకమై కర్రలు, బడిశెలు, గునపాలు అందుకుని గుండాలను తరిమికొట్టారు. కోదూరు దొర నరసింహారెడ్డి నాయకత్వం గడి నుండి ఎలాంటి హెచ్చరికలు లేకుండా కాల్పులు జరిపారు. కడుపులోకి తూట దిగడంతో కొమురయ్య అక్కడికక్కడే నేలకొరిగాడు. కొమురయ్య అన్న మల్లయ్య కాలుకు తూట దూసుకుపోయింది. లక్ష్మీనరసయ్య కొండయ్యలకు గాయాలయ్యాయి. కొమురయ్య మరణం చుట్టు పక్కల గ్రామాల ప్రజల్లో ఆగ్రహాన్ని రగిల్చింది. వేలాది మంది ప్రజలు ఎక్కడికక్కడ సంఘం అండతో గ్రామాలలో దొర గూండాలను తరిమికొట్టారు. కొమురయ్య బలి దానం తెలంగాణ సాయుధ పోరాటానికి పురుడు పోసింది. సంఘం పిలుపుతో ప్రజలు సాయుధ మార్గం పట్టారు. కొన్ని ప్రాంతాలకు దేశ్‌ముఖ్‌లు ఉంటూ ప్రజలను రాచి రంపాన పెట్టినా దొరలను, వారి ఆధిపత్యాన్ని కూలదోశారు. ఈ పోరాటంలో 4 వేల నుంచి 5 వేల మంది అమరులయ్యారు. తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన అమర వీరులను గుర్తించి, వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు అందించే ట్యాంక్ బండ్‌పై విగ్రహం పెట్టారు . వీరుల త్యాగాల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చే విధంగా మేధావులు కవులు, కళాకారులు, సామాజిక శక్తులు, ప్రగతిశీల శక్తులు ఒత్తిడి తీసుకు రావాల్సిన అవసరం ఉంది. అప్పుడే దొడ్డి కొమురయ్యతో పాటు సాయుధ పోరాట అమరుల అందరికీ నిజమైన నివాళి

దొడ్డి కొమురయ్య మూడు ఏప్రిల్ 1927లో ప్రస్తుత జనగామ జిల్లా దేవరుప్పల మండలంలో ని కొడవండి గ్రామంలో జన్మించారు . 4 జూలై 1946లో జరిగిన దొరల కాల్పుల్లో తొలి అమరుడయ్యాడు . తెలంగాణ పల్లెల్లో దొరడ ఆగడాలకు తిరుగుబాటు చేసిన తొలి మహిళ వీరనారి చాకలి ఐలమ్మ గా మనమందరం చెప్పుకుంటున్నాం. చరిత్ర కు ఎక్కని అమరులు ఎంతోమంది తెలంగాణ అస్తిత్వ పోరాటం కోసం అమరులైనారు.

**( నేడు 76 వ వర్ధంతి సందర్భంగా వ్యాసం )**

**అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**

# వివాదంలో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'





గంధం మొక్క ఎక్కడ పెరిగినా దానికి దాని పరిమళం మారదు. పేరు మారినా మారదు. అలాంటప్పుడు ఒక బాధితురాలికి 'జానకి' అనే పేరు పెట్టడమే ఎందుకు సెన్సార్ బోర్డుకు సమస్యగా మారింది? కలం, కెమెరా, కథ ఇవన్నీ సమాజాన్ని ప్రతిబింబించే సాధనాలు. వాటిపై మతపు భావోద్వేగాల ముసుగులో సంకెళ్లు వేసే ప్రయత్నం జరిగింది. "జానకి వర్సెస్ కేరళ హైకోర్టు" సినిమా చుట్టూ అల్లుకున్న వివాదం.భావ వ్యక్తీకరణపై తలెత్తిన నిబంధనల యుద్ధం.

సాహిత్యం, చలనచిత్రం, నాటకం వంటి కళారూపాలు సమాజానికి ప్రతిబింబాలు మాత్రమే కాదుబీ అవి సమాజాన్ని ప్రశ్నించే, దిశానిర్దేశం చేసే సామర్థ్యం కలిగిన శక్తులుగా నిలుస్తాయి. చలనచిత్రం వాస్తవాలను కళ్ళకు కట్టినట్టు చూపే ఒక సామూహిక మాధ్యమం. అలాంటి మాధ్యమాన్ని నియంత్రించాలన్న ప్రయత్నం ఎప్పటికప్పుడు వివాదాలకు దారితీస్తూ వస్తోంది. మలయాళ చలనచిత్రం "జానకి వర్సెస్ కేరళ హైకోర్టు"పై కేంద్ర సెన్సార్ బోర్డు చూపిన నిర్బంధం ఇటీవలి కాలంలో మన దేశంలో పెరుగుతున్న అభివ్యక్తి స్వేచ్ఛపై దాడుల యొక్క ఉదాహరణగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక టైటిల్ వివాదం కాదు. ఇది సామాజిక న్యాయం, ధర్మం, శాస్త్రీయ కళాపరంపర, భావప్రకటన హక్కు మధ్య నడుస్తున్న అపార్థాల యుద్ధం.ఒక అత్యాచార బాధితురాలు న్యాయపోరాటానికి దిగిన కథాంశాన్ని ప్రధానంగా తీసుకుని రూపొందించిన ఈ సినిమా టైటిల్‌లో "జానకి" అనే పేరు వాడటమే సెన్సార్ బోర్డుకు వ్యతిరేకంగా కనిపించింది. ఇది తటస్థంగా చూసినపుడు చిన్ని విషయంలో పెద్దగా స్పందించడం లాగా అనిపించొచ్చు. కానీ అది అంత తేలికైన విషయం కాదు. "జానకి" అనే పేరుపై అభ్యంతరం చెప్తూ ఆ పేరు ఓ దేవతానిది, ఓ పౌరాణిక పాత్రనిది, కావున దానిని చిత్రంలోని ఒక బాధితురాలికి ఉంచటం సరికాదని బోర్డు భావించడం గమనార్హం. ఇది ఒక విధంగా దేవతల్ని సాధారణ జీవన అనుభవాల నుండి విభజించే ప్రయత్నం మాత్రమే కాదు, దేవతల పేర్లను 'శుద్ధ' పరిమితులకు లోబరచాలన్న దురాలోచన. ఇది దేవతల పట్ల గల భక్తిని హక్కుల్ని హరించేందుకు వాడే మత మూఢనమ్మకాలుగా మార్చే దిశగా ముందడుగు."గులాబీని ఏ పేరుతో పిలిచినా దాని వాసన మారదు" అన్న శెక్‌స్పియర్ ఉవాచ మరి ఇక్కడ వర్తించదా? పేరు రూపంలో దేవతా భావనను మూసివేయాలన్న అహం, మనిషి వేదనను పరిమితులలో పెడతామని భావించే ధోరణి నేటి నియంత్రణ దృక్కోణానికి నిదర్శనం. టైటిల్‌లో ఉన్న "కేరళ హైకోర్టు" అనే పదంపై కాదు, "జానకి" అనే పేరుపై అభ్యంతరం రావడమే ఇందుకు స్పష్టతనిస్తుంది. ఇది మన దేశంలో పెరుగుతున్న సంస్కృతి వ్యతిరేకత, భావన స్వాతంత్ర్యానికి ఎదురుగా నిలిచిన గోడల పరంపర.ఈ చిత్రం విషయంలో మరొక ముఖ్యమైన అంశం ఏమంటే సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సెన్సార్ బోర్డు) వ్యవహార శైలి. సాధారణంగా కొన్ని సన్నివేశాల్ని తొలగించాలని, కొన్ని పదాల్ని మార్చాలని సూచించడం వరకే వ్యవహారం పరిమితమవుతుంది. కానీ ఇక్కడ మాత్రం టైటిల్‌ను మార్చమని, అంతేకాదు, ప్రధాన పాత్రధారి పేరు మార్చాలని చెప్పడం, అది కూడా ఒక పౌరాణిక పాత్రను వాడారని వివరణతో కూడిన ఆదేశం ఇవ్వడం అసహనంగా ఉంది. ఇది కేవలం ధార్మిక గీతలను కాపాడే ప్రయత్నంగా కాదు, కథలపై ఉన్న సృజనాత్మక హక్కును, కళాపరమైన స్వేచ్ఛను అడ్డుకునే వ్యవస్థగా మారిపోతోంది. ముఖ్యంగా ఒక బాధితురాలి జీవన పోరాటాన్ని ఆధారంగా తీసుకుని రూపొందించిన చిత్రాన్ని ఆలస్యపరచడం వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం ఏమిటన్నది ప్రశ్నించదగిన విషయం.మన సినీ చరిత్రను తిరగదీసినపుడు సీత, రామ, కృష్ణ, కౌసల్య వంటి అనేక పురాణ పేర్లు టైటిల్స్‌గా వాడబడ్డాయి. వాటిపై ఎప్పుడూ పెద్దగా వ్యతిరేకతలు కనిపించలేదు. 'సీత గీత', 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు', 'రాముడే రావణుడైతే', 'కృష్ణార్జున యుద్ధం', 'కృష్ణా గారికి దొంగతనం వచ్చిందంట', 'అల్లరి రాముడు' వంటి టైటిల్స్ గమనిస్తే, పురాణ గాథల పేర్లు ప్రజల మధ్య యథేచ్ఛగా వినియోగంలో ఉన్నాయని స్పష్టమవుతుంది. అలాంటప్పుడు "జానకి" అన్న పేరు పెట్టినందుకు సెన్సార్ బోర్డు ఈ స్థాయిలో అభ్యంతరం చెప్పడమంటే, అది మూఢనమ్మకాలకు హెూరుమీరే రక్షణగా మాత్రమే కాదు, కళాత్మకతపై వేసిన సంకెళ్లుగా కూడ చూడాలి.ఇక్కడ న్యాయవ్యవస్థ పాత్ర ప్రస్తావించదగ్గది. ఈ కేసు విచారణలో "జానకి అని పేరు పెడితే తప్పేమిటి?" అని ధర్మాసనం అడిగిన ప్రశ్న ఆలోచనాత్మకంగా నిలిచింది. అది కేవలం ఓపికతో కూడిన ప్రశ్న మాత్రమే కాదు భావప్రకటన హక్కును గుర్తుచేసే వేదాంతాత్మక ప్రశ్న కూడా. ఒక పేరును ఎవరైనా వాడవచ్చు. వ్యక్తి పేరు రూపంలో నైతికతను కట్టుబట్టి, పాత్రలు ఎలా ఉండాలో నిర్ణయించడం సమాజపు, ప్రభుత్వాల అధికారానికి చెందదన్న విషయాన్ని ఈ ప్రశ్న పదిలంగా తెలియజేస్తుంది.అంతేగాక, కేంద్రం తరపున న్యాయస్థానంలో 'దేవతల్ని కించపరచవద్దు' అన్న వాదనను వినిపించడం, మత స్వేచ్ఛను రాజ్యాంగబద్ధంగా నిశ్చయించిన దేశంలో ఎంత దారుణమైన పరిణామమో కూడా సూచిస్తుంది. దీని వెనుక ఉన్న అసలైన అజెండా కళా ప్రదర్శనల్ని మత ముసుగులో బంధించడమేనా అన్నదే ఇప్పుడు చర్చనీయాంశం. నిర్మాతలు చెప్పినట్టు సినిమాలో మతపరమైన ప్రస్తావనలేదని ఉన్నపటికీ ఈ విధంగా వ్యవహరించడం కళా ప్రాపంచికతను, సమాజ విశ్లేషణ స్వేచ్ఛను వంచించడమే.ఇక్కడ మరో కీలకమైన అంశం సినిమా విడుదల తేది. జూన్ 20న విడుదల కావాల్సిన చిత్రాన్ని నిరవధికంగా నిలిపివేయడం వల్ల నిర్మాత, నటీనటులు, దర్శకుడు, పంపిణీదారులు, థియేటర్లు అన్నింటిపైనా ఆర్థిక భారం పడింది. సినిమా కేవలం ఒక అభిప్రాయ వ్యక్తీకరణ మాధ్యమమే కాదు అది ఒక పరిశ్రమ. అక్కడ వేలాది మందికి ఉపాధి ఉంది. ఆ రంగాన్ని కేవలం మానసిక పరిశీలనకే పరిమితం చేయడం కన్నా, దాని ఆర్థిక స్వరూపాన్ని, న్యాయ పరిధిలో ఉన్న హక్కుల్ని గుర్తించి వ్యవహరించాలి.ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికర అంశం మలయాళ సినీ పరిశ్రమ మొత్తం బోర్డు తీరుపై మండిపడుతున్నది. కానీ ఈ చిత్రంలో నటించిన కేంద్ర మంత్రి సురేశ్ గోపీ మాత్రం ఈ వివాదంపై ఇప్పటివరకు స్పందించకపోవడం విమర్శలకు దారితీసింది. ఇది కేవలం ఆయన వ్యక్తిగతం కాదు ప్రభుత్వ పాలనపట్ల ఉన్న నిస్సత్తువల అభ్యాసాన్ని సూచించే అంశం. ఒక ప్రజాప్రతినిధి, ఒక నటుడిగా ఆయన స్పందించాల్సిన సమయంలో, ఆయన మౌనం తన హెూదాకు వ్యతిరేకంగా నిలబడినట్టయింది.ఇవన్నీ కలిపి చూస్తే "జానకి వర్సెస్ కేరళ హైకోర్టు" వివాదం దేశవ్యాప్తంగా పెరిగిపోయిన 'మనోభావాల రాజకీయాన్ని' బహిరంగంగా బయటపెడుతున్న దారుణ ఉదాహరణ. 'మనోభావాలు దెబ్బతిన్నాయి' అనే మేఘవాక్యం ఇప్పుడు ఒక అణువాయుధంగా మారింది. దాన్ని వాడుకుంటూ ఏదైనా అభ్యంతరంగా ఉన్నదని వాదించడానికి ఉపయోగపడుతోంది. కానీ ఈ మనోభావాల వెనుక ఉన్న అసలైన అర్థం ఏమిటి? ఎవరి మనోభావాలు? ఎందుకు అవే దెబ్బతింటున్నాయి? బలవంతులు దెబ్బతిన్నట్టు మాట్లాడటం, బలహీనులను కట్టిపడేయడానికే ఈ అభ్యంతరాలా?ఈ తంతువు మొత్తాన్ని గమనిస్తే %-% మన దేశంలోని సంస్కృతీ పరిరక్షణ పేరుతో భావప్రకటన స్వేచ్ఛపై నిత్యం పెరుగుతున్న ముప్పు స్పష్టంగా కనబడుతుంది. ఇది గోప్యంగా చేసే నియంత్రణ కాదుబీ స్పష్టంగా కళలపై, స్వేచ్ఛలపై జరుగుతున్న దాడి. టైటిల్‌కు పేరు మార్చమని చెప్పడం వెనుక ఉన్నది కేవలం పేరుపై అభ్యంతరం కాదు కథను వాడుకునే హక్కును మూసివేయాలన్న ఉద్దేశ్యం. ఇది అభ్యుదయ సమాజానికి అంగీకారమైన ధోరణి కాదు.ఈ నేపథ్యంలో మనం తెలుసుకోవాల్సింది కథలు దేవతలవు కావు, దేవతలు కథలవుతారు. జానకి అనే పేరు ఒక సాధారణ భారతీయ మహిళకు సాధారణంగా వినిపించే పేరు. అది సీతగా ఉన్నదంటే సాక్షాత్తుగా పౌరాణికతను పిలుస్తుందని భావించడం, ఒకే సమయంలో పురాణాల్ని శాసించి, అదే సమయంలో సామాజిక వాస్తవాల్ని నిర్మూలించాలన్న సంక్షోభాత్మక ఆలోచనకు సంకేతం. ఇది కేవలం ఒక చిత్రం విషయంలో కాదు ఇది కళాపరమైన మేధస్సుకు వేలు కట్టే యత్నం. ఆ వేలు వెనుక ఉన్నదీ మనం మెచ్చిన సాంప్రదాయాలే అయితే అవి నిజంగా మనకీ కావాలా అన్న ప్రశ్నను మనం నిత్యం అడుగుతూ ఉండాలి. అభ్యుదయ సమాజం అలా ముందుకు సాగుతుంది. అసలైన సెన్సార్ అనేది వ్యక్తి చిత్తంలో ఉండాలిబీ ప్రభుత్వపు బోర్డు మీద కాదు.

**-సహాయ మీడియా**
**63011812851**

## నీ తోటివాడూ నీలాంటివాడే

**భక్తి**



సంపన్నుడైన ఒక బాటసారి కొండదారిలో ఒంటరిగా ప్రయాణిస్తున్నాడు. అతని దగ్గిర డబ్బు, నగలు ఉన్న పెద్ద మూట ఉంది. అది దొంగలు దారికాచి దోచుకోవడానికి అనువైన ప్రదేశమే. కాబట్టి అతను ఆ మూటను జాగ్రత్తగా పట్టుకొని నడుస్తున్నాడు. అతను భయపడినట్టే... చెట్ల చాటు నుంచి, బండల మాటు నుంచి దొంగలు వచ్చారు. అతణ్ణి చుట్టు ముట్టారు. తీవ్రంగా కొట్టారు. అతని దగ్గర ఉన్నదంతా దోచుకుపోయారు. ఆ బాటసారి స్పృహ కోల్పోయాడు. కొద్దిసేపటికి తేరుకున్నాడు. లేవలేని స్థితిలో ఉన్న అతను సాయం కోసం అరిచాడు, అర్థించాడు. అటువైపు పలువురు పలుకుబడి ఉన్న పెద్దమనుషులు, సంఘ సేవకులుగా పేరున్నవారు, సంపన్నులు, మతాచార్యులు ప్రయాణించారు. అందరూ అతణ్ణి దాటుకుంటూ పోయారు తప్ప సహాయం చేయలేదు.

కొంతసేపటికి ఒక సాదాసీదా మనిషి చిన్న గాడిదమీద అటు వచ్చాడు. ఆ బాధితుణ్ణి చూసి, 'అయ్యో పాపం' అని జాలిపడ్డాడు. అతడికి కట్లు కట్టాడు. తన గాడిదమీద ఎక్కించుకొని దగ్గరలో ఉన్న సత్రంలోకి చేర్చాడు, వైద్యం చేయించాడు. సత్రంవారికి మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళాడు. మరుసటిరోజు వచ్చి... సత్రం వారికి చెప్పిన మొత్తం చెల్లించాడు. ఆ బాటసారిని అతని ఇంటికి తీసుకువెళ్ళాడు.

ఆ వచ్చిన వ్యక్తి ఒక సమరేయుడు. అంటే ఆ రోజుల్లో కడజాతివాడుగా, అంటరానివాడుగా పరిగణించే వ్యక్తి. అందరూ ఈ సడించుకొనే వర్గానికి చెందినవాడు. అయితేనేం... బాధలో ఉన్న తోటి కాపాడి తన ఔన్నత్యాన్ని చాటుకున్నాడు. "సాటివాడు శత్రువు కాదు. తోటివాడు తోడేలూ కాదు. వారూ మనలాంటి మనుషులే అని భావించి, ప్రేమించడం నేర్చుకోవాలి. ఎంత సంపద ఉన్నా, అధికారంలో ఉన్నా, జాతిపరంగా ఉన్నతులమని భావించేవారైనా... వారెవరూ గొప్పవారు కాదు. తోటివారికి సాయం చేసేవారు పేదలైనా, నిమ్నవర్గాలవారైనా ఉన్నతులే" అంటూ తన చుట్టూ చేరిన ప్రజలకు ఏసు క్రీస్తు చెపిన్పన కథ ఇది. 'మనల్ని మనం ప్రేమించుకోవడంలో విశేషం ఏముంది? మనల్ని మనం ఎంతగా ప్రేమించుకుంటామో మన చుట్టుపక్కలవారిని కూడా అలాగే ప్రేమించాలి' అనేది బైబిల్ సారాంశం.




# బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తాం: అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ-నవభూమి:** బీహార్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పుకు ఆమ్ ఆద్మీ పార్టీ మంచి ఆప్షన్‌గా ఉంటుందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ క్రమంలో వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీపై ఆధారపడకుండా ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ఐఎన్‌డీఐఏ కూటమి లోక్‌సభ ఎన్నికలకే పరిమితం అని, అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ స్వతంత్రంగా పాల్గొంటుందని ఆయన వెల్లడించారు.

**కాంగ్రెస్ గురించి..**

కాంగ్రెస్ గురించి ఆయన సమాధానమిస్తూ, మాకు కాంగ్రెస్‌తో ఎలాంటి పొత్తు లేదన్నారు కేజ్రీవాల్. మాకు కాంగ్రెస్‌తో పొత్తు ఉంటే, వారు విసావదర్ (గుజరాత్ అసెంబ్లీ నియోజకవర్గం)లో ఎన్నికల్లో ఎందుకు పోటీ చేస్తారని ప్రశ్నించారు. మమ్మల్ని ఓడించడానికి బీజేపీ కాంగ్రెస్‌ను విసావదర్‌కు పంపిందని వ్యాఖ్యానించారు.

**రాజకీయాల్లో కలకలం**

కేజ్రీవాల్ చేసిన ఈ ప్రకటన బీహార్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు, ఆమ్ ఆద్మీ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు, బీహార్‌లోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మాత్రమే తన ఉనికిని చాటుకుంది. కానీ ఈసారి అన్ని అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగా పోటీ చేయాలనే నిర్ణయం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నిర్ణయం మహా కూటమి, %చీణూ% రెండింటికీ కొత్త సవాళ్లను తెస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 | హైదరాబాద్
శుక్రవారం
04 । జులై । 2025

## ఏఐ ఎఫెక్ట్.. 2025లో లక్షకుపైగా ఉద్యోగాల కోత



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా 2019లో మొదలైన ఈ కోతలు.. ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఈ ఏడాది కూడా వందలాది కంపెనీలు.. లక్షలాది మంది ఉద్యోగులను తొలగించాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి దిగ్గజ కంపెనీలు విడతల వారీగా లేఆఫ్స్ ప్రకటించాయి. ఖర్చుల తగ్గింపు, కంపెనీల పునర్వ్యవస్థీకరణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యాప్తి వంటి కారణాలతో ఈ ఏడాది ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా లక్షకు పైగా టెక్ ఉద్యోగాలకు కోత పడింది. దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ కూడా నిన్న వేలాది మందిపై వేటు వేసింది. ప్రధానంగా %శఏశీఇ%, గేమింగ్ యూనిట్లలో 9,100 మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు.

**మైక్రోసాఫ్ట్‌లో 9 వేల మందికి ఉద్వాసన**

వ్యయ నియంత్రణలో భాగంగా సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి భారీగా ఉద్యోగుల తొలగింపును చేపట్టింది. మొత్తం ఉద్యోగుల సంఖ్యలో 4 శాతానికి తక్కువ కాకుండా తొలగించాలని నిర్ణయించింది. దీంతో సుమారు 9 వేల మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఈ తొలగింపులు గేమింగ్ విభాగాల్లో ఉండనున్నాయి. గత 18 నెలల కాలంలో మైక్రోసాఫ్ట్ చేపట్టనున్న నాలుగో అతిపెద్ద ఉద్యోగాల కోత ఇదే కావొచ్చని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరి, జూన్ నెలల్లో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తున్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

మరోవైపు, చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ తన గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో 20 శాతం వరకు కోత విధించేందుకు సిద్ధమవుతోంది. జూలై మధ్యలో ఈ తొలగింపులు ఉండనున్నట్లు తెలిసింది. చిప్ డిజైన్, క్లౌడ్ ఆర్కిటెక్చర్, ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు లేఆఫ్స్‌కు ప్రభావితం కానున్నారు. సమర్థతను పెంచి, చిన్న బృందాలతో వేగంగా పనిచేయడమే తమ లక్ష్యమని కంపెనీ నూతన సీఈవో లిప్-బు టాన్ పేర్కొన్నారు. అమెజాన్, గూగుల్, మెటా వంటి ఇతర అగ్రశ్రేణి ఐటీ కంపెనీలు కూడా ఇదే బాటలో పయనిస్తున్నాయి. అమెజాన్ తన బుక్స్, కిండిల్ విభాగాలతో పాటు పలు ఇతర టీమ్‌లలో వందమంది వరకూ ఉద్యోగులను తగ్గించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించేందుకు అమెజాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఖర్చు తగ్గింపు ప్రణాళిలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 14,000 మందిని తగ్గించాలని యోచిస్తోంది. అంటే దాదాపు 13 శాతం అన్నమాట. టెక్ దిగ్గజం ఐబీఎమ్ కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను (%×దీవీ ఘఖఎశీటటం%) తొలగించినట్లు సమాచారం. దాదాపు 8 వేల మంది ఉద్యోగులపై వేటు వేసినట్లు తెలిసింది. లేఆఫ్స్‌కు గురైన వారిలో ఎక్కువ భాగం హెచ్‌ఆర్ విభాగం నుంచే ఉన్నట్లు తెలిసింది. ఆటోమేషన్ ప్రచారంలో భాగంగా ఐబీఎమ్ ఇటీవలే హెచ్‌ఆర్ సిబ్బందిలో కొంత భాగాన్ని ఏఐ (వ్యవస్థలతో భర్తీ చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దాదాపు 200 మంది స్థానాలను ఏఐతో భర్తీ చేశారు. భారత ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ కూడా అంతర్గత పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేకపోయిన 240 మంది ఎంట్రీ-లెవల్ ఉద్యోగులను తొలగించింది. కొన్ని నెలల క్రితం ఇదే కారణంతో దాదాపు 300 మంది ఫ్రెషర్లను తొలగించడం గమనార్హం. వీరిలో చాలామంది రెండేళ్లకు పైగా నిరీక్షించి 2024 చివర్లో ఉద్యోగంలో చేరినవారే కావడం గమనార్హం. గూగుల్ కూడా తన ఆండ్రాయిడ్, పిక్సెల్, క్రోమ్ విభాగాల్లో వందలాది మందిని తొలగించింది. టిక్‌టాక్ దాని డబ్లిన్ కార్యాలయంలో 300 మందిని (10 శాతం) తొలగించింది. ఇక ఓలా ఎలక్ట్రిక్ కూడా ఐదు నెలల్లో దాదాపు వెయ్యి మందిపై వేటు వేసింది. హెచ్‌పీలో 2 వేల మందిని, సేల్స్‌ఫోర్స్ వెయ్యి మంది ఉద్యోగులపై వేటు వేశాయి. బ్లూ ఆరిజన్ ఇంజినీరింగ్ విభాగంలో వెయ్యి మందిని తొలగించింది. సిమెన్స్ 5,600 మందిపై వేటు వేసింది. టెక్ కంపెనీలు ఒకవైపు ఉద్యోగులను తొలగిస్తున్నప్పటికీ, మరోవైపు ఏఐ సంబంధిత నైపుణ్యాలు ఉన్నవారికి పెద్దపీట వేస్తున్నాయి. చాలా కంపెనీలు ఏఐ, ఆటోమేషన్, మెషిన్ లెర్నింగ్ ఆధారంగా తమ కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించుకుంటున్నాయి. దీంతో సాధారణ ఉద్యోగాలకు గండిపడుతోందని, ఏఐ ఆధారిత ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## విరిగిపడ్డ కొండచరియలు.. కేదార్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత



**రుద్రప్రయాగ్-నవభూమి:** కేదార్‌నాథయాత్రను ఇవాళ తాత్కాలికంగా నిలిపివేశారు. సోన్‌ప్రయాగ్ మార్గంలో ఉన్న మున్‌కతియా వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కేదారీశ్వరుడి దర్శనాన్ని ఆపేశారు. కొండచరియలకు శిథిలాలన్నీ ఆ మార్గంలో ఉన్న రోడ్డును పూర్తిగా బ్లాక్ చేశాయి. మున్‌కతియా స్లైడింగ్ జోన్ పూర్తిగా రాళ్లతో నిండిపోయింది. దీంతో అధికారులు కేదార్ యాత్రను బంద్ చేశారు. గౌరీకుండ్ నుంచి వస్తున్న కొంతమంది యాత్రికులు ఆ కొండచరియల్లో చిక్కుకున్నారు. వాళ్లను ఎస్డీఆర్ఎఫ్ దళానికి చెందిన సిబ్బంది రక్షించింది. సురక్షితంగా సోన్‌ప్రయాగ్‌కు తీసుకువచ్చారు. ముందు జాగ్రత్తగా కేదార్‌నాథ్ యాత్రను నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు.

## మా ఊర్లో ఉంటూ మా భాష మాట్లాడవా.. రెస్టారెంట్ యాజమానిపై దాడి..



**బెంగళూరు - నవభూమి:** మాతృభాష అంటే ప్రతి ఒక్కరికి అభిమానం ఉండాలి. ఇంట్లో, స్కూల్లో, పని చేసే చోట మాతృభాషలో మాట్లాడలని కోరుకోవడం కూడా మంచిదే. అయితే భాషాభిమానం ఉండటం ఎంత ముఖ్యమో.. దురభిమానం ఉండటం అంత చేటు. ఈమధ్యకాలంలో మన దేశంలో భాషాభిమానం పేరుతో జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం బెంగళూరులో కన్నడ మాట్లాడలేదని ఒక బ్యాంకు ఉద్యోగిపై దాడి చేసిన సంగతి తెలిసిందే. దీంతో అతన్ని బదిలీ చేశారు. ఇప్పుడు మహారాష్ట్రలో కూడా ఇలాంటి సంఘటనే వెలుగులోకి వచ్చింది. మరాఠీ మాట్లాడటం లేదని ఓ రెస్టారెంట్ యజమానిపై దాడి చేశారు కొందరు వ్యక్తులు ఆవివరాలు..మహారాష్ట్ర , థానే జిల్లాలోని మీరా భయందర్ సిటీలో ఈ సంఘటన చోటు చేసుకుంది. అక్కడ ఉన్న ఓ రెస్టారెంట్ సిబ్బంది హిందీలో మాట్లాడుతున్నారు. ఇంతలో మహారాష్ట్ర నవ నిర్మాణ సేన(ఎంఎన్ఎస్) సభ్యులు రెస్టారెంట్‌కు వచ్చారు. హిందీ మాట్లాడాలని రెస్టారెంట్ యాజమాని, సిబ్బందిని బలవంతం చేశారు. పైగా 'మా ఊర్లో ఉంటూ, ఇక్కడ వ్యాపారం చేస్తూ మరాఠీ ఎందుకు మాట్లాడరు' అని ప్రశ్నించారు. యజమాని, సిబ్బంది మరాఠీ మాట్లాడకపోవడంతో ఎంఎన్ఎస్ కార్యకర్తలు వారిపై దాడి చేశారు. రెస్టారెంట్ యజమాని వారితో మాట్లాడుతూ.. 'నేను మహారాష్ట్రలో అన్ని భాషలు మాట్లాడతారు. నేను వ్యాపారం చేస్తున్నాను. మరాఠీ మాత్రమే మాట్లాడాలంటే ఎలా కుదురుతుందని' ప్రశ్నించాడు. యజమాని అలా చెప్పడంతో ఎంఎన్ఎస్ కార్యకర్తలు మరింత కోపం తెచ్చుకున్నారు. మా ఊర్లో ఉంటూ అన్ని భాషలు ఎలా మాట్లాడతావ్ అంటూ అతడిపై దాడి చేసి.. దారుణంగా కొట్టారు. రెస్టారెంట్‌లో ఉన్న వస్తువులు కూడాపగలగొట్టారు. ఎంఎన్ఎస్ కార్యకర్తలు రెస్టారెంట్ యజమానిని చెంపదెబ్బలు కొడుతున్న వీడియో వైరల్ అయింది. ఈ దాడిపై మీరా భయందర్ ప్రాంతంలోని రెస్టారెంట్ యజమానులు, వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూసేనల పేరుతో ఈ దౌర్జన్యం ఏంటని వారు ప్రశ్నించారు. దాడులను ఖండిస్తూ ఆ ప్రాంతంలో బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో నేడు అనగా గురువారం, జూలై 3న షాపులు మూసివేశారు. మరాఠీ భాష మాత్రమే మాట్లాడాలని దాడులు చేయడాన్ని ఖండించారు. ఇదే పద్ధతి కొనసాగితే వ్యాపారాలు మూసేస్తామని హెచ్చరించారు.

ఎంఎన్ఎస్ పేరుతో మరాఠీ భాషనే మాట్లాడాలని బలవంతం చేయడంపై ప్రజలు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్ర అందరిదీ అని, అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారని అంటున్నారు. మరాఠీ భాషనే మాట్లాడాలనే ఆంక్షలు విధించడం సరికాదని అంటున్నారు. ఇలాంటి దాడులు కొనసాగితే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని ప్రజలు అంటున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

## 500 శాతం సుంకాలు విధిస్తామని అమెరికా బెదిరింపులు



**న్యూఢిల్లీ-నవభూమి:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామనే అమెరికా బెదిరింపులపై భారత విదేశాంగా శాఖ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. వాషింగ్టన్ డీసీలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తున్న దేశాలపై అమెరికా విధించబోయే 500 శాతం దిగుమతి సుంకాలపై ఆందోళనలను వ్యక్తం చేశారు. అమెరికా కాంగ్రెస్ సభ్యుడు లిండ్సే గ్రాహమ్ ప్రవేశపెట్టిన కొత్త బిల్లును దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "లిండ్సే గ్రాహామ్ ప్రతిపాదించిన బిల్లు అమెరికా కాంగ్రెస్ చర్య అయితే అది భారత ప్రయోజనాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున మేం దానిని గమనించాల్సిందే" అని జైశంకర్ పేర్కొన్నారు.

"ఇంధన భద్రతల విషయంలో భారత్‌కు ఉన్న ప్రయోజనాలను మేము ఆయనకు (గ్రాహమ్) స్పష్టంగా వివరించాం... ఈ సమస్య ఎదురైనప్పుడు తగిన విధంగా స్పందిస్తాం" అని ఆయన అన్నారు. అమెరికా రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ ఇటీవల ఏబీసీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ:. "రష్యా నుంచి ఉత్పత్తులు కొంటూ ఉక్రెయిన్‌కు సహాయం చేయకుంటే అప్పుడు మీ ఉత్పత్తులపై 500 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తాం" అని చెప్పారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లును ఆమోదించినట్లు గ్రాహమ్ వెల్లడించారు. ఈ బిల్లుకు ఇప్పటికే 84 మంది సెనేటర్లు సంతకం చేశారు.

**భారత్‌పై ప్రభావం ఎలా ఉంటుంది?**

ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలైన తర్వాత.. ఆ దేశంపై అమెరికా, పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో రష్యా చమురుకు డిమాండ్ తగ్గిపోవడంతో తక్కువ ధరకే విక్రయించడానికి రష్యా ముందుకొచ్చింది. ఈ చమురును రాయితీపై భారత్ దిగుమతి చేసుకుంటోంది. మే 2025 నాటికి, రోజుకి 1.96 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురును భారత్ దిగుమతి చేసుకుంది. ఈ మార్పుతో రష్యా చమురు, భారత మొత్తం ముడి చమురు దిగుమతుల్లో 1 శాతం నుంచి 44 శాతానికి పెరిగింది. ఇది అమెరికాకు అత్యంత ఆందోళనకర విషయం కావచ్చు.

కాగా, దీనిపై విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందిస్తూ.. "భారత్-అమెరికా సంబంధాల విషయంలో మేమే నిర్ణయం తీసుకుంటాం.. పాకిస్థాన్ కాదు" అని పేర్కొంటూ ఇటీవల భారత్ పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాగా, ఈ బిల్లు అమెరికా పార్లమెంటులో మ దారి తీసే అవకాశమున్నా, భారత్ మాత్రం తన జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రతల విషయంలో స్పష్టమైన దృక్కోణాన్ని చూపించింది. అమెరికా సరైన దౌత్యపరమైన మార్గాన్ని ఎంచుకుంటుందా? లేక వాణిజ్య యుద్ధానికి దిగుతుందా? అనేది త్వరలో తేలనుంది.

## డెలివరీ బాయ్‌నంటూ ఇంట్లో దూరి అత్యాచారం



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో మహిళల రక్షణకు ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా లాభం లేకుండా పోతుంది. నెలల వయసున్న పసి పిల్లలు మొదలు కాటికి కాళ్లు చాపిన 90 ఏళ్ల వృద్ధురాలి వరకు ఎవరిని వదలడం లేదు. కామంతో కళ్లు ముసుకుపోయి ప్రవర్తిస్తున్నారు. తాజాగా కోల్‌కతాలో లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ వ్యవహారం దేశాన్ని కుదిపేసింది. ఇక తాజాగా మరో దారుణం వెలుగులోకి వచ్చింది. కొరియర్ బాయ్ పేరు చెప్పి బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించి.. మహిళపై అత్యాచారం చేశాడో వ్యక్తి. పైగా ఆమె మొబైల్లోనే సెల్ఫీ దిగి మళ్లీ వస్తానంటూ హెచ్చరించి అక్కడ నుంచి వెళ్లిపోయాడు. ఈ దారుణ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితురాలు మహారాష్ట్ర పుణెలోని ఓ పాష్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటుంది. ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తుంది. ఈక్రమంలో బుధవారం రాత్రి 7.30 గంటలకు నిందితుడు డెలివరీ బాయ్‌నంటూ మహిళ నివాసం ఉండే ప్లాట్ దగ్గరకు వచ్చాడు. బ్యాంక్ నుంచి మీకు కొరియర్ వచ్చిందని చెప్పాడు. బాధితురాలి మొబైల్ నంబర్‌కి ఓటీపీ వస్తుంది.. అది చెప్పమని అడిగాడు. దీంతో బాధితురాలు తన మొబైల్‌లో ఓటీపీ చెక్ చేయడం కోసం లోపలికి వెళ్లింది. ఇదే అవకాశంగా భావించిన ఆ వ్యక్తి ఇంట్లో దూరి ఆమెపై అత్యాచారం చేశాడు. ఆతర్వాత ఇంటి నుంచి వెళ్తూ బాధితురాలి మొబైల్‌లో సెల్ఫి దిగి.. మళ్లీ కలుద్దాం అని మెసేజ్ పెట్టి వెళ్లాడు. అయితే నిందితుడు బాధితురాలి మీద కెమికల్ స్ప్రే చేసి.. ఆమె స్పృహ కోల్పోయేలా చేసి.. ఆ తర్వాత అత్యాచారానికి ఒడిగట్టి ఉంటాడని భావిస్తున్నారు. సుమారు గంట పాటు ఆమె స్పృహ కోల్పోయిందని తెలిసింది. రాత్రి 8.30 ప్రాంతంలో బాధితురాలికి మెలకువ రావడంతో.. జరిగిన దారుణం గురించి తన బంధువులకు సమాచారం అందించింది. వారు వెంటనే పోలీసులకు తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. బాధితురాలు నిందితుడిని గుర్తించే స్థితిలో లేదు. దీంతో పోలీసులు ఆ ప్రాంతంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడి ఆచూకీ గుర్తించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. బాధితురాలికి ఓ సోదరుడు కూడా ఉన్నాడని.. అతడు పని నిమిత్తం బయటకు వెళ్లాడని.. ఆ సమయంలోనే ఈ దారుణం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. ఒంటరిగా ఇళ్లల్లో ఉండే మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలని.. ప్రతి ఒక్కరిని నమ్మవద్దని.. పూర్తిగా తెలుసుకున్న తర్వాతే ఎవరినైనా ఇంట్లోకి అనుమతించాలని.. ఏమాత్రం అనుమానాస్పదంగా ఉన్నా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## వారసుడిని నిర్ణయించే హక్కు పూర్తిగా దలైలామాకే ఉంది : భారత్



**న్యూఢిల్లీ-నవభూమి:** దలైలామా వారసుడి ఎంపికను బీజింగ్ ఆమోదించాలన్న చైనా డిమాండ్‌పై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేసింది. దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం టిబెటన్ ఆధ్యాత్మిక నాయకుడు తప్ప మరెవరికీ లేదని పేర్కొంది. ఈ మేరకు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజుజు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'దలైలామా స్థానం టిబెటన్లకు మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ అత్యంత ముఖ్యమైనది. తన వారసుడిని నిర్ణయించే హక్కు దలైలామాకే ఉంది' అని ప్రకటనలో పేర్కొన్నారు.

కొత్త దలైలామాను ఎన్నుకుంటామని చేసిన చైనా చేసిన వ్యాఖ్యలపై 14వ టిబెటన్ బౌద్ధ ఆధ్యాత్మిక గురువు దలైలామా టెన్జిన్ గ్యాట్సో అలియాస్ లామా థోండుప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. 15వ దలైలామా ఎంపిక 600 సంవత్సరాల పురాతన బౌద్ధ సంప్రదాయాల ఆధారంగానే జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తన ట్రస్ట్ గాడెన్ ఫోడ్రాంగ్ తీసుకుంటుందని.. ఇందులో చైనా పాత్ర ఏం ఉండదని స్పష్టం చేశారు. దలైలామా 90వ పుట్టినరోజు నాలుగు రోజుల ముందు ప్రారంభమైన టిబెటన్ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దలైలామా ఈ వ్యాఖ్యలు చేశారు.

**జోక్యం చేసుకునే హక్కు ఎవరికీ లేదు..**

దలైలామా విడుదల చేసిన ఓ ప్రకటనలో బౌద్ధ సంప్రదాయాల ఆధారంగా తదుపరి దలైలామాను గుర్తించే హక్కు గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని అన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకునే హక్కు మరెవరికీ లేదని స్పష్టం చేశారు. దలైలామా సంస్థను కొనసాగించాలని ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న టిబెటన్లు, టిబెటన్ బౌద్ధుల నుంచి నాకు వివిధ మార్గాల ద్వారా సందేశాలు వచ్చాయని.. దలైలామా సంస్థను కొనసాగించాలని తాను ధ్రువీకరిస్తున్నానన్నారు. తన తర్వాత దలైలామా సంస్థ కొనసాగుతుందని స్పష్టం చేశారు. గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్ టిబెటన్ బౌద్ధ సంప్రదాయాల అధిపతులు, దలైలామాల వంశానికి సమగ్రంగా అనుసంధానించబడిన, ప్రమాణం చేసిన నమ్మకమైన ధర్మ పరిరక్షకులను సంప్రదిస్తుందని చెప్పారు. ఇది సంప్రదాయం.. ప్రకారం శోధన, గుర్తింపు ప్రక్రియను పూర్తి చేస్తుందని తెలిపారు.

**చైనాలో జన్మించిన వ్యక్తి వారసుడు కాలేడు**

దలైలామా తన వారసుడు చైనా వెలుపల జన్మించాలని అన్నారు. బీజింగ్ నుంచి ఎంపిక చేసిన వ్యక్తిని ఎవరినైనా తిరస్కరించాలని ఆయన సూచించారు. దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు జూన్ 30న ధర్మశాల సమీపంలోని మెక్లియోడ్‌గంజ్‌లోని ప్రధాన ఆలయమైన సుగ్లగ్‌ఖాంగ్‌లో ప్రారంభమయ్యాయి. అదే సమయంలో లామా థోండప్‌ను వేర్పాటువాదిగా భావించే చైనా, శతాబ్దాల నాటి ఆచారం ద్వారా బీజింగ్ వారసుడి గుర్తింపును ఆమోదిస్తుందని చెప్పింది. టిబెటన్ సంప్రదాయంలో, ఒక సీనియర్ బౌద్ధ సన్యాసి ఆత్మ అతని మరణం తర్వాత ఒక పిల్లల శరీరంలో పునర్జన్మ పొందుతుందని నమ్ముతారు. దలైలామా వెబ్‌సైట్ ప్రకారం.. జూలై 6, 1935న ప్రస్తుత క్వింఘై ప్రావిన్స్‌లోని ఒక రైతు కుటుంబంలో లామో థోండప్‌గా జన్మించిన 14వ దలైలామా. రెండేళ్ల వయసులో అలాంటి పునర్జన్మలలో ఒకరని గుర్తించారు. చైనా దలైలామా వారసత్వ ప్రణాళికను తిరస్కరించింది. ఏదైనా భావి వారసుడికి తమ ఆమోదం ఉండాల్సిందేనని చెబుతున్నది. ఇది చైనా పాలక కమ్యూనిస్ట్ పార్టీతో టిబెటన్ బౌద్ధమతానికి దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం కొత్త అధ్యయంగా మారబోతున్నది. దలైలామా వారసుడు మతపరమైన సంప్రదాయాలు, చట్టాలకు అనుగుణంగా దేశీయ గుర్తింపు, బంగారు కలశం ప్రక్రియ, చైనా ప్రభుత్వ ఆమోదం సూత్రాలను అనుసరించాలని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు. 1959లో కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ నేతృత్వంలోని చైనా దళాలు టిబెట్‌ను ఆక్రమించుకున్న తర్వాత.. టిబెటన్ల పెద్ద సమూహంతో కలిసి భారత్‌ను ఆశ్రయించి దలైలామా ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. దలైలామా అప్పటి నుంచి ధర్మశాలను తన నివాసంగా చేసుకున్నారు. ఇది బీజింగ్‌కు మింగుడుపడని అంశంగా మారింది. ఆయన ఉనికి చైనా, భారత్ మధ్య వివాదంగా మిగిలిపోయింది. టిబెటన్ స్వయంప్రతిపత్తి కోసం పోరాటం ఆయన వారసుడు సైతం కొనసాగించాల్సిన పరిస్థితి ఉన్నది. అయితే వారసత్వంలో జోక్యం చేసుకోవడం మానేయాలని, మత స్వేచ్ఛను గౌరవించాలని చైనాను కోరుతూనే ఉంటుందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు.

## కోవిడ్ వ్యాక్సిన్‌తో పెరుగుతున్న మృతులు.. స్పందించిన ఎయిమ్స్

**న్యూఢిల్లీ-నవభూమి:** కోవిడ్ వ్యాక్సిన్ వల్ల ఆకస్మిక గుండె పోటు మరణాలు సంభవిస్తున్నాయంటూ ప్రచారం ఉధృతంగా సాగుతుంది. అలాంటి వేళ దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) స్పందించింది. కోవిడ్ మరణాలను తగ్గించడంలో ఈ వ్యాక్సిన్లు ప్రభావంతంగా పని చేశాయని.. ఆ సమయంలో ఇవి కీలక పాత్ర పోషించాయని తెలిపింది. గురువారం ఎయిమ్స్ పల్మనరీ, క్రిటికల్ కేర్, స్లీప్ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కరణ్ మాదన్ మాట్లాడుతూ.. కోవిడ్ మహమ్మారి విస్తరించిన సమయంలో ప్రాణాలు రక్షించడానికి వ్యాక్సిన్లు ఒక్కటే మార్గమైయిందని తెలిపారు.

### ముందు మీ ఆవిడను బహిష్కరించండి..

## ట్రంప్‌కు నిరసన సెగ



**వాషింగ్టన్-నవభూమి:** రెండో సారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ వలసదారుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఇతర దేశాల నుంచి అమెరికాకు వలస వచ్చిన వారిని తిరిగి వారి దేశాలకు వెళ్లిపోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈక్రమంలో తాజాగా ట్రంప్ అమెరికన్ పౌరసత్వాన్ని దుర్వినియోగం చేస్తున్న విదేశీ మూలాలున్న వారు దేశం నుంచి వెళ్లిపోవాలి అని కామెంట్ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై అమెరికన్లు సెటైర్లు వేసుకుంటున్నారు.. అదేదో మీ ఇంటి నుంచి మొదలుపెడితే బాగుంటుందని ట్రంప్‌కు సూచిస్తున్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఆన్‌లైన్ వేదికగా ట్రంప్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ సంతకాల సేకరణ చేస్తున్నారు. ముందు ట్రంప్ తన భార్య మెలానియాను బహిష్కరించాలంటూ ఉన్న పిటిషన్‌కు అనుకూలంగా వేలమంది సంతకాలు చేస్తున్నారు. పబ్లిక్ పాలసీ అడ్వకసీ గ్రూప్ ఈ ఆన్‌లైన్ మూవ్‌మెంట్‌ను ప్రారంభించింది. ట్రంప్ ముందుగా ఆయన తన భార్య మెలానియా, ఆమె తల్లిదండ్రులను దేశం నుంచి బహిష్కరించాలి. అలానే బారన్ ట్రంప్(ట్రంప్ చిన్న కొడుకు)ను కూడా అమెరికా నుంచి డిపోర్ట్ చేయాలి అని డిమాండ్ చేస్తున్నారు. మెలానియా ట్రంప్ 2001లో పొందిన ఈబీ-1 వీసా (ఐన్‌స్టీన్ వీసా) ఇప్పుడు వివాదానికి కారణం అవుతోంది. మెలానియా జన్మించింది స్లోవేనియాలో. ఆమె అసలు పేరు మెలనియా క్నావ్స్. ఆమె స్లోవేనియా దేశంలో నోవో మెస్టో అనే గ్రామంలో జన్మించారు. సెవ్నికా అనే గ్రామంలో ఆమె తన బాల్యాన్ని గడిపారు. ఆమె తండ్రి కార్లు అమ్ముతుండగా.. తల్లి బట్టల ఫ్యాక్టరీలో పనిచేసేది. 16 ఏళ్ల వయసులో మోడలింగ్‌లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత పారిస్, మిలన్ నగరాలకు వెళ్లి మోడల్‌గా పేరు తెచ్చుకున్నారు. 1996లో వీసా ద్వారా అమెరికాకు వచ్చారు. 2000 సంవత్సరంలో మెలానియా ఈబీ-1 వీసా కోసం అప్లై చేసుకున్నారు. అదే ఏడాది ఆమెకు వీసా మంజూరయ్యింది. ఇక 2005లో ఆమె ట్రంప్‌ను పెళ్లి చేసుకున్నారు. అయితే మెలానియాకు అంతర్జాతీయంగా అంతగా గుర్తింపు లేకపోయినా ఆమెకు ఐన్‌స్టీన్ వీసా ఎలా ఇచ్చారు అనే దానిపై ఎప్పటి నుంచో విమర్శలు ఉన్నాయి. తాజాగా ట్రంప్ వ్యాఖ్యలతో అవి మరింత పెరిగాయి.

ఐన్‌స్టీన్ వీసా (ఈబీ-1) అంటే అమెరికా ప్రభుత్వం గొప్ప ప్రతిభ ఉన్నవాళ్లకు ఇచ్చే ప్రత్యేక వీసా. నోబెల్ బహుమతి గెలుచుకున్న వారికి, ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన వాళ్లకు, పులిట్జర్, అకాడమీ అవార్డులు వంటి అంతర్జాతీయ అవార్డులు పొందిన వాళ్లకు మాత్రమే ఈ వీసా జారీ చేస్తారు. మెలానియాకు నిజంగానే అంతటి గుర్తింపు ఉందా అని చాలామంది ప్రశ్నిస్తున్నారు. ఆ తర్వాత ఆమె తల్లిదండ్రులు కూడా మెలానియా స్పాన్సర్‌షిప్ ద్వారా గ్రీన్‌కార్డ్, శాశ్వత నివాస అనుమతి పొందారు. అయితే మెలానియాకు ఈబీ వీసా ఇవ్వడంపై వివాదం నడుస్తోంది.



## బ్రొకలీతో ఆరోగ్యం

క్యాబేజీ కుటుంబానికి చెందిన బ్రొకలి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వండుకుని లేదా పచ్చిగా తిన్నా మంచిదంటున్నారు నిపుణులు.
బ్రొకలీలో విటమిన్ కె, క్యాల్షియం ఎముకలను బలంగా ఉంచడంలో సహాయ పడతాయి.
ఇందులోని అధిక ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆకలిని నియంత్రించి బరువు పెరగకుండా సహాయ పడుతుంది.
విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. విటమిన్ ఎ కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తుం ది.
యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిసకు కారణమయ్యే ఎంజైమ్‌లను అడ్డుకుంటాయి.
బ్రొకలిలోని యాంటీఆక్సిడెంట్లు హానికర ఫ్రీరాడికల్స్‌ను తటస్థీకరిస్తాయి.
ఇందులోని విటమిన్ సి, ఈ, ఫ్లేవనాయిడ్లు మెదడు ఆరోగ్యాన్ని కాపాడతాయి.
బ్రొకలి చర్మాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. కొల్లాజన్ ఉత్పత్తిని పెంచి వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తుంది.అయితే ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును ప్రభావితం చేస్తుంది. కాబట్టి థైరాయిడ్ ఉన్నవారు బ్రొకలీకి దూరంగా ఉండడం మేలు.



# ఆటిజం పిల్లలు ఎంతో ప్రత్యేకం





బుద్ధిమాంద్యం పట్ల అవగాహన లేని రోజుల్లో బిడ్డలోని లోపాన్ని తొలినాళ్లలోనే పసిగట్టలేకపోయింది ఆ తల్లి. ఆలస్యంగా కనిపెట్టిన తర్వాత ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు బాసటగా మారాలనే లక్ష్యంతో, అనన్య చైల్డ్ డెవల్‌పమెంట్ అండ్ ఎర్లీ ఇంటర్వెన్షనల్ క్లినిక్‌ను స్థాపించింది. ఈ క్లినిక్ ద్వారా తనలాంటి తల్లులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, పిల్లలకు థెరపీలను కూడా అందిస్తోన్న ఆటిజం నిపుణురాలు, మాధవి ఆదిమూలం నవ్యతో పంచుకున్న విశేషాలు.

"నాకు ఇద్దరు పిల్లలు. వరుణ్, ప్రణవ్. పెద్ద బాబు వరుణ్‌కు ఇప్పుడు 26 ఏళ్లు. రెండేళ్ల వయసొచ్చేవరకూ వరుణ్‌కు మాటలు రాలేదు. ఆలోగా రెండో బాబు ప్రణవ్ పుట్టాడు. ఎదుగుదలలో ఆ ఇద్దరు పిల్లల మధ్య వ్యత్యాసాలున్నట్టు గమనించాను. వెంటనే పిల్లల వైద్యులను సంప్రతించి పెద్ద బాబు పరిస్థితిని వివరించాను. కానీ వైద్యులు నా అనుమానాలను తేలికగా కొట్టిపారేశారే తప్ప, నా ప్రశ్నకు సూటి సమాధానాలు ఇవ్వలేకపోయారు. అయితే ఐటి రంగంలో పని చేస్తున్న నాకు ఇంటర్నెట్ సౌలభ్యం ఉండడంతో, సమాధానాల కోసం ఇంటర్నెట్‌ను ఆశ్రయించాను. ఆన్‌లైన్‌లో ఆటిజం సొసైటీ ఆఫ్ అమెరికా వెబ్‌సైట్ కనిపించింది. దాన్లో, పిల్లల్లోని ఆటిజంను అనుమానిస్తున్న తల్లితండ్రుల కోసం కేటాయించిన ప్రశ్నాపత్రం పూరించాను. ఫలితం మా అబ్బాయి లక్షణాలతో సరిపోలడంతో, ఆ కాగితం ప్రింట్ తీసుకుని మళ్లీ పిల్లల వైద్యుల దగ్గరకు పరుగులు తీశాను.

'ఆటిజం ఉన్నంత మాత్రాన ఏం చేయగలుగుతావు?' అని ప్రశ్నించిందా వైద్యురాలు. ఆవిడ ఉన్నంత రిలాక్స్‌డ్‌గా నేను ఉండలేను. వరుణ్ నా బిడ్డ.వాడి సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని, పరిష్కారం వెతకవలసిన బాధ్యత తల్లిగా నాదే! ఆ క్రమంలో క్లినికల్ సైకాలిజిస్టను కలవడం, బాబుకు ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అని తేలిపోవడం చకచకా జరిగిపోయాయి. బాబు హైపర్ యాక్టివిటీతో బడిలో కూడా సమస్యలు ఎదుర్కొంటున్నాడు. వైద్యులే ఆ సమస్యను గుర్తించలేనప్పుడు, టీచర్లకు దాని పట్ల అవగాహన లేకపోవడంలో ఆశ్చర్యం లేదు. కాబట్టి బాబు సమస్యకు పరిష్కారాన్ని వెతికే పూర్తి బాధ్యత నేనే తీసుకున్నాను. భారతదేశంలో ఆటిజం చికిత్సావకాశాలు కూడా లేవని నా పరిశోధనలో తేలిపోయింది. దాంతో నేనొక కీలకమైన నిర్ణయం తీసుకున్నాను.

**ఆటిజం పట్ల అవగాహన పెంచుకుని...**

ఆ రోజుల్లో నేను ఐటి కంపెనీ తరపున యూరప్ రీజియన్ కోసం పని చేస్తున్నాను. విదేశాల్లో ఆటిజం పట్ల అవగాహన, చికిత్సలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి కాబట్టి భాష సమస్యలు లేని యుకెకు ట్రాన్స్‌ఫర్ చేయమని మా బాస్‌ను అడిగాను. కారణం తెలుసుకున్న ఆయన వెంటనే నన్ను ట్రాన్స్‌ఫర్ చేసేశారు. అలా 2001లో బాబును తీసుకుని యుకె వెళ్లిపోయాను. అక్కడి బడుల్లో ఈ కోవకు చెందిన పిల్లలకు ప్రత్యేక సదుపాయాలున్నాయి. బాబుకు అర్థం కాని పాఠాలను విడిగా వివరించడం కోసం సపోర్ట్ టీచర్ కూడా ఉండేది. అలా కొన్నేళ్లు అక్కడే ఉండిపోయాను. ఆటిజం పట్ల పూర్తి అవగాహన పెంచుకున్నాను. పేరెంట్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాను. దాంతో బాబుతో ఎలా నడుచుకోవాలో అర్థమైపోయింది. కాబట్టి ఇండియా వచ్చేసి స్వయంగా నేనే వాడికి విద్యాబుద్ధులు నేర్పించాలని నిర్ణయించుకుని, 2007లో ఇండియా తిరిగొచ్చేశాను. కానీ అప్పటికీ హైదరాబాద్‌లో ఆటిజం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. బడిలో చేర్చినా మా బాబును ఎలా స్టిమ్యులేట్ చేయాలో టీచర్లకు తెలియడం లేదు. ఊరికే తరగదిలో కూర్చోబెడితే, ప్రయోజనం ఏముంటుంది? అందుకే నేను కూడా అదే బడిలో టీచర్‌గా చేరిపోయాను. కానీ ప్రతిరోజూ బడికెళ్లి, మా బాబుకు నేనే టీచర్‌గా మారే బదులు, ఆ పనేదో ఇంట్లోనే చేయొచ్చు కదా? అనిపించింది. అలా ఐటి ఉద్యోగానికి రాజీనామా చేసి, 2008, ఏప్రిల్ రెండున, అనన్య చైల్డ్ డెవల్‌పమెంట్ అండ్ ఎర్లీ ఇంటర్వెన్షనల్ క్లినిక్‌ను మొదలుపెట్టాను.

**సమస్యను ప్రారంభంలోనే కనిపెడితే...**

ఇప్పుడు వరుణ్‌కి 26 ఏళ్లు. బాబుకు సంగీతం పట్ల ఆసక్తి ఎక్కువ. ఈ విషయాన్ని గ్రహించిన నేను క్లాసికల్ మ్యూజిక్ నేర్పించాను. బాబుకు భాషల పట్ల కూడా ఆసక్తి ఎక్కువే! 18 ఏళ్ల నుంచీ హిందుస్తానీ క్లాసికల్ మ్యూజిక్ నేర్చుకుంటున్నాడు. టీచర్లతో కలిసి ప్రదర్శనలు కూడా ఇస్తున్నాడు. వీకీపీడియా ద్వారా 80 నుంచి 90 భాషలు నేర్చుకున్నాడు. బుద్ధిమాంద్యం పిల్లల పట్ల సాధారణంగా జాలి, దయ వ్యక్తపరుస్తాం! ఆ పిల్లలెందుకూ పనికిరారనీ, వాళ్లకెలాంటి తెలివితేటలూ ఉండవని అనుకుంటాం! కానీ ఈ పిల్లలెంతో ప్రత్యేకం. వాళ్లకూ నైపుణ్యాలుంటాయి. వాటిని వెతికి మెరుగుదిద్దడం తల్లితండ్రుల బాధ్యత. అన్నిటికంటే ముఖ్యంగా ఈ పిల్లలను ప్రారంభంలోనే గుర్తించి, థెరపీ ఇప్పించగలిగితే ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. ఈ విషయం చాలా మంది తల్లితండ్రులకు తెలియదు. సాధారణంగా తల్లితండ్రులందరూ ఆటిజం విషయంలో ఒక పెద్ద పొరపాటు చేస్తూ ఉంటారు. మా పిల్లలు 'నార్మల్'గానే ఉన్నారనే నిశ్చితాభిప్రాయంలో ఉంటూ ఉంటారు. త్వరగా బాగైపోయి, పెద్ద చదువులు చదివేసి ఏ డాక్టరో, ఇంజనీరో అయిపోవాలనే ఆరాటపడతారు తప్ప, బిడ్డకు ఉన్న సమస్యను అర్థం చేసుకునే ప్రయత్నం చేయరు. నిజానికి ఈ పిల్లల సమస్యను ప్రారంభంలో తేలికగానే కనిపెట్టవచ్చు. పేరుతో పిలిస్తే పలకకపోవడం, వేరే పిల్లలతో కలవకుండా విడిగా ఆడుకోవడం, సామాజిక నియమనిబంధనలు, ప్రవర్తనల పట్ల అవగాహన లేకపోవడం లాంటి లక్షణాలను పసిగట్టాలి.

**టైలర్డ్ థెరపీతో...**

డెవల్‌పమెంటల్ డిలేస్ వేరు ఆటిజం వేరు. అయితే సమస్య మాటలు రాకపోవడానికి డెవల్‌పమెంటల్ డిలే కారణమైతే, ఆరు నెలల థెరపీతో పిల్లలు మాట్లాడడం మొదలుపెట్టేస్తారు. కానీ ఆటిజంలో ఇది సాధ్యపడదు. ఈ తేడాలను తల్లితండ్రులు తెలుసుకోవాలి. ఆటిజం తీవ్రతలో కూడా తేడాలుంటాయి. అలాగని థెరపీతో ఉపయోగం ఉండదని అనుకోకూడదు. ఇప్పుడు అనన్యలో పని చేస్తున్న కౌన్సెలర్లు అందరూ అత్యున్నత అర్హత ఉన్నవాళ్లే! వీళ్లందరూ థెరపీలో భాగంగా ఆక్యుపేషనల్ థెరపీ, సోషల్ ఇంటరాక్షన్, పీర్ ప్లే సేవలందిస్తూ ఉంటారు. తల్లితండ్రులకు వర్క్‌షాపలు ఏర్పాటు చేస్తూ ఉంటాం. వాళ్లకూ శిక్షణనిస్తాం! ఇంట్లో పిల్లలతో నడుచుకోవలసిన విధానాలను నేర్పిస్తాం. క్లినికల్ అబ్జర్వేషన్, పేరెంట్ ఇంటర్వ్యూ, డెవల్‌పమెంటల్ అసెసమెంట్ ఆధారంగా పిల్లల్లో ఆటిజం తీవ్రతను అంచనా వేసి, టైలర్డ్ థెరపీని తయారు చేసుకుంటాం. ప్రతి బిడ్డకూ తగినంత సమయాన్ని కేటాయిస్తూ, మాట్లాడడం, నడవడిక, ప్రవర్తనలను గాడిలో పెడుతూ, తల్లితండ్రులకు గైడెన్స్ ఇస్తూ బిడ్డకు మెరుగైన జీవితాన్ని అందించడం కోసం కృషి చేస్తూ ఉంటాం. మా సేవలను ఆన్‌లైన్‌లో కూడా పొందవచ్చు. పిల్లల్లో ఆటిజంను పూర్తిగా నయం చేయడం నా లక్ష్యం కాదు. అది సాధ్యపడదు కూడా! ఈ సమస్య ఉన్న పిల్లలతో తల్లితండ్రులు ఎలా నడుచుకోవాలో నేర్పించడం, వాళ్లకు శిక్షణ ఇవ్వడంతో పాటు పిల్లలకు వ్యక్తిగత, సామాజిక ప్రవర్తనలు, నియమనిబంధనలు నేర్పించడం నా పని.

**వర్చువల్ ఆటిజంకు అడ్డుకట్ట**

వర్చువల్ ఆటిజం అనే పదం కొవిడ్‌లో పుట్టుకొచ్చింది. నిజానికి ఇది ఆటిజం కాదు. ఇదొక డెవల్‌పమెంటల్ డిజార్డర్. దీన్ని సరిదిద్దడం కూడా చాలా తేలిక. కొవిడ్ కాలంలో పిల్లలను వేరే పనిలో ఎంగేజ్ చేసేసి, సొంత పనులు చేసుకోవచ్చనే ఆలోచనతో తల్లితండ్రులే పిల్లలకు గ్యాడ్జెట్స్ అందించడం మొదలుపెట్టారు. అప్పటి నుంచి అదే పరిస్థితి కొనసాగుతోంది. ఇలా చిన్న వయసులోనే ఫోన్లు, ఐప్యాడ్‌లకు పిల్లలు అతుక్కుపోవడం వల్ల డెవల్‌పమెంటల్ డిలేస్ తలెత్తుతాయి. వయసుకు తగిన ఎదుగుదల మందగించి, మాటలు రాకపోవడం, సా?ధారణ నైపుణ్యాలు కొరవడడం లాంటి సమస్యలు మొదలవతాయి. ఈ సమస్యను సరిదిద్దడం కంటే, సమస్య తలెత్తకుండా ముందుగానే జాగ్రత్త పడడం తల్లితండ్రుల బాధ్యత. పిల్లలతో సఖ్యంగా మెలుగుతూ, వాళ్లతో మాట్లాడుతూ, ఆడుతూ పాడుతూ, నాణ్యమైన సమయాన్ని గడపాలే తప్ప, వాళ్లకు గ్యాడ్జెట్స్ అలవాటు చేయకూడదు.

### ఆటిజం అనేది ఒక న్యూరో-వికాస సంబంధిత వైకల్యం

దీన్ని వైద్య భాషలో "ఆటిజం స్పెక్ట్రమ్ డిసార్డర్" అని పిలుస్తారు. ఇది మానవ మెదడు ఎదుగుదలపై ప్రభావం చూపే స్థితి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఈ లక్షణాలు మొదటిగా కనిపించతొలగుతాయి. ఆటిజం ఉన్న పిల్లలు సామాన్యంగా సామాజిక సంబంధాలను ఏర్పరచుకోవడంలో, మాటల ద్వారా తమ భావాలను వ్యక్తీకరించడంలో, హావభావాల ద్వారా స్పందించడంలో తడబడతారు. వారు సాధారణంగా ఇతరులతో అనుసంధానాన్ని ఏర్పరచుకోవడంలో అసౌకర్యంగా ఉంటారు. కొన్ని ప్రత్యేక లక్షణాలు, ప్రవర్తనలు స్పష్టంగా కనిపిస్తాయి. కొన్ని సందర్భాల్లో అవి చాలా తేలికగా ఉండవచ్చు, మరికొన్ని సందర్భాల్లో తీవ్రమైనవిగా ఉంటాయి.ఆటిజం అన్నది ఒకే ఒక్క రూపంలో ఉండదు. ఒక్కొక్కరికి ఒక్కో విధంగా వ్యక్తమవుతుంది. అందుకే దీనిని "స్పెక్ట్రమ్ డిసార్డర్" అని పిలుస్తారు. అంటే ఇది ఒక నిర్దిష్ట లక్షణాల శ్రేణి కాదు. బహుళ రకాల ప్రవర్తనల సమాహారంగా ఉంటుంది. ఉదాహరణకు, ఒక ఆటిజం పిల్లవాడు మాట్లాడే శక్తిని పూర్తిగా కోల్పోయి ఉండవచ్చు. మరొకరికి మాత్రం వాక్సామర్థ్యం ఉంటుంది కానీ మానవ సంబంధాలను నిలుపుకోవడంలో విఫలమవుతాడు. వారిలో కొంతమంది గణితం, సంగీతం, డ్రాయింగ్ వంటి ప్రత్యేక ప్రతిభల్లో అత్యద్భుతంగా మెరుస్తారు. వీటిని "సావాంత్ సింద్రోమ్" అంటారు.ఆటిజం యొక్క స్పష్టమైన కారణాలు ఇప్పటివరకు శాస్త్రజ్ఞులకు పూర్తిగా అర్థం కాలేదు. జెనెటిక్స్ (వంశపారంపర్యత), పుట్టుక సమయంలో మెదడు ఎదుగుదలపై ప్రభావం చూపే కొన్ని బయోలాజికల్ కారణాలు ప్రధానంగా భావిస్తున్నారు. కొన్ని రకాల వైరల్ ఇన్ఫెక్షన్లు, ప్రేగ్నెన్సీ సమయంలో తల్లి తీసుకునే మందులు లేదా గుండెల్లో ఉండే టాక్సిన్ లాంటి మూలకాలు కూడా ఆటిజానికి కారణమవుతాయనే భావనలు పరిశోధనల్లో వినిపిస్తున్నాయి.

## కల్తీ నెయ్యి.. కనిపెడదామోయి



అసలు కంటే నకిలీలే ఆకట్టుకుంటున్న కాలమిది. అందమైన ప్యాకింగ్, ఆకట్టుకునే ఆఫర్లతో కల్తీ సరుకు మార్కెట్‌ని ఏలుతున్నది. ఇలా కల్తీ కాటుకు గురైన పదార్థాల్లో నెయ్యి ఒకటి. ముద్దపప్పు రుచిని మూడింతలు పెంచే నెయ్యి కల్తీదైతే.. రుచి మాట దేవుడెరుగు, ఆరోగ్యానికి ముప్పు తప్పదు. చిన్నపిల్లలు నెయ్యి లేకుండా ముద్ద ముట్టరు. అలాంటి పసిపాపలకు కల్తీ నెయ్యితో గోరుముద్దలు తినిపిస్తే.. ఎంత ప్రమాదం. అందుకే, నెయ్యి తీసుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. నెయ్యి స్వచ్ఛతను పరీక్షించాలంటే ఈ సూత్రాలు పాటించండి.

నీటి పరీక్ష: ఒక గాజు గ్లాసులో నీళ్లను నింపండి. అందులో చిన్న నేతి ముద్దను వేయండి. అది నీటిపై తేలితే అస్లీ.. నీట మునిగితే కల్తీ జరిగినట్టే.

వేడి పరీక్ష: ఒక గిన్నెలో కొద్దిగా నెయ్యి వేసి, పొయ్యి మీద పెట్టి కరిగించాలి. దాన్ని ఒక గాజు గ్లాసులో పోయాలి. నెయ్యి వేడి కొద్దిగా తగ్గిన తర్వాత గ్లాసును ఫ్రిజ్‌లో పెట్టాలి. నెయ్యి గడ్డకట్టిన తర్వాత చూస్తే అంతా ఒకే తీరుగ ఉంటే కల్తీ లేనట్టు. అట్లా కాకుండా పైన ఒక పొరలా ఏర్పడితే ఆ నెయ్యిలో ఏవో నూనెలు కలిపారని గుర్తించాలి.

అయోడిన్ పరీక్ష: ఒక గిన్నెలో కొంత నెయ్యి తీసుకోవాలి. అందులో కొన్ని చుక్కలు అయోడిన్ వేసి కలపాలి. నెయ్యి రంగు మారితే కల్తీ జరిగినట్టు. రంగు మారకపోతే అది అసలైన నెయ్యి. నెయ్యిని పిండితో కల్తీ చేస్తే అయోడిన్ పరీక్షలో అది నీలం రంగులోకి మారుతుంది.

చేతి పరీక్ష: నేతి ముద్ద కొంచెం చేతిలో వేసుకున్నాక, ఏటవాలుగా చేతిని వంచండి. శరీరం వేడికి నెయ్యి నెమ్మదిగా కరుగుతూ కిందికి జారిపోతుంది. కల్తీ జరిగితే కరిగిపోకుండా చేతిపైనే మిగిలి ఉంటుంది.

ఆమ్ల పరీక్ష: ఒక టెస్ట్ ట్యూబ్‌లో కొద్దిగా నెయ్యి వేసి, అందులో హైడ్రో క్లోరిక్ ఆమ్లం చుక్కలు కొన్ని వేయాలి. ఆ రెంటినీ కలిపితే నెయ్యి రంగు మారకపోతే స్వచ్ఛమైన నెయ్యిగా భావించొచ్చు. కల్తీ జరిగితే రంగు మారుతుంది.

## పొద్దునే ప్రొటీన్ ఫుడ్

పొద్దుననిద్ర లేచిన వేళా విశేషమే రోజంతటినీ నిర్ణయిస్తుంది. పొద్దునే మన టిఫిన్లలో ఇడ్లీ, పోహా, ఉప్మా, ఆలూ పరాఠా లాంటివి ప్రధానంగా ఉంటాయి. ఇవన్నీ కార్బొహైడ్రేట్లతో నిండి ఉంటాయి. కానీ ఆరోగ్యానికి అత్యవసర పోషకమైన ప్రొటీన్ ఉండదు. అయితే, ఉపాహారం నుంచే 20 గ్రాముల ప్రొటీన్ అందేలా చూసుకుంటే మంచిది. అలాగని ప్రొటీన్ పౌడర్ల మీద ఆధారపడకూడదు. ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుంది. పొద్దునే ఆరగించడానికి ప్రొటీన్లతో సమృద్ధమైన టిఫిన్లు కొన్నిటి గురించి తెలుసుకుందాం.

శరీర విధులు సాఫీగా సాగాలంటే ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. శరీర కణజాలం, కండరాలు, ఎముకలు, చర్మం, వెంట్రుకలు, గోళ్ల నిర్మాణంలో ప్రొటీన్లు కీలకంగా నిలుస్తాయి. ఎంజైముల విడుదలలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు ప్రొటీన్లు మన రోగ నిరోధక వ్యవస్థలో అంతర్భాగం. ప్రొటీన్లు తీసుకుంటూ తగినంత వ్యాయామం చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ప్రొటీన్లు శరీరానికి మాత్రమే కాదు మెదడు పనితీరుకు కూడా అండగా నిలుస్తాయి.

**పల్లీలు కూరగాయలతో క్వినోవా ఉప్మా**

ఓ కప్పు క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. దీనికి కూరగాయలు, కరివేపాకు, ఓ టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలు, పచ్చి బఠాణీలు కలపాలి.ఉడికించిన శనగలతో సలాడ్ తీసుకుంటే మొత్తం 22 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి. ఒక్క క్వినోవా ఉప్మా, కూరగాయలు, పల్లీల నుంచే 17 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

**శనగపిండి టోస్ట్, టోఫు బుర్జి**

రెండు బ్రెడ్ పకోడీలు (శనగపిండితో చేసినవి) తీసుకోవాలి. దీనికి 75 గ్రాముల టోఫు బుర్జీ జతచేయాలి. టమాటాలు, పసుపు, జీలకర్ర కలపాలి. దీని ద్వారా 23 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

**రాజ్మా పరాఠా, కప్పు పెరుగు**

మామూలుగా రాజ్మా లంచ్‌కే అనుకుంటారు. కానీ ఓ కప్పు రాజ్మాను ఉడికించి ముద్దగా చేసుకోవాలి. దాన్ని పరాఠా స్టఫ్‌గా వాడుకోవాలి. ఇలా చేస్తే 15 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని పుదీనా, సైంధవ లవణం కలిపిన హంగ్ కర్డ్ (నీళ్లు తీసేసిన పెరుగు)లో అద్దుకుని తినేయాలి.


**సత్తు పరాఠా, ఉడికించిన గుడ్డు, బటర్ మిల్క్**

సత్తు అంటే వేసవి పానీయం మాత్రమే కాదు. 100 గ్రాముల సత్తులో 20 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి, కొద్దిగా నెయ్యి వేసి సత్తు పరాఠా చేసుకోవాలి. తినే వాళ్లయితే దీంతోపాటు ఓ ఉడికించిన గుడ్డు తినాలి. గ్లాసెడు బటర్ మిల్క్ తాగాలి. రెండు మోస్తరు సత్తు పరాఠాల నుంచి 14 గ్రాములు, ఉడికించిన గుడ్డు నుంచి 6 గ్రాములు, బటర్‌మిల్క్ నుంచి 2 గ్రాములు.. మొత్తంగా 22 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

**మూంగ్‌దాల్ చిల్లా పనీర్ ఫిల్లింగ్**

ఒక్కో చిల్లా (దోశ లాంటిది)లో 5 6 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. వీటిలో నింపే 50 గ్రాముల తురిమిన పనీర్ నుంచి 9 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రెండు చిల్లాలను ఓ కప్పు పెరుగుతో లాగించేయాలి. పెరుగుతో లభించే 5 గ్రాములతో కలుపుకొని మొత్తం 26 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

## కంటి ఆరోగ్యాన్ని కాపాడే ఎరుపు రంగు ఆహారాల గురించి తెలుసా..!



చూడడానికి అందంగా ఆకర్షణగా కనిపించే దానిమ్మ, టమాటా వంటి వాటిలో ఎన్ని పోషకాలు దాగున్నాయో..తెలుసా. రెడ్ కలర్ ఫుడ్స్ అందంగా కనిపించడమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉంటాయి. గుండె ఆరోగ్యానికి ఎరుపు రంగు ఆహారాలు మేలు చేస్తాయి...ఆరోగ్యకరమైన ఎరుపు రంగు ఆహారాలలో కూరగాయలు, పండ్లను గురించి అవి ఇచ్చే ఆరోగ్యం గురించి తెలుసుకుందాం.

**ఎరుపు రంగు ఆహారాలు ఏమిటి?**

ఎరుపు రంగు ఆహారాలు పండ్లు, కూరగాయలు ప్రధానంగా లైకోపీన్, ఆంథోసైనిన్‌లు, బీటాలైన్‌ల వంటి సమ్మేళనాల ఉనికి కారణంగా ఎరుపు వర్ణద్రవ్యాన్ని కలిగి ఉంటాయి. ఎర్రటి ఫుడ్స్‌లోని సమ్మేళనాలు శక్తివంతమైన రంగును కలిగి ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

**1. గుండె ఆరోగ్యం**

రెడ్ ఫుడ్స్, ముఖ్యంగా టొమాటోలు, లైకోపీన్‌ను కలిగి ఉంటాయి, ఇది గుండె రక్షిత లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. లైకోపీన్ రక్తపోటును తగ్గిస్తుంది. హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బయోసైన్స్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన 2021 అధ్యయనంలో పుచ్చకాయలో లభించే పొటాషియం, గుండె జబ్బులను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందని తేల్చింది.

మంచి జీర్ణ ఆరోగ్యానికి వేసవిలో తీసుకోవాల్సిన డ్రింక్స్ ఇవే..

**2. క్యాన్సర్ నివారణ**

రెడ్ ఫుడ్స్‌లోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఇవి రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్‌తో సహా కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని సమర్థవంతంగా తగ్గిస్తాయి.

**3. మెరుగైన దృష్టి**

స్ట్రాబెర్రీ, పుచ్చకాయ వంటి ఎర్రటి పండ్లలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అవి కంటి ఆరోగ్యాన్ని పెంచుతాయి.

**4. రోగనిరోధక శక్తి పెరిగింది**

రెడ్ ఫుడ్స్‌లో విటమిన్ సి ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అవి శరీరానికి అంటువ్యాధులతో పాటు అనారోగ్యాలను కూడా దూరం చేస్తాయి.

**5. ఆరోగ్యకరమైన చర్మం**

రెడ్ ఫుడ్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి కూడా తోడ్పడతాయి.

**6. జీర్ణ ఆరోగ్యం**

రాస్ప్బెర్రీస్, చెర్రీస్ వంటి ఎర్రటి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అవి జీర్ణక్రియకు సహాయపడతాయి.

**గమనిక:** పైన పేర్కొన్న వివరాలను ఆరోగ్య నిపుణులు అందించిన సమాచారం మేరకు ఇవ్వడం జరిగింది. దీనిని ధృవీకరించడం లేదు. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు పైన చెప్పిన సూచనలు పాటించాలి.

## మీ జుట్టు తెల్లగా ఉందని బాధపడుతున్నారా..

### పెరుగును ఇలా వాడితే నల్లటి జుట్టు మీ సొంతం!



ఈ మధ్య కాలంలో చాలా మంది తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతున్నారు. ముఖ్యంగా చిన్న వయసులోనే చాలా మంది ఈ సమస్య బారిన పడుతున్నారు. అయితే, పెరుగును ఇలా వాడితే పొడవాటి నల్లటి జుట్టు మీ సొంతం అని నిపుణులు చెబుతున్నారు.
: జుట్టు ఆకర్షణీయంగా ఉండాలంటే దానిని జాగ్రత్తగా చూసుకోవాలి. మీరు మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోవడం వల్ల మీ వ్యక్తిత్వం పెరుగుతుంది. ఈ మధ్య కాలంలో చాలా మంది తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతున్నారు. ముఖ్యంగా చిన్న వయసు నుంచే చాలా మంది ఈ సమస్య బారిన పడుతున్నారు. చుండ్రుతో సహా జుట్టులో అనేక సమస్యలు ఉండటం ఆడవారికి సాధారణ విషయంగా మారింది. అయితే, పెరుగును ఉపయోగించడం వల్ల తెల్లగా ఉన్నగా మీ జుట్టుకు కొత్త జీవం వస్తుంది అని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. మీరు పెరుగు సహాయంతో ఈ సమస్యలను సులభంగా వదిలించుకోవచ్చు.

**హెూం రెమెడీ.?**

పెరుగును జుట్టుకు ప్రత్యేకంగా ఉపయోగించడం వల్ల కొద్ది రోజుల్లోనే మీరు దాని ప్రభావాన్ని చూడవచ్చు. అందమైన జుట్టు పొందడానికి పెరుగును ఎంత సులభంగా ఉపయోగించవచ్చు. తెల్ల జుట్టుకు పెరుగును మించిన మంచి హెూం రెమెడీ లేదు. పెరుగులోని పోషకాలు జుట్టును హైడ్రేట్ చేస్తాయి. శిరోజాలపై బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. అంతే కాదు, పెరుగు ఒక అద్భుతమైన కొల్లాజెన్, మెలనిన్ బూస్టర్, ఇది సహజంగా జుట్టును నల్లగా చేసి మెరుపునిస్తుంది.

**పెరుగు హెయిర్ ప్యాక్..**

తెల్ల జుట్టును నల్లగా మార్చేందుకు పెరుగు హెయిర్ ప్యాక్ ఉపయోగపడుతుంది. దీని కోసం, ఒక కప్పు పెరుగులో రెండు చుక్కల నిమ్మరసం వేసి బాగా మిక్స్ చేసి, 3 నుండి 4 చుక్కల కొబ్బరి నూనె వేసి మూలాల నుండి జుట్టు వరకు అప్లై చేయండి. పెరుగు హెయిర్ ప్యాక్ వేసుకున్న 20 నిమిషాల తర్వాత సాధారణ నీళ్లతో తల స్నానం చేస్తే తెల్లజుట్టు నల్లగా మారుతుంది. దీన్ని రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల జుట్టు మూలాలు బలంగా తయారవుతాయి. అవి పెరగడంతో పాటు జుట్టు పొడవుగా పెరుగుతుంది.




## లాభాల స్వీకరణకు దిగిన మదుపరులు.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం నుంచి మార్కెట్లు లాభాల్లో ట్రేడయినా.. చివరి వరకు కొనసాగించలేకపోయాయి. మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు చివరి సెషన్‌లో నష్టాల్లోకి జారుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,540.74 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,850.09 గరిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. 83,850.09 పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 170.22 పాయింట్లు పతనమై.. 83,239.47 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 48.10 పాయింట్లు తగ్గి 25,405.30 వద్ద ముగిసింది. అమెరికా, వియత్నాం వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో ప్రపంచ మార్కెట్‌లో సానుకూల పవనాలతో భారత మార్కెట్లు సైతం లాభాల్లో మొదలయ్యాయి. తొలి అర్థభాగంలో నిఫ్టీ 25,600 పాయింట్లకు చేరింది. అయితే, చివరి గంటలో మదుపరుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. అపోలో హాస్పిటల్స్, హీరో మోటోకార్ప్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఓఎన్‌జీసీ, మారుతి సుజుకీ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే మెటల్, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్, టెలికాం సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం

## రోజు రోజుకు పెరుగుతున్న బంగారం ధరలు



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం కొనాలనుకునే వారికి వరుస షాక్‌లు తగులుతు న్నాయి. గత వారం రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదు. వారం క్రితం స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 93 వేల దగ్గర ట్రేడ్ అయింది. వారం రోజుల్లోనే ఊహించని విధంగా .. 98 వేలకు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో కొనసాగుతున్న పరిస్థితులు చూస్తుంటే బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. బంగారం కొనాలనుకునే వారు ముందుగానే జాగ్రత్త పడాలని, ధరలు తగ్గినపుడు కొని పెట్టుకోవటం ఉత్తమమని ట్రేడ్ నిపుణులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,650 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,890 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,170 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,900 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,660 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,180 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

నగరంలో వెండి ధరలు ఇలా ..

మొన్నటి వరకు బంగారం ధరలు తగ్గినా వెండి ధరలు మాత్రం పెరుగుతూ పోయాయి. కానీ, ఈ రోజు వెండి ధరలు తగ్గాయి. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 12000 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,20,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు తగ్గింది. 100 గ్రాముల వెండి ధర నేడు 11990 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,19,900 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## ఎంసీఎల్ఆర్ రేటును తగ్గించిన ఇండియన్ బ్యాంక్




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంక్ రిటైల్ రుణాలపై నిధుల సమీకరణ వ్యయాల ఆధారిత వడ్డీరేటును (ఎంసీఎల్ఆర్) 0.05 శాతం మేరకు తగ్గించింది. దీంతో ఈ రేటు 9 శాతానికి దిగివచ్చింది. ఈ కొత్త రేటు గురువారం నుంచే అమలులోకి వస్తుంది. దీంతో ఆటో, పర్సనల్, గృహరుణాలు మరింత చవుక అవుతాయి. అలాగే కస్టమర్లకు మరింత సౌలభ్యం కల్పించడం లక్ష్యంగా బ్యాంకు ఖాతాలో కనీస నిల్వ నిర్వహించకపోతే విధించే చార్జీలను పూర్తిగా ఎత్తివేసింది. ఇది జూలై 7 నుంచి అమలులోకి వస్తుంది.

## పామాయిలు రికార్డ్ దిగుమతి జూన్‌లో 61 శాతం పెరుగుదల




**న్యూఢిల్లీ-నవభూమి:** వ్యవసాయ ఆధారిత ప్రధాన దేశంగా ఉన్న భారత్ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో కనీసం వంట నూనెలను సరిపడ ఉత్పత్తి చేసుకోలేక పోతోంది. వంట నూనెల్లో స్వయం సమృద్ధి సాధించలేక విదేశాల నుంచి రికార్డ్ స్థాయిలో దిగుమతి చేసుకుంటుంది. ఈ ఏడాది జూన్‌లో ఏకంగా 9,53,000 మెట్రిక్ టన్నుల పామాయిల్‌ను దిగుమతి చేసుకుంది. గతేడాది ఇదే నెల దిగుమతులతో పోల్చితే 61 శాతం పెరిగి.. 11 నెలల గరిష్ట స్థాయికి చేరడం గమనార్హం. ఈ రంగంలోని డీలర్ల అంచనా ప్రకారం.. ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలు దేశీయ నిల్వలు తక్కువగా ఉండటమే. సోయాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ సరిపడ లభించకపోవడం.. వీటి ధరలు అధికంగా ఉండటం. మరోవైపు పామాయిల్ ధరలు తక్కువగా ఉండటం హెచ్చు దిగుమతులకు దారి తీస్తున్నాయి. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద వంట నూనెల దిగుమతిదారుగా భారత్ నమోదు కావడం విశేషం.

సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ) 2024-25 నవంబర్ నుంచి అక్టోబర్ చమురు సంవత్సరంలో మొదటి ఏడు నెలల్లో భారతదేశం సగటున నెలకు 475,699 టన్నుల పామాయిల్‌ను దిగుమతి చేసుకుంది. జూన్‌లో మొత్తం వంట నూనెల దిగుమతులు సుమారు 15 లక్షల టన్నులుగా ఉన్నాయి. ఇందులో సోయా ఆయిల్ 400,000-450,000 టన్నులుగా, మిగితా సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతులు జరిగాయి.

మే నెలలో పామాయిల్ దిగుమతులు 84 శాతం పెరిగి 592,888 టన్నులకు చేరుకున్నాయని ఏషియన్ పామ్ ఆయిల్ అలయన్స్ చైర్మన్ అటుల్ చతుర్వేది పేర్కొన్నారు. ఈ ధోరణి తర్వాత నెలలో కూడా కనిపించిందన్నారు. భారత్ ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా నుండి పామాయిల్‌ను, అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుండి సోయాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటుంది.

## స్కోడా అమ్మకాల్లో 134 శాతం వృద్ధి



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ ప్రీమియం కార్ల కంపెనీ స్కోడా ఈ ఏడాది ప్రథమార్థంలో రికార్డ్ స్థాయిలో అమ్మకాలు చేసినట్లు ప్రకటించింది. 2025 జనవరి నుంచి జూన్ కాలంలో 36,194 యూనిట్ల అమ్మకాలు చేసినట్లు తెలిపింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలోని విక్రయాలతో పోల్చితే 134 శాతం పెరుగుదల చోటు చేసుకుందని పేర్కొంది. దీంతో దేశంలోని టాప్ 7 ఆటోమోటివ్ కంపెనీల్లో ఒక్కటిగా నిలిచినట్లు తెలిపింది. ఇంతక్రితం 2022 ప్రథమార్థంలో అత్యధికంగా 28, 899 యూనిట్ల అమ్మకాలు చేసింది.

# ఈ కారు కోసం ఎగబడ్డ జనం





**న్యూఢిల్లీ-నవభూమి:** హ్యుందాయ్ క్రెటా జూన్ 2025లో దేశంలోనే అత్యధికంగా అమ్ముడైన కారుగా నిలిచింది. మొత్తం 15,786 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఈ మార్చి, ఏప్రిల్ నెలల్లో కూడా టాప్ మోడల్‌గా ఉంది. 2015 నుంచి.. క్రెటా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. వినియోగదారుల నమ్మకానికి ఇది నిదర్శనం అని హ్యుందాయ్ తెలిపింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా క్రెటా భారతీయ మార్కెట్‌లో కొంతకాలంగా బాగా అమ్ముడవుతోం ది.హ్యుందాయ్ మోటార్ ఇండియా హోల్-టైమ్ డైరెక్టర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "క్రెటా కేవలం ఒక ప్రొడక్ట్ కాదు. ఇది 12 లక్షల మందికి పైగా భారతీయ కుటుంబాలకు ఒక భావోద్వేగం" అని అన్నారు. క్రెటా విభాగంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఇది హ్యుందాయ్ వృద్ధికి ఒక ముఖ్యమైన కారణం అయింది. గత పదేళ్లలో క్రెటా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. "గత దశాబ్ద కాలంలో, క్రెటా బ్రాండ్ ఎస్‌యూవీ విభాగంలో కొత్త ప్రమాణాలను సృష్టించింది.

భారతదేశంలో హ్యుందాయ్ వృద్ధికి ఒక బలమైన ఆధారంగా నిలిచింది" అని అన్నారు. జూన్ 2025లో అత్యధికంగా అమ్ముడైన మోడల్‌గా నిలవడం కస్టమర్‌లు ఈ బ్రాండ్‌పై ఉంచిన నమ్మకానికి నిదర్శనం అని చెప్పారు. భవిష్యత్తులో కస్టమర్ అనుభవాలను మరింత మెరుగుపరచడానికి హ్యుందాయ్ కట్టుబడి ఉందని అన్నారు. క్రెటాకు మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా, కియా సెల్టోస్ వంటి మోడల్స్ పోటీ ఇస్తున్నాయి. క్రెటా ఎలక్ట్రిక్ వెర్షన్లలో అందుబాటులో ఉంది. ఇందులో వివిధ ఇంజిన్ ఎంపికలు ఉన్నాయి. అవి 1.5-లీటర్ పెట్రోల్, టర్బో పెట్రోల్, డీజిల్ ఇంజిన్‌లు.

క్రెటా ఎలక్ట్రిక్ రెండు బ్యాటరీ ప్యాక్ ఆప్షన్‌లతో వస్తుంది. ఇందులో 42 kWh, 51.4 kWh ఉన్నాయి. చిన్న బ్యాటరీతో 390 కి.మీ., పెద్ద బ్యాటరీతో 473 కి.మీ. పరిధిని అందిస్తుంది.

స్టాండర్డ్ క్రెటా ధరలు రూ. 11.11 లక్షల నుంచి ప్రారంభమవుతాయి. గరిష్టంగా రూ. 20.50 లక్షల వరకు ఉంది. ఇదే ఎలక్ట్రిక్ వెర్షన్ ధర రూ. 17.99 లక్షల నుంచి రూ. 24.38 లక్షల మధ్య ఉంది.

# ఎలక్ట్రానిక్స్, ఈవీలకు తిప్పలు



**హైదరాబాద్-నవభూమి:** దేశీయ ఆటోమొబైల్, ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాలు), క్లీన్ ఎనర్జీ తదితర రంగాలు తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. రేర్ ఎర్త్ మెటల్స్ (అరుదైన లోహాల) ఉత్పత్తుల ఎగుమతిపై చైనా ఆంక్షలు విధించడమే ఇందుకు కారణం. రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీలో అగ్రగామిగా ఉన్న చైనా మార్కెట్‌లో తన గుత్తాధిపత్యాన్ని కొనసాగిస్తుండటంతో దేశీయ పరిశ్రమలకు మరో ప్రత్యామ్నాయం కనిపించడంలేదు. స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్, రక్షణ సామగ్రి, విండ్ టర్బైన్ల తయారీతోపాటు విస్తృతశ్రేణి హైటెక్, క్లీన్ ఎనర్జీ తదితర రంగాలకు రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులు ఎంతో కీలకం. ఈ లోహాల తయారీకి ఉపయోగించే ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్, సరఫరాలో అగ్రగామిగా ఉన్న చైనా.. ప్రపంచ మార్కెట్‌లో దాదాపు 90% వాటా కలిగి ఉన్నది. గత కొన్నేండ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా విద్యుత్తు వాహనాల వాడకం, గ్రీన్ ఎనర్జీ తయారీ అధికమవడంతో రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులకు గిరాకీ విపరీతంగా పెరిగింది. దీంతో ప్రపంచమంతా తమపైనే ఆధారపడుతున్నదని తెలుసుకున్న చైనా ఇటీవల ఆ ఉత్పత్తుల ఎగుమతిపై ఆంక్షలు విధించింది. ఫలితంగా ప్రపంచమంతటా ఈవీ, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. అయితే, రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల్లో చైనా గుత్తాధిపత్యాన్ని తగ్గించేందుకు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా తదితర దేశాలు తమ ప్రాంతాల్లో సొంతంగా అరుదైన ఖనిజాల మైనింగ్‌ను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాయి.

**నిరుడు 700 టన్నుల దిగుమతులు**

రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల కోసం మన దేశంలోని పరిశ్రమలు పూర్తిగా చైనా పైనే ఆధారపడుతున్నాయి. 2024-25లో సుమారు 30 మిలియన్ డాలర్ల విలువైన 700 టన్నుల ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నట్టు పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. ముఖ్యంగా దేశీయ ఈవీ, గ్రీన్ ఎనర్జీ, కన్జ్యూమర్ గూడ్స్ తదితర పరిశ్రమలకు ఏటేటా చైనా నుంచి దిగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. కానీ, పెట్రో ఉత్పత్తుల మాదిరిగా రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులకు ప్రపంచంలో మరో ప్రత్యామ్నాయం లేకపోవడం, దీన్ని అదునుగా చేసుకుని చైనా ఒక్కసారిగా ఆంక్షలు అమల్లోకి తేవడంతో దేశీయ పరిశ్రమలు విలవిల్లాడుతున్నాయి. ఆ ఉత్పత్తులను మనమూ తయారు చేయగలం

రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులను తయారుచేసే సామర్థ్యం తమకు ఉన్నదని ప్రభుత్వ రంగంలోని ఐఆర్ఈఎల్‌తోపాటు మిడ్‌వెస్ట్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, ఎంటెల్లస్ ఇండస్ట్రీస్ తదితర సంస్థలు ఇప్పటికే భారీ పరిశ్రమల శాఖకు తెలియజేశాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం ఓవైపు దేశీయంగా రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీపై దృష్టి పెడుతూనే మరోవైపు వాటి ఎగుమతులపై ఆంక్షలు సడలించేలా చైనాను ఒప్పించేందుకు దౌత్యపరంగా కృషిచేస్తున్నట్టు పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. మయన్మార్ నుంచి చైనాకు ముడి ఖనిజాలు

రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీ కోసం చైనా ఎక్కువగా మయన్మార్ నుంచి ముడి ఖనిజాలను దిగుమతి చేసుకుంటున్నది. అలా 2023లో 42 వేల మెట్రిక్ టన్నుల ముడిసరుకును దిగుమతి చేసుకున్నట్టు సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన సెంట్రల్ మినరల్స్ సెక్యూరిటీ ప్రోగ్రామ్ వర్గాలు చెప్తున్నాయి. ఇదే విధంగా మనం కూడా మయన్మార్ నుంచి రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీకి అవసరమైన ముడి ఖనిజాలను దిగుమతి చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆ వర్గాలు కోరుతున్నాయి.

### 300 ఇంజనీర్లను వెనక్కి పిలిచిన ఫాక్స్‌కాన్..
# మేక్ ఇన్ ఇండియాకు బ్రేక్ పడిందా..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలో ఆపిల్ ఫోన్ల తయారీ ఆశలకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఇటీవల ఫాక్స్‌కాన్.. తమిళనాడులోని తన ఐఫోన్ తయారీ ప్లాంట్ల నుంచి 300 మందికి పైగా చైనీస్ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను వెనక్కి పిలిచింది. నివేదికల ప్రకారం ఈ ఉపసంహరణ దాదాపు రెండు నెలల క్రితం మొదలైంది. ఈ క్రమంలో తైవాన్ నిపుణులు కాకుండా మిగతా చైనా వారిని తీసుకెళ్లారు. ఇండియాలో ఆపిల్ కంపెనీ ఆశయాలకు అడ్డంకిగా మార్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

చైనీస్ ఇంజనీర్లు ఇప్పటివరకు ఫాక్స్‌కాన్ ఐఫోన్ తయారీ ప్లాంట్లలో కీలక పాత్ర పోషించారు. వారు కొత్త ఐఫోన్ మోడళ్ల కోసం ఉత్పత్తిని సిద్ధం చేయడం, స్థానిక కార్మికులకు శిక్షణ ఇవ్వడం, ఉత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపంచడంలో సహాయపడ్డారు. కానీ ఇప్పుడు వారి ఆకస్మిక నిష్క్రమణ ఆపిల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రభావితం చేయనుంది. భారతదేశంలో ప్రస్తుతం ఐఫోన్ల ఉత్పత్తిని పెంచి, ప్రపంచ వ్యాప్తంగా సరఫరా చేయాలని ప్లాన్ చేస్తున్న క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకున్నారు.

**చైనా కఠిన నియంత్రణలు**

ఈ రీకాల్ వెనుక చైనా కొత్త విధానాలు ఉన్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. చైనా తన సాంకేతికత, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని ఇతర దేశాలకు, ప్రధానంగా భారతదేశం, వియత్నాం వంటి దేశాలకు బదిలీ చేయడంపై కఠిన నియంత్రణలు విధించింది. ఈ దేశాలు చైనాకు ప్రత్యామ్నాయ తయారీ కేంద్రాలుగా మారే అవకాశం ఉన్నందుకు చైనా తన సాంకేతిక జ్ఞానం, అధునాతన యంత్రాలను పోటీ దేశాలకు చేరకుండా నిరోధించేందుకు ఈ చర్యలు తీసుకుందని చెబుతున్నారు.

**మేక్ ఇన్ ఇండియాపై ప్రభావం**

ప్రస్తుతం, ప్రపంచ ఐఫోన్ ఉత్పత్తిలో భారతదేశం దాదాపు 20 శాతం వాటా కలిగి ఉంది. 2026 నాటికి అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లలో ఎక్కువ భాగం భారతదేశంలో ఉత్పత్తి చేయాలని ఆపిల్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఫాక్స్‌కాన్ భారతదేశంలో కొత్త కర్మాగారాన్ని కూడా నిర్మిస్తోంది. అయితే, నైపుణ్యం కలిగిన చైనీస్ సిబ్బంది ఉపసంహరణ ఈ ప్రక్రియను నిమ్మదింపచేస్తుంది. ఇది గడువులతోపాటు ఉత్పత్తి నాణ్యతను కూడా ప్రభావితం చేస్తుంది.

నైపుణ్యం పెంచాల్సిన

మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ఈ నిర్ణయం అడ్డంకిగా మారనుంది. హై టెక్ ఉత్పత్తిని పెంచే ప్రారంభ దశల్లో భారతదేశం విదేశీ నైపుణ్యంపై ఆధారపడుతోందని ఇది మరోసారి గుర్తు చేస్తుంది. స్థానిక ప్రతిభను అభివృద్ధి చేయడం, స్వయం సమృద్ధి అవసరాలను పెంచడంలో దేశీయ వనరులను మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఈ సంఘటన ప్రస్తావిస్తుంది. ఇది స్థానిక నైపుణ్యం అభివృద్ధి, మౌలిక సదుపాయాలలో పెట్టుబడులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని సూచిస్తుంది.

### 2జి వినియోగదారులకు వీఐ తీపి కబురు..
# రీఛార్జ్‌లపై ఏడాదికి 24 రోజులు అదనపు గడువు..!

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని ప్రముఖ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా తమ 2జి హ్యాండ్‌సెట్ వినియోగ దారుల కోసం నూతనంగా వీ గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆరంభించింది. ఈ వినూత్న పథకం ద్వారా, రూ. 199 ఆపై విలువ కలిగిన అపరిమిత ప్రీపెయిడ్ వాయిస్ ప్యాక్‌లపై వినియోగదారులు సంవత్సరానికి మొత్తం 24 రోజుల అదనపు గడువు ప్రయోజనం అందుకోనున్నారు. ఈ కార్యక్రమం కింద, రూ. 199 అంతకంటే ఎక్కువ విలువ గల ప్రతి అపరిమిత వాయిస్ రీఛార్జ్ ప్యాక్‌పై 2 రోజుల అదనపు గడువును కస్టమర్ ఖాతాలో జమ చేస్తారు. ఈ 24 రోజుల అదనపు గడువు 12 నెలల వ్యవధిలో క్రెడిట్ అవుతుంది. ఉద్దేశమిదే..వాయిస్ మాత్రమే వాడే వారు, లేదా తక్కువ డేటా వినియోగించే ప్రీపెయిడ్ కస్టమర్లు ఎదుర్కొనే దీర్ఘకాల సమస్యను పరిష్కరించే లక్ష్యంతో ఇది రూపొందించబడింది. సంప్ర దాయ 28 రోజుల ప్యాక్‌లతో, వినియోగదారులు తరచుగా ఒకే క్యాలెండర్ నెలలో రెండుసార్లు రీఛార్జ్ చేయాల్సి వస్తుంది. కొన్నిసార్లు సేవలు మధ్యలో ఆగిపోతాయి. "వీ గ్యారెంటీ" ప్రారంభంతో, కస్టమర్‌లు ఇకపై సాధారణ 28 రోజులకు బదులుగా 30 రోజుల సర్వీస్ గడువు పొందుతారు. ఇది ప్రతి నెలా ఒకే రీఛార్జ్‌తో సరిపెట్టుకోవడానికి వీలు కల్పిస్తుంది. 28 రోజుల కన్నా ఎక్కువ గడువు ఉన్న రీఛార్జ్‌లలో సైతం, ఈ అదనపు రెండు రోజులు రీఛార్జ్ సైకిల్‌లో ఏర్పడే అంతరాలను పూరించి, ఎక్కువ సౌలభ్యాన్ని నిరంతర సేవలను అందిస్తాయి. ఎవరు అర్హులు? 2జి హ్యాండ్‌సెట్‌లను ఉపయోగిస్తూ, రూ. 199 ఆపై విలువైన అపరిమిత వాయిస్ రీఛార్జ్ ప్యాకులు కలిగిన ప్రీపెయిడ్ కస్టమర్లందరికీ "వీ గ్యారెంటీ" ప్రయోజనం వర్తిస్తుంది.

**ప్రయోజనాలు, గడువు వివరాలు..**

వీ గ్యారెంటీ పథకం కింద, రూ. 199 రూ. 209 విలువ గల రెండు ప్రముఖ ప్యాక్‌లు అదనపు గడువును అందిస్తాయి. రూ. 199 ప్యాక్‌లో అపరిమిత కాల్స్‌తో పాటూ 2జి డేటా 300 %SMS% లభిస్తాయి. అయితే, అస్సాం, నార్త్ ఈస్ట్, ఒడిశా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్ సర్కిళ్లలోని కస్టమర్లకు ఇదే ప్యాక్‌పై 3%GB% డేటా అందుతుంది. ఈ ప్యాక్ సాధారణ గడువు 28 రోజులు కాగా, వీ గ్యారెంటీ కింద అదనంగా 2 రోజులు లభిస్తాయి. ఇక రూ. 209 ప్యాక్‌కు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఇందులో అపరిమిత కాల్స్‌తో పాటూ 2జి డేటా, 300 %వామీ% కాలర్ ట్యూన్స్ అందించారు.

## ఉద్యోగులకు మళ్లీ నిరాశే.. జీపీఎఫ్' వడ్డీ ప్రకటించిన కేంద్రం.. జూలై 1 నుంచే అమలులోకి





**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు బిగ్ అలర్ట్. జనరల్ ప్రావిడెంట్ ఫండ్ సహా ఇతర సంబంధిత ప్రావిడెంట్ ఫండ్ పథకాల వడ్డీ రేట్లను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. జూలై- సెప్టెంబర్ 2025 త్రైమాసికానికి గానూ పీఎఫ్ వడ్డీ రేట్లను నిర్ణయించింది. కొత్తగా ప్రకటించిన వడ్డీ రేట్లు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (%ఖాఖీ%), కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్ సహా అన్ని ఇండియన్ సర్వీసెస్ ప్రావిడెండ్ ఫండ్లకు వర్తిస్తుందని తెలిపింది. అయితే, ఈసారి వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించడంతో ఉద్యోగులకు నిరాశే ఎదురైందని చెప్పవచ్చు. వడ్డీ రేట్లు పెంచుతారని అంతా అనుకున్నా కేంద్రం యథాతథంగా కొనసాగించింది.

జనరల్ ప్రావిడెండ్ ఫండ్ సహా ఇతర ఫండ్ల వడ్డీ రేటును జూలై-సెప్టెంబర్ త్రైమాసికానికి గానూ 7.10 శాతం వద్ద స్థిరంగా కొనసాగించింది. జూలై 1 నుంచి సెప్టెంబర్ 30, 2025 వరకు ఈ వడ్డీ రేటు వర్తిస్తుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోని ఆర్థిక వ్యవహారాల విభాగం సర్క్యులర్ జారీ చేసింది. గత ఏడాది కాలంలో ఇదే వడ్డీ రేటు (7.1 శాతం) కొనసాగిస్తుండడం గమనార్హం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు వివిధ రకాల ప్రావిడెండ్ ఫండ్లు అందుబాటులో ఉన్నాయి. వాటన్నింటికీ ఇదే వడ్డీ రేటు వర్తిస్తుంది.

జనరల్ ప్రావిడెండ్ ఫండ్ (సెంట్రల్ సర్వీసెస్)
కంట్రిబ్యూటర్ ప్రావిడెండ్ ఫండ్ (ఇండియా)
ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రావిడెండ్ ఫండ్
స్టేట్ రైల్వే ప్రావిడెండ్ ఫండ్
జనరల్ ప్రావిడెండ్ ఫండ్ (డిఫెన్స్ సర్వీసెస్)
ఇండియన్ ఆర్డినాన్స్ డిపార్ట్‌మెంట్ ప్రావిడెండ్ ఫండ్
ఇండియన్ ఆర్డినాన్స్ ఫ్యాక్టరీ వర్కర్స్ ప్రావిడెండ్ ఫండ్
డిఫెన్స్ సర్వీసెస్ ఆఫీసర్స్ ప్రావిడెండ్ ఫండ్
ఆర్మ్‌డ్ ఫోర్సెస్ పర్సనల్ ప్రావిడెండ్ ఫండ్

జనరల్ ప్రావిడెంట్ ఫండ్ అనేది భారతీయ ప్రభుత్వ ఉద్యోగులకు అందించే ప్రావిడెంట్ ఫండ్. భారత ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులందరూ తమ వేతనంలో కొంత ఈ జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌కి కంట్రిబ్యూట్ చేసేందుకు అర్హత ఉంటుంది. దీంతో ఉద్యోగి రిటైర్ అయినప్పుడు మొత్తం డబ్బులను చెల్లిస్తారు. ఈ జనరల్ ప్రావిడెంట్ ఫండ్ వడ్డీ రేటును ప్రతి మూడు నెలలకు ఒకసారి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సమీక్షిస్తుంది. కొన్నిసార్లు పెంచవచ్చు లేదా తగ్గించడం లేదా యథాతథంగా కొనసాగిస్తుంటుంది.

## హైదరాబాద్‌లో గుడ్‌వర్క్స్ కోవర్క్




**హైదరాబాద్-నవభూమి:** దేశంలో ఆఫీసులు, కో-వర్కింగ్ సౌకర్యాలు సమకూర్చే ప్రముఖ సంస్థ 'గుడ్‌వర్క్స్ కోవర్క్' ఏక్తా గ్రూప్ భాగస్వామ్యంతో హైదరాబాద్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. హైటెక్‌సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మొత్తం 1.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రీమియం గ్రేడ్-ఏ ఆఫీస్ స్థలాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది.

'జీసీసీలకు హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా మారింది. ఇందులో మేము కూడా భాగస్వాములం అవుతున్నాం' అని గుడ్‌వర్క్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో విశ్వాస్ ముదగల్ తెలిపారు. గుడ్‌వర్క్స్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌తోపాటు విశాఖపట్నం, విజయవాడల్లో కూడా ఆఫీస్ స్పేస్‌ను విస్తరించనున్నట్లు ఏక్తా గ్రూపు సీఎండీ శ్రీనివాస మూసాని తెలిపారు. ప్రస్తుతం బెంగళూరుతో పాటు ఇతర మెట్రో నగరాల్లో గుడ్‌వర్క్స్ 8 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను నిర్వహిస్తుండగా, హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న రెండు కేంద్రాలతో ఇది 10 లక్షల చదరపు అడుగులకు చేరుకోనున్నది.

## టీవీఎస్ ఐక్యూబ్ కొత్త వెర్షన్



**చెన్నై-నవభూమి:** టీవీఎస్ మోటార్ కంపెనీ.. తమ ఎలక్ట్రిక్ స్కూటర్ 'ఐక్యూబ్ 'ను మరింత మెరుగైన ఫీచర్లతో మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ కొత్త వేరియంట్ ఎక్స్ షోరూమ్ ప్రారంభ ధర రూ. 1.03 లక్షలు. 3.1 కిలోవాట్-అవర్ బ్యాటరీతో, ఒక్కసారి ఫుల్ ఛార్జ్ చేస్తే ఇది 123 కి.మీ వరకు ప్రయాణించగలదని కంపెనీ తెలిపింది. అలాగే హిల్ హోల్డ్ అసిస్ట్ వంటి అధునాతన భద్రతా ఫీచర్‌తో ఈ కొత్త వేరియంట్‌ను టీవీఎస్ అందుబాటులోకి తీసుకువచ్చింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ శుక్రవారం 04 । జులై । 2025


## 'వార్-2'కోసం కొత్తవ్యూహం

హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్-2' ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన టీజర్ అంచనాల్ని రెట్టింపు చేసింది. ఈ సినిమాలో ఎన్టీఆర్ 'రా' గూఢచారి పాత్రలో కనిపించనున్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిల్మ్స్ కొత్త వ్యూహంతో ముందుకురానుంది.ప్రచార కార్యక్రమాల్లో ఇద్దరు హీరోలు కలిసి పాల్గొనబోరని



చెబుతున్నారు. ఇద్దరు విడివిడిగా ఈవెంట్స్‌కు హాజరవుతారట. ఈ పాన్ ఇండియా చిత్రానికి ఇద్దరు సూపర్‌స్టార్స్ ప్రధానాకర్షణగా నిలిచారని, వారిద్దరిని తెరపై చూస్తేనే ప్రేక్షకులకు థ్రిల్ ఉంటుందనే ఉద్దేశ్యంతో యష్‌రాజ్ ఫిల్మ్స్ ఈ కొత్త ప్రచార వ్యూహాన్ని అమలు చేయబోతున్నదని తెలిసింది. తొలిభాగం 'వార్' విషయంలో కూడా ఇదే స్ట్రాటజీని ఫాలో అయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎన్టీఆర్-హృతిక్‌రోషన్ ప్రత్యర్థుల పాత్రల్లో కనిపించనున్నారు.




## 'హరిహర వీరమల్లు' ట్రైలర్: పులిని వేటాడే బెబ్బులి




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న భారీ చారిత్రక చిత్రం హరి హర వీర మల్లు పార్ట్ 1: స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్ ట్రైలర్ ప్రస్తుతం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మూడున్నర నిమిషాల ట్రైలర్ ఇవాళ విడుదల వగా, అభిమానులు, ప్రేక్షకుల్లో విపరీతమైన హైప్‌ను కలిగించింది. ట్రైలర్ మొత్తం పవన్ కల్యాణ్ యొక్క పవర్ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆసక్తికరంగా సాగుతుంది. అర్జున్ దాస్ వాయిస్ ఓవర్ తో మొదలైన ఈ ట్రైలర్ గూస్ బంప్స్ ఇచ్చేలా ఉంది. ఇక పవన్ కల్యాణ్ వీర మల్లు అనే అప్రతిహత యోధుడిగా కనిపించడం మెయిన్ హైలెట్. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ముఘల్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచే కథనంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. బాబీ డియోల్ ఔరంగజేబ్‌గా భయానకమైన పాత్రలో కనిపించగా, కోహినూర్ డైమండ్ కోసం జరుగుతున్న పోరాటం నేపథ్యంగా వీర మల్లు, ఔరంగజేబ్ ల మధ్య జరిగే యుద్ధమే చిత్రానికి హైలెట్. యాక్షన్, విజువల్స్ బిగ్ స్క్రీన్ పై మరింత కిక్కిచ్చేలా ఉన్నాయి. పవన్ కల్యాణ్ లుక్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ.. అన్నీ కలిపి ఒక పవర్‌ఫుల్ యోధుడిగా తెరపై నిండుగా కనిపిస్తారని తెలుస్తోంది. "ఆంధి వచ్చేసింది" అనే డైలాగ్ ఒక్కటే అభిమానుల్లో గూస్‌బంప్స్ కలిగిస్తోంది. "అందరూ నేను రావాలని దేవుణ్ణి ప్రార్థిస్తారు... మీరు మాత్రం నేను రాకూడదని కోరుకుంటున్నారు" అనే మరో డైలాగ్ కూడా ఆయన రాజకీయమైన ప్రస్తుత స్థితిని ప్రతిబింబించడంతో ట్రైలర్‌కు మరింత బలాన్ని తెచ్చిపెట్టింది. అలాగే పులిని వేటాడే బెబ్బులి అనే డైలాగ్ కూడా పవర్ స్టార్ ఇమేజ్ కు తగ్గట్టుగా ఉంది. దర్శకుడు జ్యోతి క్రిష్ణ ఈ చారిత్రక చిత్రాన్ని మెగాస్కేల్‌లో రూపొందిస్తూ.. భారీ కాన్వాస్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో ప్రేక్షకులకు థియేట్రికల్ ఫీస్ట్ అందించనున్నట్లు అర్థమవుతుంది. ట్రైలర్‌లో కనిపించిన యుద్ధ సన్నివేశాలు, సనాతన ధర్మంపై ప్రధాన పాత్ర పోరాటం సినిమాలోని ప్రధాన బలంగా నిలవనున్నాయి. ట్రైలర్‌ను బట్టి చూస్తే, జ్యోతి క్రిష్ణ విజన్ పూర్తిగా గ్రాండ్ స్క్రీన్ అనుభూతిని ఇవ్వాలన్నదే. పంచమిగా నటించిన నిధి అగర్వాల్ పాత్ర కూడా ట్రైలర్‌లో ఆకట్టుకుంటోంది. సునీల్, భరణి లాంటి ప్రముఖ నటులు కూడా సినిమాలో ప్రత్యేకమైన పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. సినిమాటోగ్రాఫర్లు జ్ఞాన శేఖర్ మనోజ్ పరమహంసా లు కలిసిచేసిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. తోట తరణి వేసిన సెట్లు ముఘల్ కాలానికి తగినంత వైభవాన్ని చూపించగా, కీరవాణి సంగీతం ఎమోషన్‌కు అర్థం చెప్పే విధంగా సాగుతోంది. ప్రకాశం %ఖా% ఎడిటింగ్ కూడా ట్రైలర్‌ను కట్టిపడేస్తోంది.

## కొత్త సినిమా కోసం విజయ్ కసరత్తులు



అగ్ర నటుడు విజయ్ దేవరకొండ తన కొత్త సినిమా కోసం కసరత్తులు మొదలుపెట్టాడు. ఇప్పటికే కింగ్‌డమ్ షూటింగ్‌ని పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేసిన విజయ్ ప్రస్తుతం ప్రస్తుతం జుట్టు పెంచి క్లీన్ షేవ్ మీసాలతో అదిరిపోయే లుక్‌లో కనిపిస్తున్నాడు. అయితే ఈ కొత్త లుక్ రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో రాబోతున్న తన అప్‌కమింగ్ సినిమా కోసం అని తెలుస్తుంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. రష్మిక కథానాయికగా నటించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం జూలై రెండో వారం నుంచి షూటింగ్ ప్రారంభించబోతున్నట్లు తెలుస్తుంది. దీనికోసం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేస్తోంది చిత్ర బృందం. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రం 1854 -1878 మధ్య కాలంలో రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే కథగా రాబోతుంది. ఈ సినిమాలో విజయ్ ఒక యోధుడిగా కనిపించబోతున్నాడు.

## హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్2026కు దీపికా పదుకొణె



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగు పెట్టినప్పటి నుంచే దీపికా బ్యాక్ టూ బ్యాక్ హిట్లతో తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఈ మధ్య వరుస వివాదాల్లో చిక్కుకుంటున్న దీపిక ఇప్పుడు ఓ గొప్ప ఘనతను అందుకున్నారు. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తన నటనతో ఎంతో మంది అభిమానుల్ని సొంతం చేసుకున్న ఆమె అరుదైన గౌరవం పొందారు. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్2026కు దీపికా పదుకొణె ఎంపికయ్యారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ను ఇచ్చింది. మోషన్ పిక్చర్స్ విభాగంలో దీపికా ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. అయితే ఈ గౌరవమందుకున్న ఫస్ట్ ఇండియన్ యాక్టర్ దీపికా పదుకొణెనే కావడం విశేషం. ఈ లిస్ట్‌లో డెమి మూర్, ఎమిలీ బ్లంట్, రాచెల్ మెక్‌ఆడమ్స్, స్టాన్లీ టక్కీ లాంటి హాలీవుడ్ యాక్టర్లతో పాటూ దీపికా పేరు కూడా ఉండటంతో ఆమె ఫ్యాన్స్ చాలా గర్వపడుతున్నారు. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026కు 35 మంది ప్రతిభావంతులను ఎంపిక చేయగా, అందులో దీపికా పదుకొణె కూడా ఒకరు. వినోద రంగంలో చేసిన అపారమైన కృషికి గానూ వీరిని ఎంపిక చేసినట్లు హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్లడించింది. అయితే దీపికా కేవలం యాక్టింగ్ తోనే కాకుండా తన స్పీచులతోనూ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ ఉంటారనే సంగతి తెలిసిందే. 2018లో టైమ్స్ మ్యాగజైన్ రిలీజ్ చేసిన 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ జాబితాలో కూడా దీపికా చోటు దక్కించుకున్నారు. 2022లో ఫిఫా వరల్డ్ కప్‌ను ఆవిష్కరించి ప్రపంచం మొత్తాన్ని ఆకర్షించారు. 2023లో జరిగిన అకాడమీ అవార్డుల వేదికలో దీపిక ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ ను ఆడియన్స్ కు పరిచయం చేసిన సంగతి తెలిసిందే. 2006 లో ఇండస్ట్రీలోకి వచ్చిన దీపికా పదుకొణె 2017లో హాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు.

## నిర్మాతగా నిహారిక రెండో సినిమా ప్రారంభం



'కమిటీ కుర్రాళ్ళు' చిత్రం సక్సెస్ తర్వాత కాస్త జోరు పెంచారు నిహారిక కొణిదెల పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెం.2 ను ఆమె ఇటీవల ప్రకటించారు. ఈ చిత్రంతో మానస శర్మ దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాల్ని బుధవారం అన్నపూర్ణ స్టూడియోస్ గ్లాస్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సినిమా ప్రారంభోత్సవ వేడుకకు ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్, కళ్యాణ్ శంకర్, మల్లిది వశిష్ట అతిథులుగా విచ్చేశారు.ముహుర్తపు సన్నివేశానికి నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టగా.. వశిష్ట కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి సన్నివేశానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. రెగ్యులర్ షూటింగ్ జూలై 15 నుంచి హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో జరగనుంది. ఫ్యాంటసీ, కామెడీ జోనర్ తెరెకెక్కనున్న ఈ మూవీకి అనుదీప్ దేవ్ సంగీతాన్ని అందిస్తుండగా.. అన్వర్ అలీ ఎడిటర్‌గా పని చేయనున్నారు. రాజు ఎడురోలు సినిమాటోగ్రఫర్‌గా, పుల్లా విష్ణు వర్దన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, యాక్షన్ కొరియోగ్రఫీగా విజయ్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర విషయాల్ని ప్రకటించనున్నారు.

## 'అఖండ-2'తో తెలుగు ఎంట్రీ



సల్మాన్‌ఖాన్ 'బజరంగీ భాయిజాన్' చిత్రంలో బాలనటి మున్ని పాత్ర ద్వారా దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకుంది హర్షాలీ మల్హోత్రా. ప్రస్తుతం కొన్ని హిందీ చిత్రాలు చేస్తున్న ఈ భామ 'అఖండ-2' చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇస్తున్నది. ఈ సినిమాలో ఆమె జనని అనే కీలక పాత్రలో కనిపిస్తుందని చిత్రబృందం తెలిపింది. బుధవారం హర్షాలీ మెహతా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె సంప్రదాయ వస్త్రధారణలో చిరునవ్వులు చిందిస్తూ కనిపిస్తున్నది. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ-2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మాతలు. సంయుక్త కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. దసరా కానుకగా సెప్టెంబర్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, నిర్మాణ సంస్థ: 14రీల్స్ ప్లస్, రచన-దర్శకత్వం: బోయపాటి శ్రీను.

## మరో అంధ సంగీత కళాకారుడి సినిమా




బాలీవుడ్‌లో ఒకప్పటి హీరోల కుమార్తెలు ఇప్పుడు హీరోయిన్లుగా వెండితెరపై రాణిస్తున్నారు. ఆ జాబితా చాలా పెద్దగానే ఉంది. అయితే తాజాగా ఆ లిస్ట్ లోకి సంజయ్ కపూర్ కుమార్తె శనయా కపూర్ కూడా చేరింది. ఆమె నటిస్తున్న తొలి చిత్రం 'ఆంఖో కి గుస్తాఖియాన్' ఇందులో శనయా రంగస్థల కళాకారిణిగా నటిస్తోంది. 'ట్వెల్త్ ఫెయిల్' మూవీతో నటుడిగా చక్కని గుర్తింపు తెచ్చుకున్న విక్రాంత్ మాస్సే ఇందులో హీరో. అతను అంధ సంగీత కళాకారుడి పాత్రను పోషిస్తున్నాడు.బ్లైండ్ మ్యూజిక్ పర్సన్ అనగానే అందరికీ గుర్తొచ్చే సినిమా 'అంధాధున్' ఆయుష్మాన్ ఖురానా మ్యూజిక్ ఇన్ స్ట్రుమెంట్ ప్లేయర్ గా నటించిన ఈ సినిమాను ఎవరూ అంత తేలిగ్గా మర్చిపోరు. ఈ మూవీ పలు భారతీయ భాషల్లోనూ రీమేక్ అయ్యింది. ఇప్పుడు అలాంటి పాత్రనే 'ఆంఖో కి గుస్తాఖియాన్'లో విక్రమ్ పోషిస్తున్నాడు. రస్కిన్ బాండ్ రాసిన 'ది ఐస్ హావ్ ఇట్' అనే కథ ఆధారంగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. సంతోష్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు విశాల్ మిశ్రా స్వరాలు సమకూర్చుతున్నాడు. ఈ నెల 11న మూవీ థియేటర్లలోకి రాబోతున్న సందర్భంగా తాజాగా మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రేమలోని సంతోషం, బాధల సమ్మిళితంగా ఈ ట్రైలర్ సాగింది. ఈ సినిమాతో పాటు శనయా 'తూ యా మై' అనే సినిమా లోనూ నటిస్తోంది. అది వచ్చే యేడాది వాలెంటైన్స్ డే కానుకగా రానుంది.

## రూ.4లక్షలు చాలా తక్కువ.. కోర్టు తీర్పుపై షమీ మాజీ భార్య



**న్యూఢిల్లీ-నవభూమి:** టీమ్ ఇండియా క్రికెటర్ మొహమ్మద్ షమీ కి.. కోల్‌కతా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. భార్య హసిన్ జహాన్ తో పాటు కూతురికి ప్రతి నెలా రూ.4 లక్షలు ఇవ్వాలని ఆదేశించింది. మెయింటేనెన్స్‌లో భాగంగా ఆ అమౌంట్ ఇవ్వాలని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. ఇందులో భార్యకు రూ.1.5 లక్షలు, కూతురికి రూ.2.5 లక్షలు ఇవ్వాలని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. కోర్టు తీర్పుపై షమీ ఇప్పటి వరకూ స్పందించకపోగా.. హసిన్ జహాన్ మాత్రం రియాక్ట్ అయ్యారు. ఈ మేరకు కోర్టు తీర్పుపట్ల సంతోషం వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా చేసిన పోరాటానికి విజయం దక్కిందన్నారు. అదే సమయంలో రూ.4లక్షలు చాలా తక్కువ అని.. తాము రూ.10లక్షలు డిమాండ్ చేసినట్లు చెప్పారు.కోర్టు తీర్పుతో ఇప్పుడు తన కుమార్తెకు మంచి విద్యను అందించగలనని పేర్కొన్నారు. అయితే, షమీ స్థాయి, అతడి జీవన విధానం, సంపాదనకు ఈ భరణం చాలా తక్కువ అని పేర్కొన్నారు. తాము అతడి నుంచి నెలకు రూ.10లక్షలు ఇప్పించాలని గతంలోనే కోర్టుకు విజ్ఞప్తి చేసినట్లు గుర్తు చేశారు. అప్పటి నుంచి ఆదాయం, ఖర్చులు పెరిగాయని, షమీ ఎలా జీవితాన్ని గడుపుతున్నారో.. తానూ, తన కూతురు కూడా అదే రీతిలో కొనసాగించే హక్కు ఉందని ఆమె పేర్కొన్నారు.షమీ-హసీన్ 2014లో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి ఒక కుమార్తె ఉంది. అయితే ఈ దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తడంతో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో 2018లో షమీపై హసీన్ గృహ హింస, దాడి, వరకట్న వేధింపులు వంటి ఆరోపణలు చేసింది. ఈ విషయమై హసీన్ కోర్టును ఆశ్రయించింది. దీంతో షమీపై దాడి, హత్యాయత్నం, గృహ హింస తదితర అభియోగాలపై కేసు నమోదైంది. ఈ క్రమంలోనే 2019 ఆగస్టులో కోల్‌కతాలోని అలిపోర్ కోర్టు.. క్రికెటర్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.

## గిల్ శతక మోత



**బర్మింగ్‌హామ్-నవభూమి:** ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టు సారథి శుభ్‌మన్ గిల్ శతకాల మోత (216 బంతుల్లో 114 నాటౌట్, 12 ఫోర్లు) మోగిస్తున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు హెడింగ్లీ టెస్టులోనూ సెంచరీతో మెరిసిన టీమ్‌ఇండియా కెప్టెన్.. ఎడ్జ్‌బాస్టన్ (బర్మింగ్‌హామ్) వేదికగా బుధవారం నుంచి మొదలైన రెండో టెస్టులోనూ మూడంకెల స్కోరుతో చెలరేగడంతో భారత్ భారీ స్కోరుదిశగా సాగుతున్నది. గిల్‌తో పాటు ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (107 బంతుల్లో 87, 13 ఫోర్లు), రవీంద్ర జడేజా (67 బంతుల్లో 41 నాటౌట్, 5 ఫోర్లు) రాణించడంతో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్.. 85 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 310 పరుగులు చేసింది. ఇంగ్లీష్ బౌలర్లలో లోకల్ బాయ్ క్రిస్ వోక్స్‌కు రెండు వికెట్లు దక్కగా కార్స్, స్టోక్స్, బషీర్ తలా ఒక వికెట్ పడగొట్టారు.టాస్ ఓడిన భారత్.. తుది జట్టులో మూడు మార్పులతో బరిలోకి దిగింది. స్టార్ పేసర్ బుమ్రాకు విశ్రాంతినిచ్చిన టీమ్ మేనేజ్‌మెంట్.. తొలి టెస్టులో ఆడిన శార్దూల్, సుదర్శన్‌ను పక్కనబెట్టింది. వీరి స్థానాల్లో ఆకాశ్ దీప్‌తో పాటు ఆల్‌రౌండర్ కోటాలో నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌ను ఫైనల్ లెవన్‌లో చేర్చింది. స్టోక్స్ ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియాకు 9వ ఓవర్‌లోనే ఎదురుదెబ్బ తగిలింది. హెడింగ్లీలో శతకంతో మెరిసిన కేఎల్ రాహుల్ (2).. వోక్స్ వేసిన బంతిని వికెట్ల మీదకు ఆడుకుని క్లీన్‌బౌల్డ్ అవడంతో భారత్ తొలి వికెట్ కోల్పోయింది. మూడో స్థానంలో వచ్చిన కరుణ్ నాయర్ (31) ఆత్మవిశ్వాసంతో ఆడాడు. టంగ్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు సాధించిన అతడు.. ఉన్నంతసేపు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశాడు.

## వైభవ్ ధనాధన్



**నార్తాంప్టన్-నవభూమి:** యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ (31 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్లతో 86) మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో మూడో వన్డేలో భారత్ అండర్-19 జట్టు 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ అండర్-19 జట్టుపై గెలిచింది. వర్షం కారణంగా ఆలస్యంగా మొదలైన ఈ మ్యాచ్‌ను 40 ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్.. కనిష్క్ చౌహాన్ (3/30) ధాటికి 40 ఓవర్లలో 268/6 స్కోరు చేసింది. కెప్టెన్ థామస్ రే (76 నాటౌట్), ఓపెనర్ డాకిన్స్ (62) అర్ధ సెంచరీలు చేశారు. ఛేదనలో ఓపెనర్ వైభవ్‌కు తోడు విహాన్ (46), కనిష్క్ (43 నాటౌట్) సత్తా చాటడంతో భారత జట్టు 34.3 ఓవర్లలోనే 274/6 స్కోరు చేసి గెలిచింది. దీంతో ఐదు వన్డేల ఈ సిరీసలో భారత్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది. తొలి వన్డేలో భారత్, రెండో మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలిచాయి.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**